




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 127 | వెల : 4 | మంగళవారం 22 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12




## ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ పెవిలియన్

- పెవిలియన్‌లో భారత రైజింగ్ బృందం

**హైదరాబాద్,ఏప్రిల్21:** జపాన్‌లోని ఒసా కాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్ పోలో తెలంగాణ రాష్ట్రం తన ప్రత్యేకమైన పెవిలియన్‌ను ఘనంగా ప్రారంభించింది. కిటాక్యూషు నుంచి ఒసాకా చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం భారత పెవిలియన్లో అడుగు పెట్టింది. భారత పెవిలియన్లో ప్రత్యేకంగా ఏర్పాటు-చేసిన తెలంగాణ జోన్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు, ఐటీ- పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ప్రారంభించారు. ??ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఒసాకో ఎక్స్ పో నిర్వహిస్తారు. ఒసాకో ఎక్స్ పోలో పాల్గొన్న మన దేశంలోని తొలి రాష్ట్రం తెలంగాణ కావటం విశేషం. ఒసాకా ఎక్స్ పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు,పర్యాటక ఆకర్షణలను ప్రపంచం నలుమూలాల నుంచి వచ్చే సందర్శకులకు చాటిచెప్పనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలు ఏర్పాటు- చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు-, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

## పేదల గుడిసెలు కూల్చి రోడ్లు వేస్తారా...?

- ఏపి అధికారి తీరుపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** ఏపీ అధికారి హైకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘన పై సుప్రీం కోర్టు ఘాటైన వ్యాఖ్యలు చేసింది. 2013లో హైదరాబాదులో మురికి వాడలను కూల్చొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. 80 మంది పోలీసులను పెట్టి ఉత్తర్వులను ఉల్లంఘిస్తారా అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి

వివరాలు 2లో

## అంబేడ్కర్ అందరివాడు...

- కొందరికే పరిమితం చేయడం తగదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



**కరీంనగర్,ఏప్రిల్21:** అంబేద్కర్ అం దరివాడని, ఆయనను కేవలం దళితులకు చెం దిన నేతగా చూడరాదని కేంద్రమంత్రి బండి సం జయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్ లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారతదేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడించిందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని కేంద్రమంత్రి బండిసంజయ్ అన్నారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు


- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై వ్యాఖ్య
- రాహుల్ తీరుపై భగ్గుమన్న బిజెపి
- విదేశీ గడ్డపై ఇలాంటి వ్యాఖ్యలా అంటూ విమర్శలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్21:** భారత ఎన్నికల కమిషన్ పూర్తిగా రాజీ పడిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఓ కార్యక్రమంలో ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో హాజరైన వోటర్ల గణాంకాలను రాహుల్ ఉటంకిస్తూ ఎన్నికల కమిషన్‌పై విరుచుకుపడ్డారు.యుఎస్ చేరుకున్న రాహుల్ గాంధీ ఆదివారం బోస్టన్ లో ఒక కార్యక్రమంలో ఆ వ్యాఖ్యలు చేశారు. మామూలుగా చెప్పాలంటే

వివరాలు 2లో

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట



- ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్21:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెం బర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో

## గోదావరి పుష్కరాలకు పోలవరం సిద్ధం

- ఆరు నెలల ముందే పూర్తి చేసేలా ప్రణాళిక
- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి



**రాజమహేంద్రవరం,ఏప్రిల్ 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న పోలవరం డెడ్‌లైన్ మారిపోయింది.. మరో ఆరు నెలల ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.. గోదావరి పుష్కరాల నేపథ్యంలో 2027 జూన్ నాటికే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని అనుకుంటు-న్నామని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వెల్లడించారు. అయితే, 2027 డిసెం బర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా ప్రకటించారని అన్నారు. రాజమండ్రిలో మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ నిన్నటికి 202 మీటర్లు పూర్తి అయ్యిందని ప్రకటించారు.



2లో

## ఏసిబికి చిక్కిన లంచగొండి ఉద్యోగులు

- నాలుగు చోట్ల నలుగురు పట్టివేత

## పసుపు బోర్డు ఘనత మాదే

- బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం
- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా
- ప్రాణహిత చేవెళ్ల చేపట్టివుంటే నిజామాబాద్‌కు నీరందేది
- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రిఉత్తమ్
- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల



**నిజామాబాద్,ఏప్రిల్21:** పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో రైతు సభలో మాట్లాడుతూ ..నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా

వివరాలు 2లో

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

- ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21:**భారత పర్యట నకు వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఢిల్లీ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ-అయ్యారు. ఇరునేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు రానున్నట్లు-సమాచారం. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో దిగిన జేడీ వాన్స్ దంపతులకు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పేదల గుడిసెలు కూల్చి రోడ్లు వేస్తారా...?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి మురికివాడలను కూల్చారు నాటి తహసిల్దార్. దీంతో కోర్టు ధిక్కరణ కింద జైలు పాలయ్యారు ఆ అధికారి. విభజన సమయంలో ఈ ఘటన జరిగిందని, అధికారికి పిల్లలు ఉన్నారని వదిలివేయాలని అధికారి తరపు న్యాయవాది సుప్రీంకోర్టును అభ్యర్థించారు. కూలిన ఇళ్లలోని చిన్నారుల పరిస్థితి ఏమిటి అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇల్లు కూల్చినందుకు భారీ ఎత్తున నష్టపరిహారం విధిస్తామని హెచ్చరించింది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిం చడానికి ఎంత ధైర్యం ఉండాలి.. మా ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అరెస్టు ఉత్తర్వులు ఇస్తాం.. ఆ అధికారి హైకోర్టు కంటే ఎక్కువనా అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ప్రస్తుతం ఆయన తాసిల్దార్ స్థానంలో లేరని ప్రోటోకాల్ డైరెక్టర్ గా ఉన్నారని పిటిషన్ తరపున న్యాయవాది వెల్లడించారు. అయితే మురికివా డలు కూల్చి విఐపిల కోసం రోడ్లు వేస్తారా అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ఇలాంటి వ్యవహార శైలి అంగీకరించమని స్పష్టం చేసింది. ఘాటైన వ్యాఖ్యల తర్వాత పిటీషనర్ వాదనను వినేందుకు జస్టిస్ బిఆర్ గవాయి ధర్మాసనం అంగీకరించింది.

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కం÷-లపైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీ-ఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడించింది. మాజీ మంత్రి కేటీ-ఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వెలువరించింది.

## హెలికాప్టర్ గాలికి కూలిన రైతు సభ టెంట్లు

**నిజామాబాద్,ఏప్రిల్21:** నిజామాబాద్‌లో సోమవారం రైతు మహోత్సవ సభ సందర్భంగా గందరోళం చెలరేగింది. సభ ప్రాంగణం పక్కనే హెలికాప్టర్ ల్యాండింగ్ కావడంతో హెలికాప్టర్ గాలికి టెంట్లు కూలాయి. గాలి దుమారంతో స్వాగత తోరణం కూలింది. హెలికాప్టర్‌లో మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, షబ్బీర్ అలీ ఉన్నారు. హెలికాప్టర్ గాలికి సభా ప్రాంగణం నుంచి రైతులు పరుగులు పెట్టారు. సభలో స్వల్ప తొక్కిసలాట జరిగింది.

## హైకోర్టు ఆదేశాలతో జరిమానా కట్టిన చెన్నమనేని

**హైదరాబాద్,ఏప్రిల్21:** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ రూ.25లక్షల డీడీని హైకోర్టులో అందించారు. జర్మన్ పౌరసత్వం ఉండి రమేశ్ వేములవాడ ఎమ్మెల్యేగా పోటీ చేశారని గతంలో శ్రీనివాస్ హైకోర్టుని ఆశ్రయించారు. రమేశ్ జర్మన్ పౌరసత్వం నిజమేనని గతేడాది డిసెంబర్ లో నిర్ధారించిన కోర్టు, శ్రీనివాస్ కు రూ.25లక్షలు, న్యాయసేవ ప్రాధికార సంస్థకు రూ.5లక్షలు చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం రమేశ్ జరిమానా కట్టారు. వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ ఇండియన్ సిటిజన్ కాదని తాను ముందు నుంచీ చెబుతూనే ఉన్నానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. చెన్నమనేని తప్పుడు పత్రాలు సృష్టించి ఎన్నికల్లో పోటీ- చేయకుంటే పదేండ్ల క్రితమే తాను ఎమ్మెల్యే అయ్యేవాడిని తెలిపారు.

### నిషేధిత ఇ- సిగరెట్లు విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

**హైదరాబాద్,ఏప్రిల్21(:** విద్యా సంస్థల సమీపాల్లో నిషేధిత ఈ-సిగరెట్లు-, వేప్స్ విక్రయిస్తున్న ముఠాను తెలంగాణ యాంటీనార్కోటిక్స్ బ్యూరో , హైదరాబాద్ సిటీ- పోలీసులతో కలిసి అరెస్ట్ చేసింది. ఈ ముఠా చిన్నారులు, యువతపై లక్ష్యంగా ఈ ఉత్పత్తులను విక్రయిస్తోంది. సాదిక్ లలాని, అనిల్ లలాని అనే సోదరులు, నాంపల్లి ప్రాంతంలో నివసిస్తూ, ఆయ గ్రూప్ ద్వారా 500 మందికి పైగా సభ్యులకు ఈ ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ప్రొమోట్ చేసి విక్రయించేవారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా కొత్త స్టాక్ వచ్చినప్పుడల్లా ప్రకటనలు పెట్టేవారు. వినియోగదారులు వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు వాలెట్, బ్యాంక్ మార్గాల్లో డబ్బులు పంపించేవారు.భారీ మొత్తాల కోసం హవాలా మార్గాలు కూడా ఉపయోగించేవారు.

## అమెరికా వేదికగా ఇసిపై రాహుల్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

మహారాష్ట్రలో ఉన్న వయోజనుల సంఖ్య కన్నా అధికంగా అసెంబ్లీ ఎన్నికల్లో వోట్లు- పడ్డాయని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ ఆరోపించారు. 'ఎన్నికల కమిషన్ మాకు సాయంత్రం 5.30 గంటలకు వోటింగ్ గణాంకాలు ఇచ్చింది. సాయంత్రం 5.30 గంటలు, రాత్రి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది వోటర్లు వోటు- వేశారు. అలా జరగడం భౌతికంగా అసాధ్యం. ఒక వోటర్ వోటు- వేయడానికి సుమారు మూడు నిమిషాలు పడుతుంది. మీరు లెక్క వేస్తే తెల్లవారు జామున 2 గంటల వరకు వోటర్ల లైన్లు ఉన్నాయని అర్థం. కానీ అది జరగలేదు' అని ఆయన చెప్పారు. 'మేము వీడియోగ్రఫీ కోసం అడిగినప్పుడు వారు నిరాకరించడమే కాకుండా మేము వీడియోగ్రఫీ కోసం అడిగే వీలు లేకుండా చట్టాన్ని కూడా మార్చారు' అని రాహుల్ ఆరోపించారు. 'ఇసి రాజీ పడిందనేది సుస్పష్టం. వ్యవస్థతోనే ఏదో లోపం ఉందనేది కూడా సుస్పష్టం. నేను ఇది ఎన్నో సార్లు చెప్పాను' అని రాహుల్ తెలిపారు. నిరుడు నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి శివసేన ఎన్‌సిపి కూటమి మహాయుతి కాంగ్రెస్, ఎన్‌సిపి(ఎస్‌పి), శివసేన (యుబిటి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) కూటమిని చిత్తు చేసింది. రాహుల్ ఆరోపణలకు బిజెపి తీవ్రంగా స్పందించింది. రాహుల్‌ను ఒక 'దేశద్రోహి'గా బిజెపి అభివర్ణించింది. తాను గతంలో కూడా ఈ అంశాన్ని లేవనెత్తానని చెప్పిన రాహుల్ 'అసలు వ్యవస్థలోనే ఏదో లోపం ఉంది' అని ఆరోపించారు. అయితే, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యతో ఆయన విమర్శను బిజెపి ముడిపెట్టింది. రాహుల్ విదేశీ గడ్డపై దేశీయ వ్యవస్థలను 'అవమానించడమే' కాకుండా, అవినీతికి కూడా పాల్పడ్డారని పార్టీ ఆరోపించింది. రాహుల్, ఆయన తల్లి 'నిధుల స్వాహా'కు 'జైలుకు వెళతారు' అని బిజెపి సూచించింది. ఇసిపై రాహుల్ వ్యాఖ్యలను బిజెపి ఎంపి, జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా తీవ్రంగా ఆక్షేపిస్తూ, నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి చర్యపై ఆగ్రహాన్ని ఆయన ఇసిపై వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. 'అలా చేయడం వల్ల ఏమీ జరగదు. ఇడి మిమ్మల్ని వదలిపెట్టదు. సంస్థలు వాస్తవాల ఆధారం గా పని చేస్తుంటాయి, నేషనల్ హెరాల్డ్ వ్యవహారం అందరికీ తెలిసినదే. నేరం దృష్ట్యా మీరు, మీ తల్లి అరెస్టయి జైలుకు వెళతారు' అని సంబిత్ పాత్రా ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో చెప్పారు. రాహుల్ గాంధీ, ఆయన తల్లి సోనియా గాంధీ ఇద్దరూ ఈ కేసు సందర్భంగా జైలుకు వెళతారు' అని ఆయన స్పష్టం చేశారు. 'విదేశీ భూభాగంపై భారతీయ సంస్థలను, భారతీయ ప్రజాస్వామ్యాన్ని మీరు అవమానిస్తున్నందుకే కాకుండా నేషనల్ హెరాల్డ్ కేసులో కోట్లాది రూపాయల దేశం సొమ్మును మీరు, మీ తల్లి స్వాహా చేసినందుకు కూడా మీరు దేశద్రోహి. మీరు, మీ తల్లి దీనితో తప్పించుకుపోలేరు' అని పాత్రా అన్నారు. రూ. 988 కోట్ల మేరకు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతరులపై ఇడి న్యూఢిల్లీలోని ఒక ప్రత్యేక కోర్టులో ఇటీ-వల ఒక చార్జిషీట్ దాఖలు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ)లోని వివిధ సెక్షన్ల కింద కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను నంబర్ 1, 2 నిందితులుగా పేర్కొంటూ ప్రాసిక్యూషన్ 9న ఫిర్యాదు దాఖలు చేసింది. రాహుల్ గాంధీ శనివారం రాత్రి బోస్టన్ చేరుకుని వాణిజ్యవేత్తలు, భారతీయ సమాజం సభ్యులతో సమాలోచనలు ప్రారంభించారు. ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తారు. రాహుల్ అక్కడ ప్రసంగించి, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులతో ముఖాముఖి సాగిస్తారు.

## పసుపు బోర్డు ఘనత మాదే

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని సూచించారు. కాళేశ్వరంతో కొత్తగా ఆయకట్టు పెరగలేదని అన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టును ఆధునీకరిస్తామని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ధాన్యం బోనస్ డబ్బులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మించి ఉంటే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఎంతో ఉపయోగం ఉండేదన్నారు. గత ప్రభుత్వం సాగునీటిపై రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసినా.. అదనంగా ఒక్క ఎకరానికీ నీరు ఇవ్వలేదని విమర్శించారు. నిజాంసాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టులను నిర్మించింది కాంగ్రెస్ హయాంలోనేనని చెప్పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మరిన్ని చెక్ డ్యామ్‌లు మంజూరు చేస్తాం. రైతు పక్షపాతిగా ఈ ప్రభుత్వం సాగుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి రూ.లక్ష కోట్లు అప్పు తెచ్చి కాళేశ్వరం నిర్మించారు. భారాస నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయిందని ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. పసుపు పంటకు మద్దతు ధర వస్తేనే.. పసుపు రైతు తలెత్తుకుని ఉండగలడని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటి వచ్చే రాష్ట్రం మరొకటి లేదన్నారు. రాష్ట్రానికి పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చి మిగతా అన్ని పథకాలను నిలిపివేసింది. అకాల వర్షాలకు పంట నష్టపోయిన వారికి త్వరలోనే పరిహారం అందజేస్తాం. భారాస హయాంలో పదేళ్ల పాటు- వ్యవసాయ యంత్ర పరికరాలను ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ వాటి పంపిణీని పునరుద్ధరించింది. ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఈ సాగు పెరగాల్సి ఉంది. 4 ఎకరాల వరిసాగుతో వచ్చే లాభం ఎకరం ఆయిల్‌పామ్ తోటతో వస్తుందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అయితే జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పసుపు బోర్డు రైతులకు ఉపయుక్తంగా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తెలంగాణకు పసుపుపారాణి లాంటిది నిజామాబాద్ జిల్లా అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నిజామాబాద్‌లో రైతు మహోత్సవాన్ని ఆయన మరో మంత్రి జూపల్లితో కలిసి ప్రారంభించారు. పసుపు పంటకు మద్ధతు వస్తేనే.. పసుపురైతు తలెత్తుకుని ఉండగలడు అని పేర్కొన్నారు. రైతు సంక్షేమ కార్యక్రమాల్లో తెలంగాణకు సాటివచ్చే రాష్ట్రం మరొకటి లేదని.. రైతులకు రూ.2 లక్షలు వరకు ఒకే విడతలో రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. కొన్ని కారణాల వల్ల రైతు భరోసా అర్ధంతరంగా నిలిచిపోయిందని అన్నారు. మిగిలిన రైతులకు కూడా త్వరలో రైతుభరోసా నిధులు ఖాతాల్లో వేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇచ్చిన మిగతా అన్ని పథకాలను నిలిపివేసిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల పాటు- వ్యవసాయ మంత్ర పరికరాలను ఇవ్వలేదని.. ఈ ప్రభుత్వం ఇస్తోం దని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుం టామని.. నష్టాలు వస్తున్నప్పటికీ.. అన్ని పంటలను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనగోలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగు చాలా పెరగాల్సి ఉంది... ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ ఏర్పాటు- చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకున్నది పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేయకపోతే రైతులే నష్టపోయే పరిస్థితి వస్తుంది తెలిపారు. 4 ఎకరాల వరి సాగుతో వచ్చే లాభం ఎకరం అయిల్‌పామ్ తోటలో వస్తుందని.. దేవరకొండలో ఒక రైతు కుంకుడుకాయల సాగుతో రూ.6 లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికి కష్టాలు ఉన్నా రూ. 33 వేల కోట్లు- రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. త్వరలోనే రైతు భరోసా ఇస్తామని అన్నారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందజేస్తామని మంత్రి తుమ్మల మాటిచ్చారు. రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. శాస్త్రవేత్తల సూచనలకు అనుగుణంగా సాగు చేయాలని అన్నారు. ఆయిల్ ఫాం పంట వేయండి.. ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు. 24 గంటల్లో పంట కొని.. వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో వేయిస్తామని చెప్పారు. అన్నదాతలు ఆదాయం ఉన్న పంటలను పండించాలని సూచించారు. ప్రకృతి, క్రిమికీటకాలు, వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తున్నా వారిని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి జిల్లాలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు- కోసం కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఓటేసినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని...ఇది రైతు ప్రభుత్వమని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రైతులను విదేశాలకు తీసుకెళ్లాలని మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టి పోయినా రేవంత్ సర్కార్ ఆరు గ్యారంటీ-లతో పాటు- సన్నబియ్యం పథకం అమలు చేస్తుందని ఉద్ఘాటించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన చేస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 90 సీట్లకు పైగా గెలుస్తామని ధీమా వ్యక్త చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మాట నిలబెట్టు-కునేలా పాలన అందిస్తామని చెప్పారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల్లో సీల్టు తీసి సాగునీరు పెరిగేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఎందుకూ పనికిరాని కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షల కోట్లు- ఖర్చు చేసి వృథా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదని బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.

## ఎసిబికి చిక్కిన లంచగొండు ఉద్యోగులు

● నాలుగు చోట్ల నలుగురు పట్టివేత



**హైదరాబాద్,ఏప్రిల్21:** ఏసీబీ అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఒక్క రోజే పలు ప్రాంతాల్లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సీఐ, జనగామ జిల్లా చిల్పూర్ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పంచాయతీరాజ్ సీనియర్ అసిస్టెంట్ పట్టుబడగా..తాజాగా లంచం తీసుకుంటూ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాగారం మున్సిపల్ డీఈ రఘు ఏసీబీకి దొరికాడు.నాగారం మున్సిపాలిటీలో రమేష్ అనే కాంట్రాక్టర్ దగ్గర రూ. 75 వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. జనవరి 27 , 2025 నుంచి నాగారం మున్సిపాలిటీ- పదవి కాలం పూర్తయింది. ఆ రోజు నుంచి జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్త స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. జిల్లా అధికారి స్పెషల్ ఆఫీసర్ ఉన్నా.. అధికారులు లంచం తీసుకోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.భద్రాద్రి కొత్తగూడెం మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు రైడ్ చేశారు. పీఎస్ లో రూ. లక్ష లంచం తీసుకుంటుండగా సీఐ సతీష్ కుమార్, ఆయన అనుచరుడు ఓ తెలుగు న్యూస్ ఛానల్ జర్నలిస్ట్ ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ భూమి సెటిల్ మెంట్ విషయంలో ఆరుగురు వ్యక్తుల దగ్గర నుంచి రూ.15 లక్షల వరకు డిమాండ్ చేశాడు మణుగూరు సీఐ సతీష్ కుమార్. 4 లక్షలు ఇచ్చేందుకు ఒప్పుకున్నాడు. ఇందులో భాగంగా ముందుగా రూ. లక్ష పీఎస్ లో సీఐ అనుచరుడికి ఇస్తుండగా.. ముందస్తు ప్రణాళికతో ఏసీబీ అధికారులు అతడిని పట్టుకున్నారు. లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ టీ-వీ ఛానల్ జర్నలిస్ట్ తో పాటు స్టేషన్ సీఐ ఫోన్లను తీసుకుని ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు. లంచం తీసుకుంటూ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన జనగామ జిల్లా, స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్‌పి సాంబయ్య కథనం ప్రకారం.. చిల్పూరు మండలానికి చెందిన ఆవుల లింగయ్య తన 1.20 ఎకరాల భూమిని సర్వే చేయమని కోరగా ఆర్‌ఐ వినయ్‌కుమార్ రూ.26 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ విషయాన్ని బాధితుడు ఎసిబి అధికారులకు వివరించాడు.

## భారత్ చేరుకున్న జెడి వాన్స్

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాన్స్ పిల్లలు మీడియా దృష్టిని ఆకర్షించారు. కుమారులు ఇవాన్, వివేక్, కుమార్తె మిరాబెల్ భారతీయ సంప్రదాయ దుస్తుల్లో కన్పించారు. అనంతరం వారు దిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించారు. భేటీ అనంతరం వాన్స్ దంపతులు, అమెరికా అధికారులకు ప్రధాని మోదీ ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ట్రంప్ టారిఫ్ దూకుడు వేళ.. ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## లగచర్ల రైతులపై రెండు ఎఫ్ఐఆర్‌ల కొట్టివేత

● మొదటి ఎఫ్ఐఆర్‌పై దర్యాప్తునకు అనుమతి

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** లగచర్లలో భూసేకరణ వివాదానికి సంబంధించిన కేసులో పోలీసులు ఇష్టారీతిన ఎఫ్ఐఆర్‌లను దాఖలు చేయడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇష్టం వచ్చినట్టు మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. ఒకే ఎఫ్ఐఆర్ (153)పైన మాత్రమే కేసు దర్యాప్తు చేయాలని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది.ఎఫ్ఐఆర్ 154, 155లో ఇప్పటివరకు ఎవరి వాంగ్మూలాలనైనా నమోదు చేసి ఉంటే వాటిని 153 ఎఫ్ఐఆర్‌లో పరిగణనలోకి తీసుకోవాలని చెప్పింది. ఎఫ్ఐఆర్ 154, 155లను కొట్టివేస్తూ సోమవారం జస్టిస్ కె.లక్ష్మణ్ తీర్పు వెలువరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ వివాదంలో అధికారులపై దాడులు చేశారంటూ బొమ్రాస్‌పేట పోలీసులు తొలుత ఎఫ్ఎఆర్ (నం.153) నమోదు చేశారు.ఆ తర్వాత అదే ఆరోపణలపై మరో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడాన్ని రైతులు హైకోర్టులో సవాల్ చేశారు. నిరుడు నవంబర్ 11న లగచర్లలో భూసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో నిర్వహించిన సమావేశంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. ఈ క్రమంలో కొందరు రైతులు అధికారులపై దాడి చేశారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పిటిషనర్ల తరఫు న్యాయవాది టీవీ రమణరావు చేసిన వాదనలను హైకోర్టు ఆమోదించింది.



## కిరాణా షాపులలో అక్రమంగా నిల్వ చేసిన డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న సివిల్ సప్లై అధికారులు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21** పస్రా గ్రామం గోవిందరావుపేట్ మండలం లో ఉన్న లో ఉన్న వివిధ హోటల్లు గ్యాస్ రిఫిల్లింగ్ చేసే షాపుల పైన చికెన్ సెంటర్స్ , టీ స్టాల్స్ కిరాణా షాప్ షాపులలో అక్రమంగా నిలువ చేసి వాడుతున్న వారిపై సివిల్ సప్లై జిల్లా అధికారి ఫైసల్ హుస్సేన్ డిప్యూటీ తాసిల్దార్ పౌర సరఫరా ములుగు ఏటూరు నాగారం సంయుక్తంగా తనిఖీ చేసి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లై అండ్ డిస్ట్రిబ్యూషన్ కంట్రోల్ ఆర్డర్ఆర్డర్ 2000 ప్రకారం అట్టి షాప్ యజమానులపై కేసు నమోదు చేసినారు. తదుపరి డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న హోటల్, చికెన్ సెంటర్ యజమానులకి డొమెస్టిక్ సిలండర్ వాడవద్దని కమర్షియల్ సిలిండర్ మాత్రమే వాడాలని సూచించారు.ం

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్ జి.**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21** :ప్రజావాణిలో ఫిర్యాదు చేసే దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా వాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరిం చారు.ఈ సందర్భంగా కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 39 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా రెవిన్యూ భూమి సమస్యల పై 16 దరఖాస్తులు, ఉపాధి కల్పన కోసం 4, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోరుతూ 3 ఇతర శాఖల కార్యాలయా లకు సంబంధించినవి 16 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

**గణపురం ఏప్రిల్ 21** భూపాలపల్లి నియోజ కవర్గం గణపురం మండలం లోని సీతారాంపూర్ గ్రామానికి వెళ్ళే మార్గంలో వెళ్తుర్లపల్లి క్రాస్ నుండి సీతారాంపూర్ వరకు నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనుల ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు సోమవారం పరిశీ లించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ వర్షాల వలన మోరంచ వాగు ప్రవహించి అటు వైపు వెళ్ళు గ్రామాల రాకపోకలకు ఇబ్బందిగా ఉండే దని, చాలా సంవత్సరాల నుండి ఈ సమస్య ఉందని, గత ప్రభుత్వాలకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ బ్రిడ్జికి సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో మంజూ రు చేయడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణ పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయా లని కాంట్రాక్టర్లు, అధికారులను ఆదేశించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే పలు గ్రామాల ప్రజలకు రాకపోకలకు రవాణా సౌకర్యాలు సులభతరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,ఆయా గ్రామాల ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన చిన్నకోడేపాక నాయకులు



**గోరికొత్తపల్లి ఏప్రిల్ 21:** గోరికొత్తపల్లి మండలం, చిన్నకోడేపాక గ్రామ (మాజీ సర్పంచ్) సీనియర్ నాయకులు గుండు సధానందం కాంగ్రెస్ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు కూనూరు సధనందం, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చక్రపాణి,యూత్ నాయకులు కొత్త కొండ భానుతేజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండె ధైర్యం ఈ గులాబీ జెండా..

**భూపాలపల్లి ఏప్రిల్ 21:**ఈ నెల 27 న వరంగల్ లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయలని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు మైనాల నరేశ్ భూపాలపల్లి నియొజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు సినియర్ నాయకులు ఆశోక్ కొరారు,రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటిలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల ఆమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు ..రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ బిఆర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు

## మేడ్చల్-మల్కాజ్‌గిరి ప్రధాన న్యాయమూర్తిగా ఎస్. ఎన్ శ్రీదేవి బాధ్యతల స్వీకరణ



**ఉప్పల్, ఏప్రిల్ 21(న్యూస్ 9):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎస్. ఎన్ శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నెవూరి అమరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి

**భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**








**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 21 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయనున్న భూ భారతి చట్టం ద్వారా ఎక్కువ మొత్తంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం మల్లంపల్లి మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని రైతులకు,ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని పొరపాట్లని సవరించేందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు.దీనివల్ల తాహసిల్దార్ స్థాయిలో పరిష్కా రమయ్యే చిన్న సమస్యలు కూడా వేలసంఖ్యలో పేరుకు పోయేవని అన్నారు.చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవో పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరిత గతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.రెండింతల అప్పి లు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్ల వలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు.2014 సంవత్సరంలో సాదా బైన మా కోసం కానీ 2020 సంవత్సరం లో అప్పటి ధరణి పోర్టల్ లో పేరు నమోదు చేసుకొని పట్టాలు పొందడానికి ప్రయత్నించినప్పటికీ సమస్యలు పరిష్కారం కానివి నేటి ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.గతంలో ఉన్న చట్టా నికి అనుగుణంగా మరో 14 నూతన అంశాలను ప్రభుత్వం పొందుపరిచిందని,2010 సంవత్సరంలో ప్రతి వ్యక్తి తన గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఎలా పొందారో అదే తరహాలో భూ భారతి చట్టం ద్వారా భూమి హక్కు పట్టాలను పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి బీఆర్ఎస్ లో మళ్లీ మొదలైన వర్గపోరు

**-సిరికొండ వర్సెస్ గండ్ర..రెండు వర్గాలుగా చీలిపోనున్న బీఆర్ఎస్ క్యాడర్**
**-మదన్న కావాలి..మదన్నే రావాలి..నినదిస్తున్న మధుసూదనాచారి వర్గం**
**- అభిమానుల కోరిక మేరకు భూపాలపల్లిలో రెండవ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్న మధుసూదనాచారి**
**-ఎటువైపు వెళ్లాలో తేల్చుకోలేకపోతున్న ద్వితీయ శ్రేణి నాయకత్వం**
**-అయోమయంలో నియోజకవర్గ ప్రజలు**



**భూపాల పల్లి ఏప్రిల్ 21 :** భూపాలపల్లి బీఆర్ఎస్ లో మళ్లీ వర్గపోరు మొదలైంది.సిరికొండ వర్సెస్ గండ్ర వర్గీయులుగా క్యాడర్ విడిపోనుంది. ఒక ప్రక్క మదన్న రావాలి..మదన్నే కావాలి అంటూ సిరికొండ వర్గీయులు బాహాటంగానే సోషల్ మీడియాలో పోస్టులను పెడుతున్నారు. భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ బాగుపడాలంటే నియోజకవర్గంలో కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో మీరే ఉండాలి. ప్రస్తుతం స్వార్థం తప్ప కలుపుకుపోయే నాయకుడు లేకుండా పోయాడని, పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న వారికి కన్నీళ్లు తప్ప..కనీస ఓదార్పు కూడా లేదని, అభివృద్ధి లేదు..కార్యకర్తలకు ఆసరా లేదు.. అందుకే మిమ్మల్ని భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు కోరుకుంన్నారంటూ సిరికొండ అభిమానులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వైరల్ చేస్తున్నారు. ఇక భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఎలా ఉందంటే ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉందంటున్నారు జనాలు..కాగా ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటిస్తూ బీఆర్ఎస్ నాయకత్వాన్ని, ప్రజలను జాగృతం చేస్తున్నారు.అసలు భూపాలపల్లి నియోజక వర్గంలోని బీఆర్ఎస్ పార్టీలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఒక ప్రక్క శాసనమండలి ప్రతి పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి భూపాలపల్లి నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రెండవ ఆఫీసును ప్రారంభించి భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరో ప్రక్క మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నియోజకవర్గాన్ని కలియ తిరుగుతూ బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలలో ఉన్న బీఆర్ఎస్ క్యాడర్ రెండుగా చీలిపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొందరు మాత్రం ఎటు తేల్చుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం భూపాలపల్లి నియోజకవర్గంపై దృష్టి సారించి ఇద్దరి నాయకుల వర్గ పోరు మధ్యలో క్యాడర్ నలిగిపోకుండా చూసుకోవాలని, లేకుంటే బీఆర్ఎస్ క్యాడర్ మొత్తం వేరే పార్టీలోకి మారేందుకు మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, దీంతో బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గంలో భారీ మూల్యం చెల్లించక తప్పదని మేధావులు బీఆర్ఎస్ అధిష్టానాన్ని హెచ్చరిస్తున్నారు.

## ఏ దేశంలో లేని ఈవీఎం ఎన్నికల విధానం

# అతి పెద్ద దేశమైన భారతదేశంలో అమలు ఏమిటే...?

**- బహుజన్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రం ఖండిస్తూ... బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికల వ్యవస్థ నిర్వహించాలని డిమాండ్, ఈవీఎంలను రద్దు చేసే వరకు మా ఉద్యమం ఆగదు.**



**బాలానగర్ 21 ఏప్రిల్( న్యూస్ : 9 )** బహుజన ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రాం న్యూఢిల్లీ,బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్ నూతనంగా నిర్మించిన గౌతమి బుద్ధవనం నిర్మాణ ప్రవేశ కార్యక్రమానికి ఆహ్వానించగా మహబూబ్ నగర్ జిల్లా బాలాజీ నగర్ లో ఆదివారం ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం దేశవ్యాప్తంగా బిజెపి మరియు మోడీ ప్రభుత్వ విధానాలు ప్రజలకు వ్యతిరేకంగా మత రాజకీయాలను చేస్తూ ప్రజల మధ్య మత విద్వేషాల ద్వారా రెచ్చగొడుతున్నారని దీని ద్వారా సమాజం విభజన వాదం పెరుగుతుందని ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి అంతగా మంచిది కాదని ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం జరిగింది.అలాగే భారతదేశంలో ఎన్నికల నిర్వహణ విధానం పైన మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తుందని ఈ ఎన్నికలను కొన్ని కార్పొరేట్ శక్తులు బిజెపికి కొమ్ముకాస్తున్నాయని దాని ద్వారా ఆయా కార్పొరేట్ శక్తులు ఓటర్లు వేసిన ఓట్లను ట్యాంపరింగ్ చేస్తున్నాయని ఫలితంగా ఓట్లను దొంగలించబడుతుందని తెలియజేస్తూ ప్రపంచంలో ఎక్కడ లేని ఈ ఈవీయంల ఎన్నికల వ్యవస్థను అతి పెద్ద దేశమైన భారతదేశంలో అమలు చేసి అనేక అక్రమాలకు పాల్పడి అక్రమ పద్ధతిలో రాజ్యాధికారంలోకి వస్తుందని,తద్వారా ప్రజాస్వామ్య దేశంలో రాచరిక పాలన వ్యవస్థ ఏర్పడుతుందని తీవ్రంగా విమర్శించడం జరిగింది. కాబట్టి ఈవీఎంలను రద్దు చేసే వరకు మా పోరాటం దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని తద్వారా ఈ ఈవీఎంల స్థానంలో తిరిగి బ్యాలెట్ పద్ధతి ద్వారా ఎన్నికలు నిర్వహించేంతవరకు మా పోరాటం ఉంటుందని ప్రధాన ఏజెండగా మాట్లాడడం జరిగింది.దీనితోపాటుగా దేశవ్యాప్తంగా కులాల వారీగా బిసి లేటపాటుగా అన్ని కులాలను జనగణన చేసి ఆయా జనాభా దామాషా ప్రకారం సామాజిక,ఆర్థిక, రాజకీయ స్థానాలలో రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే ఈ మధ్యకాలంలో పార్లమెంటులో మరియు బహిరంగ ప్రదేశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. దేశవ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్లపై సంబంధిత ఆయా రాష్ట్రాలు క్రిమిలేయర్ విధించాలని తీసుకునే నిర్ణయం తీసుకోవచ్చనే సుప్రీంకోర్టు జారీచేసిన ఆదేశాల తీర్పు పైన మోడీ ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని,అలాగే వక్ఫ్ భూములు పట్ల మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని తదితర అంశాలపై క్లుప్తంగా మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బహుజన ముక్తి పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులు,వజ్రగిరి అంజయ్య, శిరిశాల శ్రీనయ్య,కోల కృష్ణ,కళ్లెం శ్రీనివాస్ లతో పాటుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల,బహుజన ముక్తి పార్టీ కార్యదర్శులతో పాటుగా అధ్యక్షులు,పార్టీ నాయకులు, గౌతమ బుద్ధిష్టులు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మైనంపల్లి సహకారంతో మజ్జిగ పంపిణీ

**మల్కాజ్‌గిరి, ఏప్రిల్ 21(న్యూస్ 9):** వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ 138వ డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వ



ర్యంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం 138వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెజ్జంకి సురేష్ జన్మదినం సందర్భంగా భరత్ నగర్ చౌరస్తా, మల్కాజ్‌గిరి వద్ద ప్రత్యేకంగా మజ్జిగ పంపిణీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిసిడి చరణ్,చింతలప్రేమ్, అజయ్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిల్కూర్ హోమియో డిస్పెన్సరీలో పోషణ పఖ్వాడా విజయవంతం



**చిల్కూర్, ఏప్రిల్ 21(న్యూస్ 9):** జాతీయ పోషణ అభియాన్ చిల్కూర్ ప్రభుత్వ హోమియోపతి డిస్పెన్సరీలో పోషణ పఖ్వాడాను ఘనంగా నిర్వహించారు. ఆయుష్ శాఖ డైరెక్టర్ మార్గదర్శకత్వంలో డాక్టర్ సంయుక్త రాణి నేతృత్వంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సంయుక్త రాణి రక్తహీనత, దాని నివారణ చర్యలు, ఐరన్ అధికంగా ఉండే ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యోగా నిపుణురాలు మహేశ్వరి గౌడ్ చిన్నారులకు యోగాసనాలు, శ్వాస వ్యాయామాలపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్తులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పోషకాహారం, ఆరోగ్యం, యోగాపై అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బీ అలర్ట్.. తెలంగాణలో కాసేపట్లో పిడుగుల వర్షం



**హైదరాబాద్** :తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షం నమోదు కానున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ఆవర్తనం సందర్భంగా ఇవాళ సాయంత్రం, రాత్రి సమయాల్లో పిడుగుల వర్షం పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా హైదరాబాద్, మెదక్, ఆసిఫాబాద్, రంగారెడ్డి, మల్కాజ్ గిరి, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్ నగర్, యాదాద్రి భువనగిరిలో ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది.ఉపరితల ద్రోణి ఈశాన్య మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మీదుగా సముద్రమట్టం నుంచి సగటున 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుంది. ఈ ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు, కొన్నిచోట్ల భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణలోని 24 జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు, కొన్నిచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొలాల్లో పనిచేసేవాళ్లు వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండొద్దని పేర్కొంది.అయితే మరోవైపు తెలంగాణలో ఆదివారం భానుడు ప్రతాపం చూపించాడు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఆదిలాబాద్ లో ఏప్రిల్ 20న అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత 43.5 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. ఇక మెదక్‌లో 23.8 డిగ్రీల సెల్సియస్ డిగ్రీలు నమోదైనట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే 2- 3 డిగ్రీ సెల్సియస్ అధికంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.ఏప్రిల్ 20న ఆదిలాబాద్‌లో 43.5 డిగ్రీలు, నిజామాబాద్ 43.1డిగ్రీలు, భద్రాచలం 39.4 డిగ్రీలు, దుండిగల్ 38.7 డిగ్రీలు, హన్మకొండ 40డిగ్రీలు, ఖమ్మం 40.4డిగ్రీలు, మహబూబ్‌నగర్ 40డిగ్రీలు, రామగుండం 41.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వివరించారు. రానున్న 2 రోజులు పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## వాహనదారులకు బంపర్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్




**హైదరాబాద్** :చాలామంది డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాత మళ్లీ డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బంది పడుతూ ఉంటారు. ఆర్టిఏ కార్యాలయం చుట్టూ తిరగడం, దళారుల చుట్టూ తిరగడం చేస్తూ ఉంటారు .అయితే ఇప్పుడు ఆ బాధ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ ను రెన్యువల్ చేసుకోవడానికి ఒక మంచి వెసులుబాటు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం.మొబైల్ నుండే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ దరఖాస్తుఇకపై ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలి అనుకుంటే ఆర్టిఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. మీ మొబైల్ ఫోన్ లోని రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక ఈ సౌకర్యంతో వాహనదారులకు కాస్త రిలీఫ్ దొరుకుతుంది. ఇక వెబ్ సైట్ లో ఆన్లైన్లో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి అంటే..రవాణా శాఖ వెబ్సైట్లోకి వెళ్లి అందులోని లైసెన్స్ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఆ తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ను ఎంచుకుంటే ఇంకొక పేజ్ ఓపెన్ అవుతుంది. ఆ పేజీలో కింద ఉన్న రెన్యువల్ ఆఫ్ డ్రైవింగ్ లైసెన్స్ పై క్లిక్ చేస్తే ఆ తర్వాత క్లిక్ హియర్ టు బుక్ థిస్ స్లాట్ అన్న ఆప్షన్ కనిపిస్తుంది.స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ ఇలాఆప్షన్ ను ఎంచుకుంటే డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ కోసం మనం స్లాట్ బుక్ చేసుకోవటానికి ప్రాసెస్ స్టార్ట్ అవుతుంది. ఇక అదే పేజీలో కింద వచ్చిన బాక్స్ లో మనం డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ను, ఆ లైసెన్స్ ను ఎక్కడ తీసుకున్నాం, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్ వంటి వివరాలను నింపి తరువాత రిక్వెస్ట్ ఓటిపి పైన క్లిక్ చేస్తే, మీ మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుంది.

## ఎస్ఎల్బీసీ రెస్క్యూ ఆపరేషన్ పూర్తి లభించని ఆరుగురు కార్మికుల ఆచూకీ



**శ్రీశైలం**:శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటన జరిగి 58 రోజులైంది. గత 58 రోజులుగా సొరంగంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. ప్రమాదం జరిగిన రోజు టన్నెల్ లోపల ఎనిమిది మంది చిక్కుకోగా, రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన బృందాలు రెండు మృతదేహాలను వెలికి తీయగలిగాయి. మిగతా ఆరుగురి కోసం రెస్క్యూ ఆపరేషన్ నిరంతరంగా కొనసాగింది.షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యం58 రోజులపాటు తవ్వకాలు జరిపినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారింది. 58 రోజుల పాటు సాగిన రెస్క్యూ ఆపరేషన్ లో ఆరుగురు కార్మికుల ఆచూకీ లభించలేదు. దీంతో రెస్క్యూ బృందాలు షిర్ జోన్లో తవ్వకాలు అసాధ్యమని చెబుతున్నాయి. దీనిపై టెక్నికల్ కమిటీ తర్వాత తుది నిర్ణయం తీసుకోనుంది. నోగో జోన్లో తవ్వకాలు తెలిపితే మృతదేహాలు దొరికే అవకాశం ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎనిమిది రోజులుగా సుదీర్ఘంగా జరిగిన రెస్క్యూ ఆపరేషన్ లో కేవలం రెండు మృతదేహాలను వెలికి తీయగలిగారు. మార్చి 9వ తేదీన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని కనుగొన్నారు. ఇక మార్చి 22వ తేదీన ప్రాజెక్టు ఇంజనీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తీసుకు రాగలిగారు.

## రూ 105కే ఆ బ్రాండ్ మద్యం, ఎక్సైజ్ కొత్త ప్రతిపాదన



**హైదరాబాద్** :మద్యం అమ్మకాల విషయంలో ఎక్సైజ్ శాఖ కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. గత ఆర్థిక సంవ త్సరంలో రికార్డు స్థాయిలో లిక్కర్ ఆదాయం వచ్చింది. అంత కంటే ఎక్కువగా ప్రస్తుత ఆర్థిక సంవ త్సరంలో ఆదాయం దక్కిం చుకునేందుకు పలు మార్గాలు అన్వేషిస్తోంది. మందుబాబులను ఆకట్టు కునే లా.. ధరలను తగ్గించే ఫార్ములా సిద్ధం చేసింది. అందులో భాగంగా బ్రాండెడ్ మద్యం మార్కెట్ లోకి తీసుకొస్తూనే.. కొత్త తరహా అమ్మకాలకు కసరత్తు చేస్తోంది. తాజా ప్రతిపాదనల మేరకు క్వార్టర్ మద్యం ధర పైన చేసిన ప్రతిపాదనకు ఆమోదం దక్కాల్సి ఉంది.కొత్త మార్గాల్లో అమ్మకాలుమందుబాబులకు మందు మరింత సులభంగా అందనుంది. తక్కువ ధరలకే మద్యం అందు బాటు లోకి తెచ్చేలా రంగం సిద్ధమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అంచనాలకు మించి మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఖజనాను నింపుతున్నాయి.

## తెలంగాణ ఇంటర్, టెన్త్ ఫలితాల విడుదల వేళ బిగ్ అప్డేట్



**హైదరాబాద్** :ఇంటర్, పదో తరగతి పరీక్షా ఫలితాల వెల్లడికి సర్వం సిద్ధం అవుతోంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ ఫలితాల తేదీలను ప్రకటించింది. ఈ సారి ఇంటర్ ఫలితాలను విద్యార్థులు త్వరగా తెలుసుకు నేందుకు కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. అటు పదో తరగతి మూల్యాంకనం తో పాటుగా తుది ప్రక్రియ పూర్తయింది. గ్రేడింగ్ విధానం పైన ఈ రోజున ప్రభుత్వం నుంచి అధికారు లకు తుది నిర్ణయం వెల్లడి కానుంది. దీంతో, పదో తరగతి ఫలితాల ప్రకటన పైన దాదాపు నిర్ణయా నికి వచ్చారు. ఇదే సమయంలో ఫలితాల వెల్లడికి తుది ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రభుత్వ నిర్ణయంతెలంగాణలో ఇంటర్ ఫలితాలను రేపు (మంగళవారం) ప్రకటించనున్నారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షల 2024-25 ఫలితాల వెల్లడికి ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# జగన్ రాజ గురువుకు భారీ షాక్



**అమరావతి:**వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఆయన హవా ఒక్క రేంజిలో ఉండేది. ఆయన ఏకంగా నాటి సీఎం వైఎస్ జగన్ కి ఆధ్యాత్మిక గురువుగా వాసికెక్కారు. ఆయనే విశాఖ శ్రీ శారదా పీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర మహా స్వామి. ఆయన అంటే జగన్ కి ఎంతో గురి. అంతే కాదు ఏకంగా వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలంతా ఆయనకు భక్తులుగా ఉండేవారు.ఇక స్వామి ఏమి చెబితే అదే వేదవాక్కుగా వైసీపీ రాజ్యంలో నడచింది. విశాఖను రాజధానిగా చేసుకోమని తూర్పు నుంచి పాలిస్తే మంచి ఫలితాలు వస్తాయని జగన్ కి చెప్పింది కూడా స్వామీజీయే అని అప్పట్లో ప్రచారం కూడా పెద్ద ఎత్తున సాగింది. ఆ మాట మేరకే మూడు రాజధానులు అన్న నినాదాన్ని జగన్ అందుకున్నారని కూడా అంటారు.ఇవన్నీ పక్కన పెడితే స్వామీజీ వైసీపీ హయాంలో పీఠాలను అభివృద్ధి చేసే క్రమంలో భీమిలీలో ప్రభుత్వం విలువైన భూములను కట్టబెట్టింది. అలాగే తిరుమలలో కూడా పీఠం తరపున భవన నిర్మాణానికి కూడా అనుమతులు మంజూరు అయిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక భీమిలీ భూములకు అనుమతులు రద్దు చేసింది.తిరుమలలో పీఠం తరపున నిర్మించిన భవనం అక్రమ నిర్మాణం అని తిరుమల తిరుపతి దేవస్థానం అంటోంది. దీంతో పాటుగా ప్రపంచ ఆరాధ్యనీయ మైన ఆధ్యాత్మిక కేంద్రం తిరుమలలో అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని కూడా టీడీపీ కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శరవేగంగా చర్యలు తీసుకుం టోంది.ఈ క్రమంలో తాజాగా తిరుమలలోని విశాఖ శారదా పీఠం మఠానికి టీటీడీ నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులలోని సారాంశం ప్రకారం చూస్తే కనుక పదిహేను రోజులలో తిరుమలలోని శారదాపీఠం మఠం ఖాళీ చేసి భవనాన్ని టీటీడీకి అప్పగించాలని అధికారులు స్పష్టం చేశారు.ఇక చూస్తే కనుక గోగర్భం డ్యామ్ వద్ద శారదాపీఠం మఠం నిర్మాణంలో అవకతవకలు చోటుచేసుకున్నట్టు టీటీడీ అధికారులు గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా శారదాపీఠం మఠం నిర్మించినట్టు నివేదికలో పేర్కొన్నారు. దీంతో ఆ సదరు నివేదిక ఆధారంగా చేసుకుని శారదాపీఠం భవనం లీజు రద్దు చేయాలని టీటీడీ నిర్ణయించింది.ఇదిలా ఉంటే ఇంతకు ముందే ఈ పీఠం భవనం విషయంలో టీటీడీ ఒకసారి పీఠానికి షోకాజ్ నోటీసులను జారీ చేసింది. అయితే ఈ నోటీసుల మీద శారదాపీఠం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే కోర్టు టీటీడీ బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తూ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇపుడు మరోసారి నోటీసులు పీఠానికి వెళ్ళాయి. మరి పీఠం నిర్వాహకులు ఏమి చేస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది.

# మొక్కలకు మాటలొస్తే ఎలా ఉంటుంది

### డబ్లిన్ శాస్త్రవేత్తల అద్భుత ఆవిష్కరణ



**హైదరాబాద్** :ఒకప్పుడు మొక్కలకు ప్రాణం లేదని అంతా అనుకునేవాళ్లు. కానీ దాదాపు వందేళ్ల క్రితం, జగదీశ్ చంద్రబోస్ అనే గొప్ప శాస్త్రవేత్త మొక్కలకు ప్రాణం ఉందని నిరూపించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. అవి సూర్యకాంతిని ఆహారంగా తీసుకు ంటాయని, గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని మనకు ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. అంతేకాకుండా మొక్కలు కూడా హానికరమైన రసాయనాలకు ప్రతిస్పం దిస్తాయని, వాటిలోనూ ఒక రకమైన నాడీ వ్యవస్థ ఉంటుందని వారి పరిశోధనల్లో తేలింది.ఆ తర్వాత మరికొందరు శాస్త్రవేత్తలు ఓ అడుగు ముందుకేసి మొక్కలు తమలో తాము మాట్లాడుకుంటాయని, భావాలను కూడా పంచుకుంటాయని కనుగొన్నారు. అంటే ఇక మొక్కలు కూడా మనుషుల్లాగా మాటలు చెబుతాయా? అని ఆశ్చర్యపోయిన వారికి సమాధానం ఇస్తూ, డబ్లిన్‌లోని శాస్త్రవేత్తలు నిజంగానే ఒక "మాట్లాడే చెట్టు"ను క్రియేట్ చేశారు. ట్రినిటీ కాలేజీలో రూపొందించిన ఈ వినూత్న ప్రాజెక్ట్ ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.మనలో ఉన్న చాలా మందికి ఓ తీరని కోరిక ఉంటుంది. చెట్లు, మొక్కలు మనతో మాట్లాడితే ఎంత బాగుంటుందో అని! అవి మనకు ఏం చెబుతాయో తెలుసుకోవాలని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటాం. మన ఈ ఉత్సాహాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు ట్రినిటీ కాలేజీ ప్రాంగణంలోని ఒక చెట్టుతో మనం నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించారు. దీని కోసం వారు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించారు.డ్రోగా5 టెక్నాలజీ సంస్థ, బ్రిటన్‌లోని ఏజెన్సీ ఫర్ నేచర్ కలిసి ట్రినిటీ కాలేజీలోని 20ఏళ్ల వయస్సున్న ఒక లండన్ ప్లేన్ చెట్టుకు ఒక "గొంతు"ను అందించాయి. శాస్త్రవేత్తలు ఏఐ, ఆధునిక సెన్సార్లను ఆ చెట్టుకు అనుసంధానించారు. ఈ సెన్సార్లు చెట్టు మొదలు వద్ద ఉన్న నేలలోని తేమ, పరిసర ఉష్ణోగ్రత, సూర్యకాంతి తీవ్రత, గాలి నాణ్యత వంటి కీలకమైన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తాయి. ఈ సమాచారాన్ని ఒక ప్రత్యేకమైన ఆర్టిఫీషియల్ భాషా నమూనాకు పంపిస్తాయి. ఆ నమూనా చెట్టు అనుభూతిని విశ్లేషించి, దానిని మానవులు అర్థం చేసుకునే మాటల రూపంలో వినిపిస్తుంది.ఒకవేళ చెట్టుకు నీరు అవసరమైతే దాని వేళ్లు దాహంతో బాధపడుతుంటే "నీళ్లు... నీళ్లు... కాస్త నీళ్లు పోయండి!" అని అడగవచ్చు! లేదా అది పోషకాలు కోల్పోయి ఆకలితో ఉంటే, "దయచేసి ఎవరైనా కొంచెం ఎరువు వేయండి!" అని అడగవచ్చు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, చెట్లకు భవిష్యతును కూడా ఊహించే శక్తి ఉంటుందని కొందరు శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. ఈ టెక్నాలజీ సహాయంతో అడవుల్లో సంభవించే కార్చిచ్చు వంటి ప్రమాదాలను ముందుగానే గుర్తించి మనకు హెచ్చరించే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జులై నుంచి పట్టాలెక్కనున్న హైడ్రోజన్ రైలు




**హైదరాబాద్** :మన భారతీయ రైల్వే కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. బొగ్గు, డీజిల్, విద్యుత్ ఆధారంగా నడిచే రైళ్ల స్థానంలో కొత్తగా హైడ్రోజన్ రైళ్లను ప్రవేశపెడుతోంది. ప్రస్తుతానికి హెరిటేజ్, టూరిజం ప్లేసులకు మాత్రమే ఈ రైళ్లను నడపాలని భావిస్తున్నా, దశలవారీగా దేశవ్యాప్తంగా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. హైడ్రోజన్ ను నీటితో కలిపి శక్తిగా మార్చడం ద్వారా ఈ రైళ్లు పట్టాలపై పరుగులు తీయనున్నాయి. దాదాపు 110 నుంచి 140 కి.మీ. వేగంతో ప్రయాణించే హైడ్రోజన్ రైలు మొదట హరియాణాలోని జీంద్-సోనిపత్ రూట్లో నడపనున్నారు. ఇందుకోసం జులైలో ముహూర్తం ఫిక్స్ చేశారు.దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ప్రస్తుతం చెన్నై కోచ్ ఫ్యాక్టరీ తయారువుతోంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ రైలును జులై నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి తేనున్నారు. హైడ్రోజన్ ఫర్ హెరిటేజ్ ఇన్నోవేషన్ కింద హైడ్రోజన్ శక్తితో నడిచే 35 రైళ్లను ప్రభుత్వం తయారు చేయిస్తోంది. ప్రతి రైలు కు దాదాపు రూ.80 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాకుండా రైల్వే స్టేషన్లలో మౌలిక సదుపాయాల కోసం అదనంగా రూ.70 కోట్లు వెచ్చిస్తున్నారు. హెరిటేజ్, హిల్ స్టేషన్లలో ఈ రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.చెన్నైలోని సెంట్రల్ కోచ్ ఫ్యాక్టరీలో హైడ్రోజన్ ట్రైన్ ను తయారు చేస్తున్నారు. మరోవైపు ట్రైన్ తిరిగే రూట్లో హైడ్రోజన్ ప్లాంట్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. చెన్నై నుంచి జీంద్ కు ట్రైన్ తెచ్చిన తర్వాత ముందుగా ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే జీంద్-సోనిపత్ మధ్య ప్రయాణం సజావుగా సాగుతుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న హైడ్రోజన్ ప్లాంటు పూర్తయ్యేందుకు మరో రెండు నెలల సమయం పట్టవచ్చని అంటున్నారు.జీంద్ నుంచి సోనిపత్ మధ్య నడపాలని ప్రతిపాదిస్తున్న హైడ్రోజను రైలుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. జీంద్ లోని వాషింగ్ లైను ను ప్రస్తుతం 17 కోచుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు. దీన్ని23 కోచ్ లకు విస్తరించాలని రైల్వే అధికారులు ప్రతిపాదిస్తున్నారు. అదేవిధంగా కొత్త రైల్వే జంక్షన్ పనులను ఆగస్టు-సెప్టెంబరు కల్లా పూర్తిచేస్తామని అంటున్నారు. హైడ్రోజన్ రైలు నడిచేందుకు సుమారు 40 వేల లీటర్ల నీటిని ఉపయోగించుకోనుంది. ఒకసారి ట్యాంకు నింపితే వెయ్యి కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# బిచ్చగాళ్ల ప్యాక్టరీగా పాకిస్తాన్ ప్రపంచానికి సప్లై చేస్తూ అడ్డంగా బుక్కైంది



**పాకిస్తాన్** :మరోసారి పాకిస్తాన్ తన పరువు పోగొట్టుకుంది. ఈ సారి పరువు తీసింది మాత్రం ఎవరో కాదు.. సాక్షాత్తూ ఆ దేశ పౌరులే. పాక్ ప్రభుత్వం అప్పుడప్పుడు ఐఎంఎఫ్, అరబ్ దేశాల తలుపు తడుతూ ఆర్థిక సాయం చేయాలంటూ ప్రాధేయ పడుతూ ఉంటుంది. ప్రభుత్వమే కాదు, పాకిస్తాన్ ప్రజలు కూడా విదేశాల్లో అడుక్కోవడాన్నిఒక లాభసాటి వ్యాపారంగా మార్చుకున్నారు. తాజాగా పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా మొహమ్మద్ ఆసిఫ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. సౌదీ అరేబియా 4700మందికి పైగా పాకిస్తాన్ బిచ్చగాళ్లను అరెస్ట్ చేసి తమ దేశానికి తిప్పి పంపింది.ఈ పాకిస్తానీయులు వేరు వేరు వీసా పర్మిట్ల మీద సౌదీ అరేబియాకు వెళ్లారు. కానీ అక్కడ పని చేసేందుకు బదులుగా అడుక్కోవడం మొదలు పెట్టారు. రోజు రోజుకు పెరుగుతున్న ఈ బిచ్చగాళ్ల సంఖ్యతో సౌదీ పోలీసులు అప్రమత్తం అయ్యారు. వారు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో దాదాపు 5 వేల మంది బిచ్చగాళ్లు పట్టుబడ్డారు.పాకిస్తాన్‌కు చెందిన ప్రముఖ వార్తాపత్రిక డాన్ కథనం ప్రకారం.. మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లో దాదాపు రెండు కోట్ల మందికి పైగా బిచ్చగాళ్లు ఉన్నారని, వీరు ప్రతేడాది 42 బిలియన్ రూపాయలను బిక్ష రూపంలో సంపాదిస్తున్నారని తెలిపారు. అయితే విదేశాల్లో పాకిస్తాన్ బిచ్చగాళ్ల సంఖ్య నిత్యం పెరుగుతుండడం దేశ ప్రతిష్టను దిగజారుస్తోంది.మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపాడు. 2035 నాటికి పాకిస్తాన్‌ను 100 బిలియన్ డాలర్ల ఎగుమతుల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఇతర దేశాల్లో అడుక్కుంటున్న తమ దేశ పౌరులు పాకిస్తాన్ ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారారు. ప్రపంచ స్థాయిలో పాకిస్తాన్ ప్రతిష్ట దిగజారుతోంది. దీనిని తగ్గించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విదేశాల్లో బిచ్చగాళ్లుగా మారిన వేలాది మంది పాస్ పోర్టులను రద్దు చేసింది.మరీ ముఖ్యంగా అరబ్ దేశాల్లో పట్టుబడిన చాలా మంది బిచ్చగాళ్లు పాకిస్తాన్ మూలానికి చెందిన వారు. దీని ఫలితంగా సౌదీ అరేబియా దేశాలు బిచ్చగాళ్ల రాకను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని పాక్ ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాయి.

# జారండ్ ఎన్ కౌంటర్ రూ.కోటి రివార్డు ఉన్న మావోయిస్టు

**ఛత్తీస్ గఢ్** : వ్యతిరేకంగా కొంతకాలంగా ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యంలో గర్జిస్తున్న భద్రతా దళాల తుపాకులు.. ఇప్పుడు జారండ్ లో పేలాయి. కొన్ని నెలలుగా వందల మంది మావోయిస్టులను ఎన్ కౌంటర్ లలో హతమార్చిన భద్రతా దళాలు ఇప్పుడు మరో భారీ ఎన్ కౌంటర్ కు దిగాయి. అయితే, ఈసారి ఛత్తీస్ గఢ్ కాదు.. జారండ్ లో.ఉమ్మడి బిహార్ ఉండగా.. అడవులతో కూడిన జారండ్ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు అధికంగా ఉండేవి.. అయితే, క్రమంగా మావోయిస్టు కార్యకలాపాల కేంద్రం ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యానికి మారింది. ఇటీవలి ఎన్ కౌంటర్లన్నీ అక్కడే జరిగాయి.సోమవారం జారండ్ లోని బొకారో జిల్లా లాల్ పానియా ప్రాంతంలో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఇప్పటికే ఎనిమిది మంది చనిపోయినట్లు చెబుతున్నా, ఈ సంఖ్య ఇంకా పెరిగే ప్రమాదం ఉంది. ఇక ఎన్ కౌంటర్ మరణాల్లో ప్రయాగ్ మాంఝి అలియాస్ వివేక్, పుచన, నాగ



మాంఝి, కరన్, లెతర పేర్లున్న మావోయిస్టు చనిపోయాడు. ఇతడిపై రూ.కోటి రివార్డును గతంలో ప్రకటించింది జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ). ఇతడితో పాటు చనిపోయిన 8 మందిలో అరవింద్, రామ్ మాంఝిలపైనే రూ.10 లక్షల రివార్డు ఉండడం గమనార్హం.ఇక ప్రయాగ్ మాంఝి.. మావోయిస్టు పార్టీలో అత్యున్నత నిర్ణాయక మండలి అయిన కేంద్ర కమిటీలో సభ్యుడు. ప్రశాంత్ హిల్స్ ఇతడి అడ్డా. ఉమ్మడి బిహార్, ఛత్తీస్ గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో 100 దాడులు చేశాడని చెబుతారు. గిరిధి అనే జిల్లాలోనే 50 కేసులు, ఇతడిపై రూ.కోటి రివార్డ్ ఉండడం గమనార్హం.ధనాబాద్ జిల్లా దల్ బుదలో పుట్టిన మాంఝి.. జారండ్ లో అత్యధిక రివార్డు ఉన్న రెండో మావోయిస్టు. మాంఝి కాకుండా మరో నలుగురి పైనే రూ.కోటి రివార్డులు ఉండడం గమనార్హం.కేంద్ర కమిటీ సభ్యుడు, కీలక నాయకుడైన మాంఝి కదలికలపై కొన్నాళ్లుగా నిశితంగా ఫోకస్ పెట్టాయి భద్రతా దళాలు. అతడు పరస్నాథ్ అనే ప్రాంతంలోకి వచ్చినట్లు తెలియగానే.. అప్రమత్తం అయ్యాయి. తాజాగా సీఆర్పీఎఫ్, జార?ండ్ పోలీసులు కూంబింగ్ చేపట్టారు. లుగు హిల్స్ వద్ద మావోయిస్టులు ఎదురుపడటంతో ఎన్ కౌంటర్ మొదలైంది. కాగా, ప్రయాగ్ మాంఝి భార్య జయా నిరుడు పోలీసులకు దొరికిపోయారు.

# ఐటీ అభివృద్ధిపై వైసీపీకి ఎందుకంత అక్కసు




**అమరావతి:**ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ రంగం పురోగమిస్తుండటంపై వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని తెలుగుదేశం పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. రాష్ట్రానికి కంపెనీలు వస్తుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాకో పార్టీ కార్యాలయం నిర్మించుకున్న వైసీపీ నేతలకు, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే పరిశ్రమలకు భూములు కేటాయించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఐటీ రంగాన్ని దెబ్బతీసి, పరిశ్రమలను తరిమికొట్టిన విధానాలనే వైసీపీ నేతలు ఇంకా అనుసరిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణం పూర్తిగా దెబ్బతిందని, అవినీతి, వేధింపుల కారణంగా పారిశ్రామికవేత్తలు భయాందోళనలకు గురయ్యారని, అనేక కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయని గతంలో ప్రతిపక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శించాయి. కొత్త పెట్టుబడులు ఆగిపోయాయని, ఉద్యోగ కల్పన కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశాయి.అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధిపై, ముఖ్యంగా పరిశ్రమలు, ఐటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించింది. పెట్టుబడులను తిరిగి ఆకర్షించేందుకు, ఐటీ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు వివిధ ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రకటిస్తోంది. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, భూ కేటాయింపులను వేగవంతం చేస్తోంది.ఈ నేపథ్యంలోనే వైసీపీ నేతల వైఖరి విమర్శలకు దారితీస్తోంది. తాము ఐదేళ్లలో సాధించలేని సంస్థలను, పెట్టుబడులను కేవలం పది నెలల స్వల్ప వ్యవధిలోనే కూటమి ప్రభుత్వం తీసుకురావడం చూసి వారు ఓర్వలేకపోతున్నారని అంటున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే వారికి కడుపు మండిపోతోందని, అందుకే ఐటీ, పరిశ్రమలకు భూముల కేటాయింపులపై నిత్యం విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిలో పలచన అవుతున్నారని మండిపడుతున్నారు.విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయడంలో భాగంగా టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలకు, అలాగే కాపులఉప్పాడలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఎకరానికి రూ. 50 లక్షల చొప్పున 56.36 ఎకరాలు, మధురవాడలోని హిల్ నెం.3లో ఐటీ క్యాంపస్ కోసం ఎకరానికి రూ. 1 కోటి చొప్పున 3.5 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాజెక్టుల పూర్తికి, తద్వారా ఉద్యోగాల కల్పనకు రెండేళ్ల గడువు కూడా విధించింది. రాష్ట్ర యువత భవిష్యత్తుకు అత్యంత కీలకమైన ఈ భూ కేటాయింపులపై కూడా వైసీపీ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని, దీని వెనుక వారి ఈర్ష్య, ద్వేషం తప్ప వేరే కారణం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అసలు పెట్టుబడులు వద్దు? కంపెనీలు వద్దు? ఉద్యోగాలు వద్దు?! రాష్ట్రం అసలు బాగుపడొద్దు?! ఇదేనా వైసీపీ నేతలు కోరుకునేది!? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీలో కేవలం 11 సీట్లకే పరిమితమై, ప్రజల మద్దతు కోల్పోయినప్పటికీ తమ వైఖరిని మార్చుకోకుండా, సోషల్ మీడియా వేదికగా విష ప్రచారం చేస్తున్నారని, వారి తీరు రాష్ట్ర భవిష్యత్తుకు ఏ మాత్రం దోహదపడేలా లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లాకో పార్టీ ప్యాలెస్‌లు నిర్మించుకున్నవారికి, పరిశ్రమలకు భూములు కేటాయించడంపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మూడో ఆడపిల్ల పుడితే రూ.50 వేలు..

### చంద్రబాబు పుట్టిన రోజు నుంచి ప్రారంభం



**విజయనగరం:**విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భవిష్యత్తులో జనాభా సమస్య తలెత్తకుండా ప్రజలు ఇప్పటి నుంచి అప్రమత్తంగా ఉండాలని, మూడో బిడ్డను కనేందుకు యువ జంటలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపినిస్తున్న విషయం తెలిసిందే. తమ అధినేత పిలుపుతో స్పందించి మూడో బిడ్డకు జన్మనిచ్చే జంటలకు రూ.50 వేల ప్రోత్సాహం అందిస్తానని, ఇందు కోసం తన ఎంపీ వేతనం నుంచి డబ్బు వెచ్చిస్తానని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రకటించారు. ఇప్పుడు అన్నమాట నిలబెట్టుకుంటూ నాలుగు జంటలకు ఆర్థిక సాయం చేశారు.అధినేత మెప్పు కోసం నేతలు ఎవేవో చెబుతుంటారు. కానీ, విజయనగరం ఎంపీ అప్పలనాయుడు మాత్రం అన్న మాట ప్రకారం మూడో బిడ్డగా ఆడపిల్లకు జన్మనిచ్చిన జంటలకు రూ.50 వేల చొప్పున పంపిణీ చేశారు. తమ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం దేశంలో జనాభా తగ్గిపోతోంది. జనాభా పరంగా ప్రపంచంలో నెంబర్ 1 స్థానంలో ఉన్నా, వచ్చే రెండు మూడు దశాబ్దాల్లో దేశ జనాభాలో యువత, వృద్ధుల జనాభా నిష్పత్తిలో భారీ వ్యత్యాసం ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేస్తున్నారు. ప్రస్తుతం జననాలు తగ్గిపోవడం వల్ల భవిష్యత్తులో వృద్ధుల జనాభా పెరిగిపోయే అవకాశం ఉందని, ఇది ఆర్థికాభివృద్ధికి పెను ముప్పుగా చంద్రబాబు హెచ్చరిస్తున్నారు.ప్రస్తుతం జపాన్, జర్మనీ, చైనా వంటి దేశాల వృద్ధుల జనాభా పెరిగిపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటి నుంచే మేల్కొవాలని పిలుపునిస్తున్నారు. ఇందుకోసం స్థానిక సంస్థల్లో పోటీకి అడ్డుగా ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేశారు. అంతేకాకుండా మూడో బిడ్డ ప్రసవానికి అనువుగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేశారు. ఒక్కరు చాలు ఇద్దరు వద్దు అనుకుంటున్న యువ జంటలు మూడో బిడ్డకు జన్మనిచ్చేలా ప్రోత్సహించాలని, ఈ విషయంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచిస్తున్నారు.సీఎం చంద్రబాబు పిలుపుతో స్ఫూర్తి పొందిన ఎంపీ అప్పలనాయుడు తన నియోజకవర్గంలో మూడో బిడ్డ కన్నవారికి ప్రోత్సాహకాలు అందిస్తానని గతంలో ప్రకటించారు. ఆడపిల్లను కన్నవారికి రూ.50 వేల నగదు, మగ పిల్లాడు జన్మనిస్తే ఆవు దూడ అందిస్తానని చెప్పారు. ఇప్పుడు చెప్పినట్లే చంద్రబాబు పుట్టిన రోజు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.

# మిథున్ రెడ్డి సాయిరెడ్డి లిక్కర్ కేసులో ఇద్దరికీ లింకు ఉందా



**అమరావతి:**ఏపీ మద్యం స్కాంలో దర్యాప్తు వేగం పుంజుకుంది. ఇప్పటికే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని ఓ సారి విచారించిన విషయం తెలిసిందే. విచారణలో వారు చెప్పిన విషయాలను క్రోడీకరిస్తున్న సిట్ అధికారులు వారిని మరోసారి విచారణకు పిలవొచ్చని అంటున్నారు. అయితే ఈ కేసులో ఎవరు సాక్షి, ఎవరు నిందితులు అన్నదానిపై పోలీసులు పెదవి విప్పడం లేదు. విచారణకు హాజరైన వారితోపాటు విచారణకు రాకుండా తప్పించుకుంటున్న వైసీపీ నేత కసిరెడ్డి రాజశేఖరరెడ్డిని ప్రస్తుతానికి సాక్షిగానే పరిగణిస్తున్నారు. అయితే తనను సాక్షిగా పిలిచి అరెస్టు చేస్తారని రాజ్ కసిరెడ్డి భయపడుతుండటంతో సిట్ వ్యూహం ఆసక్తి రేపుతోంది.
లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డి అంటూ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. తనకే పాపం తెలియదని, విజయసాయిరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాజ్ కసిరెడ్డి చెబుతున్నారు. అయితే ఈ స్కాంకు సంబంధించి ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిని విచారించడమే చర్చనీయాంశమవుతోంది. ఈ ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని సిట్ ఆరోపిస్తోంది. అయితే ఎంపీలుగా ఉన్న తమకు రాష్ట్ర ప్రభుత్వ విధానాల రూపకల్పన బాధ్యత లేదని ఆ ఇద్దరూ వాదిస్తున్నారు. మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొంతవరకు సిట్ కు సహకరిస్తున్నా కీలక విషయాలపై ఆయన గోప్యత పాటిస్తున్నారని, ఎవరినో రక్షించాలని చూస్తున్నారని సిట్ అధికారులు చెబుతున్నారు.
మరోవైపు రాజకీయ కక్షతోనే తనను వేధిస్తున్నారని ఎంపీ మిథున్ రెడ్డి చెబుతున్నారు.అయితే మాజీ ఎంపీ విజయ సాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి ఇద్దరికీ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపిస్తోంది. మద్యం సరఫరా కంపెనీలతో సంప్రదింపులు, కమీషన్ చెల్లించిన వారికే ఆర్డర్లు ఇచ్చే విషయాన్ని సాయిరెడ్డి, మిథున్ రెడ్డి కలిసి పర్యవేక్షించేవారని టీడీపీ చెబుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అతిపెద్ద డిస్టలరీగా చెప్పే నంద్యాలలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీసును మిథున్ రెడ్డి తన గుప్పెట్లో తెచ్చుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. 2019 అక్టోబరు నుంచి 2021 నవంబరు మధ్య 25 నెలల్లో ఏకంగా రూ.1800 కోట్ల విలువైన కోటి 16 లక్షల మద్యం కేసులను ఎస్పీవై ఆగ్రోలో తయారు చేసి సరఫరా చేశారని సిట్ ఆధారాలు సేకరించింది. గత ప్రభుత్వంలో ఈ ఒక్క కంపెనీకే రూ.6 వేల కోట్ల మేర లబ్ధి జరిగిందనేది సిట్ ఆరోపణ. ఈ కంపెనీకి మిథున్ రెడ్డికి నేరుగా సంబంధాలు ఉన్నాయని సిట్ వర్గాలు చెబుతుండటమే రాజకీయంగా చర్చనీయాం శమవు తోంది.మద్యం తయారు చేసేది.. ఏపీఎస్బీసీఎల్ తో కొనుగోలు చేయించేది రెండు మిథున్ రెడ్డి ఆరోపణలు ఉన్నా యంటున్నారు. అదేవిధంగా విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి సన్నిహితులతో ఓ బినామీ మద్యం సరఫరా కంపెనీ పెట్టించి భారీగా లబ్ధిపొందారని విజయసాయిరెడ్డిపై ఆరో పణలు చేస్తున్నారు. అదేవిధంగా రూ.100 కోట్లు అప్పు ఇప్పిం చానని విజయసాయిరెడ్డి చెప్పిన ఆదాన్ డిస్టలరీస్ 2019 డిసెంబరు 2న ఏర్పాటైంది. ఈ సంస్థకు సొంతంగా ఒక్క తయారీ యూనిట్ లేకపోయినా, రేకెత్తిస్తోంది.

# ఏఐ దెబ్బకు ఉద్యోగాలు ఖతం శాలరీ వ్యవస్థ ఇక కనుమరుగేనా



**హైదరాబాద్** :భారతదేశంలో కొన్నేళ్లుగా మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక వెన్నుదన్నుగా ఉన్న శాలరీ వ్యవస్థ క్రమంగా కనుమ రుగవుతోందనే భయంకరమైన వాస్తవాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త సౌరభ్ ముఖర్జియా ఇటీవల వెల్లడించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో ఆయన మాట్లాడుతూ.. "భారత్ ఇప్పుడు ఒక నూతన ఆర్థిక శకంలోకి అడుగుపెట్టబోతుంది. రాబోయే రోజుల్లో ఉద్యోగులు కేవలం జీతం కోసం కాకుండా వారికి లభించే ఇతర ప్రయోజనాల మేరకు మాత్రమే పని చేసే పరిస్థితి రావొచ్చు. కేవలం డిగ్రీలు, చదువు ఒక్కటే భవిష్యత్ కు భరోసా ఇవ్వలేవు. వందల మంది కలిసి చేసే పని ఇప్పుడు ఏఐ క్షణాల్లో పూర్తి చేస్తుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగ భద్రత అనేది ప్రశ్నార్థకంగా మారిపోతుంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సౌరభ్ ముఖర్జియా అభిప్రాయం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అసలు శాలరీ వ్యవస్థ అంతరించిపోవడానికి గల కారణాలేంటి.. నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం.టెక్నాలజీ రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది.ఇది మానవుల కంటే వేగంగా, అన్ని పనులను కచ్చితత్వంతో చేయగలదు. దీని వల్ల డేటా ఎంట్రీ, కస్టమర్ సపోర్ట్, అకౌంటింగ్ వంటి అనేక రంగాల్లో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. కంపెనీలు కూడా ఖర్చులను తగ్గించుకునేందుకు మీద ఎక్కువగా ఆధారపడుతున్నాయి.గిగ్ ఎకానమీ పెరుగుదల: గిగ్ ఎకానమీలో ఉద్యోగులు ఓ నిర్దిష్ట ప్రాజెక్ట్ కోసం స్వతంత్ర్యంగా పని చేస్తారు. వారికి నెలవారీ జీతం ఉండదు. ఫ్రీలాన్సింగ్, కాంట్రాక్ట్ బేస్డ్ ఉద్యోగాలు పెరుగుతుండడంతో నెలవారీ జీతం తీసుకునే వారి సంఖ్య తగ్గుతోంది.ఉద్యోగాల స్వభావంలో మార్పులు : ఇప్పుడు చాలా కంపెనీలు మల్టి టాలెంటెడ్ ఉద్యోగులను మాత్రమే కోరుకుంటున్నాయి. ఒకే రకమైన పని చేసే వందలాది మంది ఉద్యోగులకు బదులుగా.. తక్కువ సంఖ్యలో మల్టీ-టాస్కింగ్ చేయగల నిపుణులను నియమించుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.ప్రయోజనాల మీద దృష్టి : కొన్ని కంపెనీలు ఉద్యోగులను ఆకర్షించేందుకు జీతంతో పాటు ఇతర బెనిఫిట్స్(స్టాక్ ఆప్షన్స్, బోనస్‌లు, పనిలో సౌలభ్యం, ట్రైనింగ్ అవకాశాలు) అందించడానికి సిద్ధంగా ఉంటున్నాయి. ఉద్యోగులు కూడా కేవలం జీతం కాకుండా తమ కెరీర్ కోరుకుంటున్నారు.

# భార్య, అత్తగారి వేధింపుల కారణంగా యువకుడి ఆత్మహత్య



**ఉత్తరప్రదేశ్:**జీవితాంతం కలిసుంటుందని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ చేసుకున్న నాటి నుంచే అత్తింటి వారి వేధింపులు ఓ యువకుడిని బలితీసుకున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని ఇండస్ట్రీయల్ నగరం నోయిడాకు చెందిన 33 ఏళ్ల మోహిత్ యాదవ్ అనే ఒక యువ ఇంజనీర్, తాను పనిచేస్తున్న ఇటావాలోని ఒక హోటల్ గదిలో ఉరేసుకుని బలవర్మరణానికి పాల్పడ్డాడు. తన మరణానికి ముందు అతడు రికార్డు చేసిన ఒక హృదయ విదారక వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది. దానిలో తన భార్య, ఆమె కుటుంబ సభ్యులు తనను అత్యంత దారుణంగా మానసికంగా హింసించారని పేర్కొన్నారు.బతికుండగా తన బాధను అర్థం చేసుకునే వారు లేరని ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యాడు. ఏడేళ్ల పాటు సాగిన వారి ప్రేమ ప్రయాణం, రెండేళ్ల క్రితం వివాహ బంధంతో ముగిసింది. అయితే, యువకుడి భార్యకు ఉద్యోగం వచ్చిన తర్వాత వారి దాంపత్య జీవితంలో ఊహించని కల్లోలాలు స్టార్ట్ అయ్యాయి. ఆ ప్రేమబంధం చివరకు ఇలాంటి విషాదకర ముగింపు పలకడం దురదృష్టకరం.మోహిత్ తన చివరి వీడియోలో గుండెలు పిండేసే సంచలన నిజాలను బయటపెట్టాడు. తన భార్య గర్భవతిగా ఉన్నసమయంలో అత్తగారే దగ్గరుండి అబార్షన్ చేయించారని దిగ్భ్రాంతికి గురిచేశాడు. అంతేకాకుండా, పెళ్లి సమయంలో తాను ఒక్క రూపాయి కూడా కట్నం తీసుకోలేదన్నాడు. తన కుటుంబానికి చెందిన ఆస్తులన్నింటినీ వారి పేరు మీద బదిలీ చేయకపోతే వరకట్న వేధింపుల కింద కేసు పెడతామని భార్య, అత్తింటి వారు తనను నిత్యం మానసికంగా చిత్రహింసలకు గురి చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశఆడు.తన కన్న తల్లిదండ్రులను ఉద్దేశించి కన్నీటితో క్షమాపణలు కోరుతూ తాను చనిపోయిన తర్వాత కూడా తనకు న్యాయం జరుగదని భావిస్తే, తన చితాభస్మాన్ని ఏదైనా కాలువలో కలిపేయంటూ వేడుకున్నాడు. ఈ హృదయ విదారక వీడియోను చేసుకున్నాడు.

# ఊరంతా ఖాళీ.. ఎటు చూసినా నిర్మానుష్యం..



**పాకిస్తాన్ :**దాయాది దేశం పాకిస్తాన్ లో కరువు బీభత్సం సృష్టిస్తోంది. అక్కడి చారిత్రాత్మక దేరావర్ కోటకు కేవలం 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోట్నే వాలే గ్రామంపై ప్రకృతి విరుచు కుపడింది. ఒకప్పుడు మనుషుల సందడితో కళకళలాడిన ఈ గ్రామం ఇప్పుడు పూర్తిగా నిర్మానుష్యంగా మారిపోయింది. సరిగ్గా నెల రోజు క్రితం వరకు ఇక్కడ ఉన్న దాదాపు 100కుటుంబాలు నివసించేవి. కానీ నేడు ఈ ఊరంతా ఖాళీ అయిపోయింది.ఈ ఊరు నుంచి ప్రజలంతా బతుకు దెరువు కోసం వెళ్లిపోయారు. ఎందుకంటే ఈ గ్రామంలో ఒక్క చుక్క నీరు కూడా లేదు. వంద ఏళ్ల నాటి అత్యంత తీవ్రమైన నీటి సంక్షోభం మళ్లీ ఇప్పుడు ఏర్పడింది. ఇక్కడ ఎడారి వంటి పరిస్థితులు ఏర్పాడ్డాయి. దక్షిణ పంజాబ్‌లోని చోలిస్తాన్ ఎడారి 26 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అనేక ప్రాంతాలు సగటు కంటే తక్కువ వర్షపాతం కారణంగా తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. ఇక్కడి ప్రాంత ప్రజలు నీటి బొట్టుకోసం ఆరాటపడుతున్నారు.తరతరాలుగా దాదాపు 1900 సహజ వర్ష ఆధారిత జలాశయాలు.. వీటిలో టోబా, చెరువులు, కుంటలు ఉన్నాయి. సంచార కుటుంబాలకు, వారి పశువులకు ముఖ్యమైన జీవనాధారంగా నిలుస్తూ వచ్చాయి. ప్రతి టోబా చారిత్రాత్మకంగా 80 నుండి 100 కుటుంబాలకు నీటిని అందించేది. కానీ ఈ సంవత్సరం చాలా టోబాలు సాధారణం కంటే ఒకటి లేదా రెండు నెలల ముందే ఎండిపోయాయి. దీని కారణంగా ఇక్కడ నివసించే ప్రజలు ఇక్కడ ఉండడం కష్టమైపోయింది.ఈ ఏడాది సరిపడా వర్షాలు లేకపోవడం, ప్రభుత్వ నీటి సరఫరా పథకాలు విఫలం కావడం, వాటి నిర్వాహణ సరిగా లేకపోవడం వల్ల కుటుంబాలు పట్టణ కేంద్రాలకు లేదా దేరావర్ కోటకు వలస వెళ్లడం మొదలు పెట్టాయి. అక్కడ ఇప్పటికీ పరిమితంగానే ప్రభుత్వ నీటి సరఫరా కొనసాగుతోంది. కానీ దానిపై కూడా ప్రజలకు నమ్మకం లేదు. మారుతున్న పర్యావరణంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

# జనాల మధ్యలో దిగిన మంత్రుల హెలికాప్టర్



**నిజామాబాద్ :**తెలంగాణ మంత్రులకు పెను ప్రమాదం తప్పింది. భద్రతా అధికారుల వైఫల్యమే లేక పైలట్ నిర్లక్ష్యమో తెలీదుగానీ ఎక్కడో మైదానంలో దిగాల్సిన హెలికాప్టర్ నేరుగా జనాల మధ్యలో దిగింది. దీంతో హెలి కాప్టర్ లోని మంత్రులే కాదు ప్రజలు కూడా భయాందోళనకు గురయ్యారు. హెలికాప్టర్ ఎక్కడ మీదపడుతోందని భయపడిపోయిన ప్రజలు పరుగు తీసారు. ఈ ఘటనలో మంత్రులు, ప్రజలు సురక్షితంగా బైటపడ్డారు... కానీ కొందరు పోలీసులు మాత్రం స్వల్పంగా గాయాలపాలయ్యారు.
తెలంగాణ మంత్రులకు తప్పిన ప్రమాదం : తెలంగాణ ప్రభుత్వం నిజామాబాద్ లో 'రైతు మహోత్సవ' కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన రైతులు ఇందులో పాల్గొంటారు... ఏప్రిల్ 21 నుండి 23 వరకు ఈ వేడుకలు జరగనున్నాయి. వ్యవసాయాన్ని మరింత ఈజీ చేసేందుకు అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ అనుబంధ విభాగాల అధికారులు, విశ్వవిద్యాలయాల సిబ్బంది రైతులకు అవగాహన కల్పిస్తారు. ఈ రైతు మహోత్సవ కార్యక్రమం ప్రారంభం నేపథ్యంలో తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ విచ్చేసారు. ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ కు చేరుకున్న వీరు ముందుగా కలెక్టరేట్ కు వెళ్లాల్సి ఉంది... అక్కడే హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం ఏర్పాట్లు చేసారు. కానీ అధికారులు, పైలట్ మధ్య సమన్వయ లోపంతో హెలికాప్టర్ నేరుగా రైతు మహోత్సవ వేడుకలు జరిగే గిరిరాజ్ కళాశాల మైదానానికి చేరుకుంది. అక్కడే ల్యాండింగ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించాడు. అయితే ఈ హెలికాప్టర్ కిందకుదిగే సమయంలో వీచే భారీ గాలికి రైతు మహోత్సవం కార్యక్రమంలో గందరగోళం ఏర్పడింది. మైదానంలో భారీగా దుమ్ము రేగడంతో పాటు స్వాగత వేదిక కూలిపోయింది. ఏం జరుగుతుందో అర్థంకాక ఈ కార్యక్రమానికి వచ్చినవారు పరుగుతీసారు. అయితే వెంటనే అప్రమత్తమైన పోలీసులు మైదానంలోని ప్రజలకుగానీ, హెలికాప్టర్ లోని మంత్రులకు గానీ ఎలాంటి ప్రమాదం జరక్కుండా చూసారు. ఈ క్రమంలోనే కొందరు పోలీసులకు గాయాలయ్యాయి. ఈ హెలికాప్టర్ గాలికి రైతుల కోసం ఏర్పాటుచేసిన స్టాళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరక్కుండా అధికారులు జాగ్రత్త పడాలని... సమన్వయంతో పనిచేయాలని ఉన్నతాధికారులు సూచించారు. మంత్రులు కూడా ప్రమాదం నుండి సురక్షితంగా బైటపడి రైతు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మరో వైసీపీ కేసు కెలికిన ఏబీ వెంకటేశ్వరరావు




**అమరావతి:**ఏపీలో గతంలో టీడీపీ ప్రభుత్వంలో నిఘా విభాగాధిపతిగా పనిచేసి, అనంతరం వైసీపీ ప్రభుత్వానికి టార్గెట్ అయి రెండుసార్లు సస్పెండ్ అయిన ఐపీఎస్ ఏబీ వెంకటే శ్వరరావు అనంతరం క్లీన్ చిట్ తెచ్చుకు న్నారు. తాజాగా కూటమి ప్రభుత్వంలో కీలక పదవులు ఆశించిన ఆయనకు నిరాశ ఎదురుకావడంతో స్వయంగా రాజకీయా ల్లోకి ఎంట్రీ ఇచ్చి వైసీపీని టార్గెట్ చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇదే క్రమంలో గతంలో వైసీపీ హయాంలో తెరపైకి వచ్చిన కేసుల్ని ఒక్కొక్కటిగా టచ్ చేస్తున్నారు.ఇప్పటికే జగన్ కోడికత్తి కేసులో నిందితుడిగా ఉన్న బాధితుడు జనిపల్లి శ్రీనివాసరావు కుటుంబాన్ని కలిసి సాయం చేస్తానని హామీ ఇచ్చిన ఏబీ వెంకటేశ్వరరావు ఇవాళ కాకినాడ వెళ్లి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చేతిలో హత్యకు గురైన డ్రైవర్ వీధి సుబ్రమణ్యం కుటుంబాన్ని కలిశారు.

## తిరుమలకు కార్లలో వెళ్తున్నారా పోలీసుల కీలక సూచనలు



**తిరుమల:**తిరుమల శ్రీవారి దర్శనం కోసం ఎక్కడెక్కడనుంచో వచ్చే భక్తులకు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఇవాళ కీలక సూచనలు చేశారు. వేసవి దృష్ట్యా కార్లు దగ్ధమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. దీంతో వాహనాలు నడిపేవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ పలు సూచనలు చేశారు. వీటిని తిరుమలకు కార్లలో వచ్చే భక్తులు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు కోరుతున్నారు.ఇటీవల ఎండాకాలంలో తిరుమలకి వస్తున్న రెండు కార్లు దగ్ధం అయ్యాయని, అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు తెలిపారు. కానీ రెండు కార్లు పూర్తిగా దగ్ధం అయ్యాయన్నారు ఈ విధంగా కార్లు దగ్ధం అవడానికి కారణాలు ఏమిటి అని నిపుణులను సంప్రదిస్తే పలు కారణాలు చెప్పారని, కాబట్టి తమ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. తిరుమల ఘాట్ రోడ్డులో 500 కిలోమీటర్లపాటు ప్రయాణించిన తర్వాత కార్లు ఎక్కువ వేడెక్కడం లేదా మంటలు అంటుకోవడం, కొన్ని మెకానికల్ సమస్యలు, పర్యావరణ పరిస్థితులు, డ్రైవింగ్ శైలుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు.


# ఈ స్వీట్లను షుగర్ పేషెంట్లు కూడా తినచ్చు



**హైదరాబాద్ :**ప్రస్తుతం షుగర్ వ్యాధి చాలా సాధారణం అయిపోయింది. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక్కసారి షుగర్ వస్తే ఆహారం తీసుకునే విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మరీ ముఖ్యంగా చక్కెర ఉన్న పదార్థాలు అస్సలు తినకూడదు. కానీ షుగర్ కంట్రోల్లో ఉండే స్వీట్లు కూడా ఉన్నాయి. అవేంటో ఇప్పుడు చూద్దాం. బాదం సందేశ్, అంజీర్ బర్ఫీషుగర్ పేషెంట్లు మితంగా కొన్ని రకాల స్వీట్లు తినవచ్చు. వాటిలో బాదం సందేశ్, అంజీర్ బర్ఫీ ముందు వరుసలో ఉంటాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచవు.కొబ్బరి లడ్డూ కూడా తినవచ్చు. చక్కెరకు బదులు ఖర్జూరంతో లడ్డూ చేసుకోవడం మంచిది. ఇవి షుగర్ ని పెంచవు. కొబ్బరిలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను స్థిరంగా ఉంచుతుందని నిపుణులు చెబుతున్నారు.డార్క్ చాక్లెట్ తో చేసిన కొన్నిరకాల స్వీట్స్ మితంగా తినవచ్చు. వీటిలో చక్కెర తక్కువగా ఉంటుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్వయంఉపాధిపై ఆశలు..



**రాజన్న సిరిసిల్ల :**నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధిపై ఆశలు పెంచుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించే దిశగా దరఖాస్తులను స్వీకరించింది. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది. రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి మార్చి 17 నుంచి ఏప్రిల్ 14వరకు జిల్లాలో పోటీపడి దరఖాస్తులు చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోగా మరికొందరు మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి 23,477 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఎస్సీ కార్పొరేషన్‌కు 5,946, ఎస్టీ కార్పొరేషన్‌కు 1,264, బీసీ కార్పొరేషన్‌కు 14,807, మైనార్టీ కార్పొరేషన్‌కు 815, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌కు 13 దరఖాస్తులు, ఈబీసీ దరఖాస్తులు 632 వచ్చాయి. దరఖాస్తులను మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో పరిశీలిస్తున్నారు.జిల్లాలో కలెక్టర్ నేతృత్వంలో ఎంపిక కమిటీలు ఈనెల 29 వరకు రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తుదారుల్లో అర్హులు ఎవరో తేల్చనున్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి జూన్ 2న లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. కలెక్టర్ చైర్మన్‌గా ఉండే ఎంపిక కమిటీలో ఆయా శాఖల అధికారులు పనిచేస్తారు. ప్రభుత్వం జానాభా ప్రతిపాదికన కులాల వారీగా రాజీవ్ యువ వికాసానికి యూనిట్‌లను ప్రభుత్వం కేటాయించింది. ఈ యూనిట్‌లు ఎవరికి అందుతాయనే ఆసక్తి కూడా నెలకొంది.

## భర్తపై విరక్తితో భార్య చేసింది చూస్తే షాక్ అవ్వాల్సిందే

**హైదరాబాద్, ఏప్రిల్ 21:** ఈ మధ్యకాలంలో భార్యల చేతుల్లో హతమవుతున్న భర్తల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఒకప్పుడు భార్యలను హింసించడం, మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకుని అడ్డుగా ఉందని భార్యను తొలగించడం వంటి దారుణలు ఎన్నో విన్నాం.. చూశాం. కానీ ఇప్పుడు అంతా రివర్స్ అయిపోయింది. భార్యలే భర్తలపై విరుచుకుపడుతున్నారు. తమ ప్రేమయణానికి అడ్డుగా వస్తున్నారని భర్తలను నిర్ధాక్షణ్యంగా వదలించుకుంటున్నారు. అంతవరకు సాఫీగా సాగుతున్న సంసారంలోకి మరొకరి ఎంట్రీతో కుదేలవుతున్న పరిస్థితి. వివాహేతర సంబంధాలు పెట్టుకుని, ప్రియుడి కోసం కట్టుకున్న భర్తను కడతేర్చడానికి సిద్ధమైపోతున్నారు వివాహి తలు. ఇటీవల కాలంలో ఇలాంటి దారుణాలను ఎన్నో చూశాం. ఓ చోట ప్రియుడి కోసం ఓ మహిళ భర్తను చంపి డ్రమ్ముల్లో వేసి సిమెంట్‌తో పూడ్చిపెడితే.. మరోచోట ప్రియుడితో కలిసి భర్తను చంపి




కిరాతకానికి పాల్పడిందో వివాహిత. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే మహిళ గురించి తెలిస్తే మాత్రం వణికిపోవాల్సిందే. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఆమె వదిలించుకున్న తీరు చూస్తే ఒళ్లుజలదరించకుండా ఉండదు మరి. ఈ ఘటన భాగ్యనగరం నడిబొడ్డున చోటు చేసుకుంది. ఇంతకీ అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను ఎంతో జాగ్రత్తగా చూసుకోవల్సిన భార్య ఏం చేసిందో ఇప్పుడు చూద్దాం.అసలేం జరిగిందంటే..కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో కట్టుకున్న భర్తను భార్య అతికిరాతంగా హత్య చేసింది. కేపీహెచ్‌బీలోని మిత్ర హిల్స్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కవిత, ఆమె భర్త సాయిలు వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. అయితే భర్త సాయిలు 15 సంవత్సరాలు భయంకరమైన హెచ్‌ఐవీ వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగా 15 సంవత్సరాలుగా భార్యాభర్తలు విడివిడిగానే ఉంటున్నారు. అయితే కొంతకాలం క్రితమే పెద్దలు పంచాయతీ పెట్టి వీరిద్దరినీ కలిపారు. దీంతో పనిచేసుకునేందుకు స్వగ్రామమైన సంగారెడ్డి నుంచి హైదరాబాద్‌కు వచ్చారు దంపతులు. కూకట్‌పల్లిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనికి కుదిరారు. అయితే నగరానికి వచ్చినప్పటి నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలుస్తోంది. తాగుబోతు అయిన సాయిలు తరుచూ భార్యను కొడుతూ చిత్ర హింసలకు గురుచేస్తూ ఉండేవాడు. దీంతో విరక్తి చెందిన భార్య కవిత.. భర్తను ఎలాగైన హత్య చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం చెల్లెలు, ఆమె భర్త సాయాన్ని తీసుకుంది.

## కుమార్తె అలా చేయడం వల్లే.. హత్యకు గురైన మాజీ డీజీపీ



**బెంగళూరు:**అనుమానాస్పద రీతిలో దారుణ హత్యకు గురైన మాజీ డీజీపీ ఓం ప్రకాష్ (68) కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 1981 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి నిన్న బెంగళూరులోని తన ఇంట్లో శవమై కనిపించారు. ఆస్తి తగాదాల కారణంగా భార్య పల్లవి చేతిలో హతమైన సంగతి కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆస్తి విషయమై భార్య పల్లవి భర్తతో తీవ్రంగా గొడవపడింది. ఈ క్రమంలో అతడి ముఖంపై కారం పొడి చల్లి, కట్టేసి, ఆపై కత్తితో పొడిచి చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. వాగ్వాదం జరిగిన సమయంలో ఒక గాజు సీసాతో కూడా దాడి చేసినట్లు సమాచారం.హత్య తర్వాత మాజీ డీజీపీ భార్య పల్లవి మరొక పోలీసు భార్యకు ఫోన్ చేసింది. తానే ఈ హత్య చేసినట్లు చెప్పింది. ఆ మహిళ తన భర్తకు విషయం చెప్పగా అతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని భార్య పల్లవిని, కుమార్తెను అదుపులోకి తీసుకున్నారు. తల్లీకూతుళ్లను దాదాపు 12 గంటలుగా విచారించిన పోలీసులకు దిగ్భ్రాంతికరమైన నిజాలు తెలిశాయి.మాజీ పోలీస్ చీఫ్ ఓం ప్రకాష్ శరీరంపై కడుపు, ఛాతీపై అనేక కత్తిపోట్లు ఉన్నాయి. దాడిలో రెండు కత్తులను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఓం ప్రకాష్ పల్లవి బంధువుకు బదిలీ చేసిన ఆస్తి విషయంలో గొడవ జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాటలతో మొదలైన వాగ్వాదం చేతల్లోకి, ఆపై హత్యకు దారితీసిందని సమాచారం. ఓం ప్రకాష్ కొడుకు ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆయన కుమార్తె పాత్రపై ఆరా తీస్తున్నారు.

## ఇస్రో ఖాతాలో మరో ఘనత స్పేడెక్స్ రెండో డాకింగ్ ప్రక్రియ సక్సెస్



**హైదరాబాద్ :**భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో మరో కీలక ముందడుగు పడింది. తొలి ప్రయోగంలో అంతరిక్షంలోనే ఉపగ్రహాలను అనుసం ధానం చేసిన శాస్త్రవేత్తలు.. రెండో డాకింగ్ ప్రక్రియను కూడా సక్సెస్‌ఫుల్ గా పూర్తి చేశారు. ఈ విషయాన్ని ఇస్రో అధికా రికంగా ప్రకటించింది. "ఉపగ్రహాల రెండవ డాకింగ్ విజయవంతంగా పూర్తయిందని తెలియజే యడానికి సంతోషంగా ఉంది" అని పేర్కొంటూ కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ వేదికగా ఇలా ట్వీట్ చేశారు."స్పేస్-బేస్డ్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ మిషన్‌ను 60 ద్వారా డిసెంబర్ 30, 2024న ప్రయోగించాం. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో శాస్త్రవేత్తలు జనవరి 16, 2025న అంతరిక్షంలో తొలిసారి ఉపగ్రహాలను విజయవంతంగా డాక్ చేసి సృష్టించారు. అనంతరం మార్చి 13, 2025న ఉదయం 9:20 గంటలకు అన్‌డాక్ చేశాం" అని ఎక్స్ పోస్ట్ ద్వారా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ మిషన్ కింద రాబోయే రెండు వారాల్లో మరిన్ని ప్రయోగాలు జరగనున్నట్లు వెల్లడించారు.మార్చి 13న, ఇస్రో తన మిషన్ లో భాగంగా స్పేస్ డీ-డాకింగ్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. మన దేశం సొంతంగా అంతరిక్ష నౌకలు డాక్ చేయడానికి వీలు కల్పించే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగు. భూమి నుంచి నావిగేషన్ చేయాల్సిన అవసరం లేకుండా ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది. చంద్రయాన్-4, 2035 కల్లా అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ నిర్మాణం, మానవ సహిత అంతరిక్ష మిషన్లు వంటి

# ఇండియా టు అమెరికా ఈ టైంలో విమాన చార్జీలు వెరీ చీప్

**హైదరాబాద్ :**ఈ వేసవిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రయాణం చేయాలనుకుంటున్న భారతీయులకు ఒక గొప్ప శుభవార్త. గత కొన్ని వేసవులతో పోలిస్తే.., ఈ సంవత్సరం విమాన ఛార్జీలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఇది విద్యార్థులు, పర్యాటకులు, కుటుంబ సభ్యులను కలవడానికి వెళ్లే వారికి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థల వ్యూహాలలో వస్తున్న మార్పులు, మెరుగైన కనెక్టివిటీ, పెరిగిన సీట్ల లభ్యత వంటి పలు కారణాలు ఈ తగ్గింపునకు దోహదపడ్డాయి.ప్రయాణికులను ఆశ్చర్యపరుస్తూ ముంబై నుండి అమెరికాకు వన్-వే విమాన టికెట్ ధర మొట్టమొదటిసారిగా కేవలం 37,000 స్థాయికి తగ్గింది. అదే సమయంలో రిటర్న్ (వెళ్లి రావడానికి) ఛార్జీలు 76,000 నుండి ప్రారంభమవుతున్నాయి. దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ , ముంబై నుండి శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ వంటి అమెరికాలోని ముఖ్య గమ్యస్థానాలకు సగటు విమాన ఛార్జీలు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయి. జనవరి-ఫిబ్రవరి 2025లో చేసిన బుకింగ్‌ల ఆధారంగా, ఈ మార్గాల్లో సగటు ఛార్జీ గత ఏడాది 1.20-1.25 లక్షలు ఉండగా, ప్రస్తుతం అది 1.15 లక్షలకు తగ్గింది. బోస్టన్, ఒర్లాండో, మిచిగాన్ వంటి నగరాలకు కూడా ఛార్జీలు 1.40-1.45 లక్షల నుండి ?1.35 లక్షలకు పడిపోయాయి.- తగ్గుదలకు కారణాలు:విమానయాన రంగ నిపుణులు ఈ ధరల తగ్గుదలకు అనేక కారణాలను విశ్లేషిస్తున్నారు. విమానయాన సంస్థలు తమ ధరల నిర్ణయ



పద్ధతులను, విమాన మార్గాలను (రూటింగ్) సవరించుకున్నాయి. ముఖ్యంగా మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని విమానాశ్రయాల ద్వారా మెరుగైన అనుసంధాన విమానాలు (కనెక్టింగ్ ఫ్లైట్స్) అందుబాటులోకి వచ్చాయి. గతంతో పోలిస్తే విమానాలలో ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య పెరిగింది. విమానయాన సంస్థలు తమ విమాన మార్గాలను మరింత సమర్థవంతంగా మార్చుకున్నాయి.-పరిశ్రమ నిపుణుల స్పందనథామస్ కుక్ (ఇండియా) , ట్రావెల్ గ్లోబల్ బిజినెస్ ట్రావెల్ ప్రెసిడెంట్ గ్రూప్ హెడ్, ఇందివర్ రస్తోగి ఈ మేరకు తగ్గుదలకు కారణాలు చెప్పారు. "వేసవి కాలం భారతీయ కుటుంబాలకు ప్రధాన సెలవుల సమయం. ఈ సంవత్సరం, ఏప్రిల్ నుండి జూన్ మధ్య కాలంలో ఢిల్లీ , ముంబై నుండి ప్రధాన అమెరికా నగరాలకు విమాన ఛార్జీలలో 5 నుండి 8 శాతం తగ్గుదలను మేము గమనించాము," అని ఆయన తెలిపారు.-తక్కువ ధరలకు టిక్కెట్లు పొందడం ఎలాప్రయాణ తేదీల విషయంలో ఫ్లెక్సిబుల్‌గా ఉండేవారు. ముఖ్యంగా మిడిల్ ఈస్టర్న్ హబ్‌ల ద్వారా ప్రయాణించే విమానాలను ఎంచుకునేవారు ఇప్పటికీ ?1 లక్ష లోపు రిటర్న్ ఛార్జీలలను పొందే అవకశం ఉంది.. నాలుగు గంటల కంటే తక్కువ లేఓవర్ (విమానం మారడానికి పట్టే సమయం) తో సౌకర్యవంతమైన కనెక్టింగ్ విమానాలు సుమారు ?85,000 ధరకే లభ్యమవుతున్నాయని తెలుస్తోంది.గతంలో భారత్-అమెరికా మధ్య పరిమిత సంఖ్యలో ప్రత్యక్ష విమానాలు ఉండటం, కొన్ని గగనతల ఆంక్షల కారణంగా ప్రయాణ సమయం ఎక్కువగా ఉండటం వలన ఛార్జీలు అధికంగా ఉండేవి. కోవిడ్ మహమ్మారి తర్వాత అంతర్జాతీయ విమాన సేవలు పునఃప్రారంభమైనప్పటికీ, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ కారణంగా విమానయాన సంస్థలు రష్యన్ గగనతలాన్ని తప్పించుకోవాల్సి వచ్చింది. దీనివల్ల ప్రయాణ మార్గాలు పొడవుగా మారి, ఛార్జీలు తగ్గలేదు. అయితే, ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడి, ఛార్జీలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తున్నాయి.భారత్-అమెరికా ప్రయాణ మార్కెట్‌లో ఎల్లప్పుడూ అధిక డిమాండ్ ఉంటుంది. ఈ వేసవిలో విమాన ఛార్జీలు తగ్గడం ప్రయాణికులకు, ముఖ్యంగా విద్య, పర్యాటకం, లేదా కుటుంబ సందర్శనల కోసం అమెరికా వెళ్లే వారికి ఎంతో అవసరమైన ఉపశమనం.

# పోప్ ఇక లేరు ఎలా చనిపోయరు ఆయన తర్వాత ఎవరు



**అమెరికా :**పోప్ ఫ్రాన్సిస్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సవ స్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సంబంధిత వ్యాధులు ఆయన ఆరోగ్యాన్ని క్షీణింపజేశాయి. ఈ అనారోగ్యం కారణంగానే ఆయన ఫిబ్రవరి 14 నుండి 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందారు. గత నెలలో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయినప్పటికీ, ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటపడలేదు. చివరికి ఈ సమస్యలతో పోరాడుతూ ఆయన మరణించారు.- చివరి క్షణాల వరకు సేవలో:ఆశ్చర్యకరంగా, పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో భక్తులకు సందేశం ఇచ్చారు. దాదాపు 35,000 మంది ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. "సోదర సోదరీమణులారా, హ్యాపీ ఈస్టర్..!" అని ఆయన స్వయంగా పలికారు. అయితే, ఆయన పూర్తి సందేశాన్ని ఆర్చ్ బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. ఈ సందేశంలో గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్ వంటి యుద్ధ సంక్షోభిత ప్రాంతాల్లో శాంతి నెలకొనాలని ఆయన ప్రార్థించారు. అనారోగ్యం పాలైన తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో ప్రజల మధ్యకు రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఆయన ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య ప్రయాణిస్తూ, చిన్నారులను ఆశీర్వదించారు. ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన భార్య ఉష పోప్‌ను కలిశారు. వారికి పోప్ చాక్లెట్ ఈస్టర్ ఎగ్స్‌ను బహూకరించారు.-ఫ్రాన్సిస్ నేపథ్యం:పోప్ ఫ్రాన్సిస్ 1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా ఖండం నుండి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి. 2013లో పోప్ బెనెడిక్ట్ రాజీనామా తర్వాత ఈ బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలతో ఆయనకున్న అనుబంధం కారణంగా "ప్రజల పోప్"గా పేరుగాంచారు. తరచూ సామాజిక అంశాలపై స్పందిస్తూ, తన అభిప్రాయాలను వెల్లడించేవారు. 2016లో రోమ్ వెలుపల, ఇతర మతాలకు చెందిన శరణార్థుల పాదాలను కడిగి, తన వినయానికి, సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచారు.పోప్ ఫ్రాన్సిస్ మరణంతో కేథలిక్ చర్చికి కొత్త అధిపతిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ ప్రక్రియను "కాన్‌క్లేవ్" అంటారు. ఈ ప్రక్రియలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న 80 ఏళ్లలోపు వయసు గల కార్డినల్స్ (చర్చిలో ఉన్నత స్థాయి మత గురువులు) అందరూ వాటికన్‌లోని సిస్టీన్ చాపెల్‌లో సమావేశమవుతారు.- పోప్ ఎన్నిక విధానం:బయటి ప్రపంచంతో సంబంధాలు లేకుండా వీరంతా రహస్య ఓటింగ్ ద్వారా కొత్త పోప్‌ను ఎన్నుకుంటారు. మూడింట రెండొంతుల మెజారిటీ వచ్చే వరకు ఓటింగ్ జరుగుతూనే ఉంటుంది. కొత్త పోప్ ఎన్నిక పూర్తయిన తర్వాత, సిస్టీన్ చాపెల్ పొగ గొట్టం నుండి తెల్లటి పొగను విడుదల చేస్తారు. ఒకవేళ ఎన్నిక పూర్తి కాకపోతే నల్లటి పొగ వస్తుంది. తెల్లటి పొగ వచ్చిన తర్వాత, సెయింట్ పీటర్స్ బాల్కనీ నుండి కొత్త పోప్ పేరును అని ప్రకటిస్తారు.ప్రస్తుతానికి, పోప్ ఫ్రాన్సిస్ తర్వాత ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనే దానిపై స్పష్టత లేదు. కాన్‌క్లేవ్ సమావేశమై, కొత్త పోప్‌ను ఎన్నుకునే వరకు వేచి చూడాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు లేదా వారాలు.

# లిక్కర్ స్కాం ఈ ముగ్గురికే పరిమితమా


### సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి..

**అమరావతి:**ఏపీ లిక్కర్ స్కాం.. ఇప్పుడు ఏ ఇద్దరు రాజకీయ నాయకులు కలిసినా దీనికోసమే చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తోంది. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే సీఐడీతో విచారణ జరిపించిన ప్రభుత్వం అనంతరం దర్యాప్తు బాధ్యతలను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు అప్పగించింది. అయితే గత ప్రభుత్వంలో కీలక నేతలకు ఈ స్కాంతో సంబంధం ఉందని టీడీపీ ఆరోపణలు చేసినా, ప్రస్తుతం వైసీపీలోని ముగ్గురు నేతలు చుట్టూనే విచారణ సాగుతోంది. దీంతో మద్యం స్కాంలో ఆ ముగ్గురి పాత్ర? ఏంటన్న చర్చ మరింత ఆసక్తి రేపుతోంది.ఒకప్పుడు వైసీపీలో చక్రం తిప్పిన మాజీ ఎంపీ వి.విజయసాయిరెడ్డి, ప్రస్తుత రాజంపేట ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ కు అత్యంత సన్నిహితుడు పి.మిథున్ రెడ్డి, మాజీ సీఎం జగన్ దూరపు బంధవు రాజ్ కసిరెడ్డిపై లిక్కర్ స్కాం ఆరోపణలు చేస్తోంది ప్రభుత్వం. ఈ కేసుతో తనకు



సంబంధం లేదని సాక్షిగా మాత్రమే తనను విచారణకు రమ్మన్నారని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెబుతున్నారు. అంతేకాకుండా ఈ స్కాంతో నేరుగా లింకు ఉందని వైసీపీ నేత రాజ్ కసిరెడ్డి పేరును ఆయన బహిరంగంగా ప్రకటించారు. ఇదే సమయంలో మిథున్ రెడ్డి పాత్రపై తనకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు విజయసాయిరెడ్డి.మరోవైపు ఈ కేసులో విచారణకు రమ్మంటూ నాలుగు నోటీసులు ఇచ్చినా మాజీ ఐటీ సలహాదారు రాజ్ కసిరెడ్డి మాత్రం ఉలకుపలుకు లేకుండా తిరుగుతున్నారు. అదేసమయంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి సుప్రీంకోర్టు రక్షణతో విచారణను ఎదుర్కొన్నారు. ఐతే ఈ కేసులో ఈ ముగ్గురినే ఎందుకు ప్రశ్నిస్తున్నారనేది సస్పెన్స్ గా మారింది. పార్లమెంటు సభ్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఏంటి? లిక్కర్ పాలసీ చేయాల్సింది సంబంధిత మంత్రి, అధికారులు, ముఖ్యమంత్రి కదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఆరోపణలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి సైతం ఇవే ప్రశ్నలు లేవనెత్తుతున్నారని చెబుతున్నారు. కానీ, అప్పట్లో ఎంపీగా పనిచేసిన విజయసాయిరెడ్డి మాత్రం తన ఇంట్లో లిక్కర్ పాలసీ మీటింగు రెండు సార్లు నిర్వహించారని, దానికి మిథున్ రెడ్డి వచ్చారని చెప్పడంతో ఆయన ఇరుక్కున్నట్లు ప్రచారం జరుగుతోంది. విజయసాయిరెడ్డి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు ఎలా పరిగణిస్తారనేది ఆసక్తి రేపుతోంది. మిథున్ రెడ్డి, రాజ్ కసిరెడ్డి కలిసి లిక్కర్ వ్యాపారం చేశారని, అందుకు తాను రూ.100 కోట్లు అప్పుగా ఇప్పించానని కూడా సాయిరెడ్డి చెప్పడంతో ఆ ఇద్దరూ అంటున్నారు.

# ఇది విమానమా వింత లోకమా..ఆకాశంలోనూ రాజభోగమే



**సౌదీ అరేబియా:**సౌదీ అరేబియా వాసుల గురించి ప్రత్యేకంగా చేప్పేదేముంది.. లగ్జరీ జీవితానికి పెట్టి పుట్టినోళ్లు వాళ్లంతా. ఖరీదైన కార్లు, పెద్ద పెద్ద షిప్పులు అంటే వాళ్లకు అమితమైన ఇష్టం. ఇప్పుడు వాళ్ల ఎయిర్ లైన్స్ అయిన రియాద్ ఎయిర్ కూడా ఓ అదిరిపోయే లగ్జరీ విమానాన్ని తీసుకొచ్చింది ఈ విమానం లోపల డిజైన్ చూస్తే ఎవ్వరైనా ఫిదా అయిపోవాల్సిందంతే. బోయింగ్ 787-9 అనే ఈ విమానానికి సంబంధించిన వీడియో ఎక్స్ (ట్విట్టర్)లో పెట్టగానే అందరూ "అబ్బా ఏమి ఉందిరా బాబూ" అంటూ నోరెళ్ల బెడుతున్నారు. అంతా మోడ్రన్ టెక్నాలజీతో పాటు లగ్జరీ హంగులతో విమానాన్ని నింపేశారు. ఈ ఏడాది ఆఖరుకల్లా మనం కూడా ఈ విమానంలో చక్కర్లు కొట్టొచ్చని సమాచారం. రియాద్ ఎయిర్‌లైన్స్‌కు ఇది ఓ పెద్ద మైలు రాయని నిపుణులు అంట్నున్నారు.రియాద్ ఎయిర్‌లైన్స్ వాళ్లు దీనిని మొదటి నుంచి డిజిటల్ ఎయిర్‌లైన్‌లా డిజైన్ చేశారు. ప్రయాణికులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా, టెక్నాలజీతో అన్నీ సెట్ చేశారు.. సౌకర్యాల్లో, కొత్తదనంలో, కంఫర్ట్‌లో కొత్త రూల్స్ తీసుకొస్తున్నారు. రియాద్ ఎయిర్‌లైన్ వాళ్లు తమను తాము ప్రపంచంలోనే మొట్టమొదటి రియల్ డిజిటల్ ఎయిర్‌లైన్‌గా చెప్పుకుంటున్నారు.ఈ కొత్త విమానం లోపలంతా సౌదీ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉంటుంది. అక్కడి కళలు, డిజైన్లు, స్మార్ట్ టెక్నాలజీ అన్నీ కలిపి ఒక అద్భుతంలా తయారు చేశారు. ఎకానమీ క్లాస్ నుంచి బిజినెస్ క్లాస్ వరకు ఎవ్వరూ ప్రయాణం చేసినా ఒకే లాంటి క్వాలిటీ, కంఫర్ట్ ఉండే విధంగా చూసుకున్నారు. విమానం లోపల అంతా చాలా సౌకర్యంగా, హాయిగా ఉంటుందటి టాక్.రియాద్ ఎయిర్ ఉంటుంది.

# వంశీ 68 డేస్ ఇప్పట్లో ఊరట దక్కదా

**గన్నవరం:**మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ ను హైకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 13న సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీ సుమారు 68 రోజులుగా జైలులోనే రిమాండు ఖైదీగా ఉన్నారు. తొలుత సత్యవర్ధన్ కిడ్నాపు కేసులో అరెస్టు అయిన వంశీపై వరుసగా వివిధ కేసులు నమోదు చేయడంతో ఆయన అనేక చిక్కుముళ్ల మధ్య చిక్కుకుపోయారంటున్నారు. దాదాపు ప్రతి కేసులోనూ కోర్టు రిమాండ్



విధిస్తుండటంతో వంశీ ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మరోసారి నిరాశే ఎదురైంది. గన్నవరంలో స్థలం ఆక్రమణ అభియోగాలు ఎదుర్కొంటున్న వంశీకి బెయిల్ ఇవ్వాల్సిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం వారం రోజులకు వాయిదా వేసింది. వంశీ బెయిల్ పిటిషన్ పై ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు న్యాయవాది గడువు కోరడంతో హైకోర్టు కేసు విచారణను వాయిదా వేసింది.గన్నవరం టీడీపీ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా గతంలో పనిచేసిన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేశారనే ఆరోపణతో వంశీని విషయం తెలిసిందే.

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

**సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం**
**ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి...**
**గ్రామాలను సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలి**
**మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను**
**కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**
**పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా**
**ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**

**నిర్మల్ జిల్లా :**పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ మొట్ట నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ డా. జానకి షర్మిల మాట్లాడుతూ.ప్రతీ గ్రామాన్ని పోలీసు అధికారులు, గ్రామ పోలీసు అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచి ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని అన్నారు.ఏ.ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను గ్రామాలను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు. రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు.యువత మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు పోలీస్ పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేలా పోలీస్ విధులు ఉండాలనీ, వచ్చిన పిర్యాదు పై చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని, ఆయా కేసులలో నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెరిగేలా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని ,







ట్రయాల్స్ సమయంలో ఉన్నతాధికారులు మానిటర్ చెయ్యాలని, అలాగే టెక్నాలజీ వినియోగం ను. రైటర్స్ , %జజుచీూ% , రిసెప్షన్, %జణూం% కు వర్టికల్ వారిగా నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఆర్గనైజ్డ్ క్రైమ్, ప్రాపర్టీ నేరాలు జరుగకుండ ముందస్తు సమాచారం తోనే నియంత్రించాలని, రాత్రి గస్తీ ను మరింత పెంచాలని అవసరమైతే పట్టణాలలో సైక్లింగ్ చేస్తూ గస్తీ నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు జరిగే హాట్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాల్లో తగిన మార్పులు చేర్పులు చేపట్టాలని, ప్రతీ ఫ్యాటల్ రోడ్డు ప్రమాదంను %ూనూ% స్వయంగా సమీక్షించాలని అన్నారు, రోజూ ఎక్కువ మొత్తంలో తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు నమోదు చెయ్యాలని అన్నారు. జాతీయ రహదారి జంక్షన్స్ దగ్గర, జిల్లా లోని ప్రతి గ్రామం, మున్సిపాలిటీ వార్డు లలో సీసీ కెమెరాలు ఉండేలా చూడాలని, ఏర్పాటు చేసిన చోట పని చెయ్యని కెమెరాలను పునరుద్ధరించడం లేదు మార్పు చెయ్యడం చెయ్యాలని అన్నారు. అన్ని కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానించి పర్యవేక్షించాలని అన్నారు. అధికారులు తమ పరిధిలో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలి అని, నిత్యం ఫీల్డ్ లో ఉండాలనీ, హత్య కేసులో నిందితులుగా ఉన్న వారి పై రౌడీ షీట్స్ ఓపెన్ చెయ్యాలని అన్నారు. సోషల్ మీడియాలో ఎల్లపుడూ నిఘా ఉంచాలని, గ్రామాలలో వాట్సాప్ గ్రూపులల్ సైతం నిఘా ఉంచాలని అన్నారు. మహిళలపై జరిగే నేరాలు, వేధింపులపై అలసత్వం వద్దని, అట్టి ఫిర్యాదుల పై వెంటనే స్పందించాలని సూచించారు.తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ లకు బానిసలుగా మరి, అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారని, అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్/ గేమ్స్ కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ లకు పాల్పడినా, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడినా, ప్రోత్సాహించిన చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్పీ తెలియజేసారు. ప్రజలకు %ుఎవతీ ుతీఅవ టతీఖఐం% ల మీద అవగాహన కల్పించి వాటి బారిన పడకుండా చూడాలని తెలియ జేశారు.ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతి రోజు విజిబుల్ పోలీసింగ్ చేయాలి. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించేలా అవగాహన కల్పించాలి. ట్రాఫిక్ నియంత్రణ పై మరియు రోడ్డు ప్రమాదాలపై మరియు రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఇందులో భాగంగానే ఇటీవల ట్రాఫిక్ నియత్రాణ సామాగ్రిని అన్ని పోలీస్ స్టేషన్లు కు సరఫరా చేయటం జరిగింది. వాటిని సమర్థవంతంగా వినియోగించాలి.రాత్రి వేళల్లో హోటళ్లలో , దాబాల్లో మద్యం సేవించి వాహనాలు నడపటం వాళ్ళ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని గ్రహించి, ఇందులో భాగంగానే మంగళ వారం రోజు రాత్రి దాబా లాపై ఆకస్మిక తనిఖి నిర్వహించటం జరిగింది.చేపట్టిన ప్రతి ప్రోగ్రాం అనగా పోలీస్ అక్క, నారి శక్తి, ప్రజావాణి కార్యక్రమాలను పోలీస్ స్టేషన్ పరిధిలో సీనియర్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేసారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి, ఏ.ఎస్పీ లు అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్లు అజయ్, నైలు, గోపినాథ్, గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ఐ రామ్ నిరంజన్ రావ్, రమేష్,, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ లు, ప్రొబషనరీ ఎస్ఐ లు, డీసీఆర్బి , ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో గ్రంథాలయం మంజూరు చేయండి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డికి ఎమ్మెల్యేతో కలిసి**
**వినతి పత్రం అందజేసిన నందిగామ మండల నాయకులు**



**షాద్ నగర్ ఏప్రిల్21:**మండల కేంద్రమైన నందిగామలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కి సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి స్థానిక మండల నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా నందిగామలో గ్రంథాలయ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, చించేటి కృష్ణ గౌడ్, తడకల జంగయ్య స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**,షాద్ నగర్ ఏప్రిల్21:**విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము అని షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఈ రోజు కొందుర్గ్ మండల కేంద్రంలో 1.20 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించే శాఖా గ్రంథాలయం భవన కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిత్యం గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరిగే అన్ని రకాలు విశేషాలు అవగతమవుతాయన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమమేందుకు గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..జిల్లాలో అన్ని పెద్ద గ్రామాల్లో గ్రంథాలయాలు మంజూరు చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులను చైతన్యం చేయవలసిన బాధ్యత అందరి మీద ఉన్నది

**డాక్టర్ చదలవాడ హరి బాబు కన్స్యూమర్ కాన్ఫెడేషన్ ఆఫ్ ఇండియా సీనియర్ ఉపాధ్యక్షులు**

**షాద్ నగర్ ఏప్రిల్21:**షాద్ నగర్ సోమవారం నాడు అగ్మార్క్ డిపార్ట్మెంట్ మరియు సిసిఐ తెలంగాణ స్టేట్ కార్యవర్గం సంయుక్తంగా నిర్వహించిన కల్తీలు- ఎలా కనుగొనాలి అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సుకు కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ.., కలియుగం అనే కన్నా కల్తీయుగమనాలి అన్నారు. ఎందుకంటే పిల్లలు తాగే పాలదగ్గర్నుంచి, టీ పొడి ,కారంపొడి ,పసుపు పొడి వెల్లుల్లి,అల్లం తోచేసిన పేస్టు మరియు ఫ్రిజ్లలో కుళ్ళిన మటన్ ,చికెన్ల తోటి రుచికరముగా బిర్యానీలు చేసి వండి వడ్డిస్తున్న హోటల్స్, బార్ అండ్ రెస్టారెంట్ వారు ..బాగా కాగిన నూనెలో బజ్జీలు పునుగులు చేస్తున్న వ్యాపారస్తులు వారి చేసిన ఆహారం తిని అనారోగ్యంతో ఆసుపత్రుల్లో పాలవుతున్న వినియోగదారులును రక్షించవలసిన బాధ్యత ప్రతి వినియోగదారుల సంఘాల నాయకుల పై ఉన్నదని హరిబాబు అన్నారు. ఈ సభకు సిసిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి అధ్యక్షత వహించారు. హరిబాబు ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. అసత్య ప్రకటనలలో కనిపిస్తున్న సిని స్టార్స్ బ్రాండ్ అంబాసిడర్లు కూడా 2019 వినియోగదారుల చట్ట ప్రకారము ఐదు సంవత్సరముల కఠిన కారాగార శిక్ష మరియు ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా కమిషన్ వారువిధించవచ్చని చట్టంలో పొందుపరచడం జరిగినదనీ మరియు బంగారంలో కేడియం బదులు ఇరీడియం అనే కెమికల్ పౌడర్ కలపటం వలన వాటితో తయారుచేసిన ఆభరణాలు ధరించిన మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ వస్తుందని భీమిరెడ్డిఅన్నారు. సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ప్రసంగిస్తూ.. మనం ఉపయోగిస్తున్న వాటర్ క్యాన్ లోని వాటర్ మరియు బ్రాండెడ్ వాటర్ బాటిల్స్ లో మినరల్స్ లేవని వ్యక్తి బజార్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్వో వాటర్ ప్లాంట్స్ అన్నీ కూడా మనము యనలసిస్, వాటర్ కెమికల్ ఎనాలిసిస్ కు పంపిస్తే ల్యాబ్ వారు అన్ సేఫ్ అని రిపోర్ట్ ఇస్తున్నారు కనుక అలాంటి వాటర్ గనుక తగిన వారు ఆర్త్రైడ్స్అనే కీళ్ల నొప్పులకు మరియు ఊబకాయం వస్తుందని




మున్సిపల్ అధికారులు సప్లై చేయుచున్న వాటర్ ను కాచి వడబోసుకొని త్రాగటం మంచిదని వెంకన్న బాబు అన్నారు సీసీఐ జనరల్ సెక్రటరీ సుప్రభ ప్రసంగిస్తూ సాయంత్రం పూట మనం తినే పానీపూరీలు లో వాడుతున్న వాటర్ మంచిది కాదని ఆ వాటర్ లో ఈకోలియా బ్యాక్టీరియా ఉంటుందని వాటిని తిన్నా వారు మరణించడం జరుగుతుంది అనికొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల పానీపూరీలు బ్యాన్ చేయడం జరిగినది అన్నారు కార్యక్రమంలో సీసీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ప్రవీణ ప్రసంగిస్తూ సిటీ నుండి గల్లీ వరకు కర్రీ పాయింట్ వారు వాడే టేస్టెడ్ సాల్ట్ ను అధిక మొత్తంలో వాడుతున్నందున ఆ వంట లు తిన్నా వినియోగదారులు కు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉన్నదని నిపుణులు చెప్తున్నారు అన్నారు ఆగమార్క్ డిపార్ట్మెంట్ చీఫ్ కమిస్టు శ్రీమతి సుభాషిని మరియు జూనియర్ కెమిస్ట్ కుసుమ కుమారి నెయ్యి, పాలు ,తేనె పదార్థాల్లో కల్తి ఎలా కనుగొనవచ్చు చూపించారు అలానే రంగు కలిపిన భటానీలు మిరియాల లోబొప్పాయి గింజలు కలిపిన వి పసుపు, కారం పొడిలలో వ్యాపారస్తులు ఎలా కల్తీ చేస్తున్నారు చిన్నచిన్న ప్రయోగాల ద్వారా చూపించడం జరిగినది ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్,సువర్ణ ,మాధురి గోపాల నారాయణ ,సత్యనారాయణ రెడ్డి, మల్లికార్జున్ నాయక్ వివిధ అంశములమీద మాట్లాడినారు

## భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

**అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**
**రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని**




**నిర్మల్ జిల్లా :**కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో కలెక్టర్ అభిలాష్ అభినవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీక రించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు.ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎం పి డి ఓ అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక వికాసానికి దోహదం
## తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు :**క్రీడలు మనో వికాసానికి దోహదం చేసి శారీరక దృఢత్వానికి తోడ్పడుతాయని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా కీ.శే అనుమాండ్ల మాధవ రెడ్డి జ్ఞాపకార్థం వారి మనవడైన అనుమాండ్ల తిరుపతి రెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఆహ్వానిత వాలీబాల్ క్రీడోత్సవాల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహాన్ని పెంపొందిస్తాయని, శారీరక మనో వికాసాన్ని కలిగిస్తాయని, విద్యార్థులందరూ కూడా క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రీడలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు ప్రారంభించినట్లు తెలిపారు.ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల నగేష్ అధ్యక్షతన ముగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. తిరుపతి రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిని రఘునాథపల్లి, ద్వితీయ మేడారం తృతీయ కొత్తగూడ,చతుర్ధ బహుమతిని తాడ్వాయి క్రీడాకారులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సూరం ఉపేందర్ రెడ్డి,

కొండం జనార్దన్, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెల్ల లక్ష్మీనారాయణ,వాలీబాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్కాల ఆది రెడ్డి, నరెడ్ల శ్రీధర్,ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు దేవులపల్లి శంకర్, కారంపూడి సురేష్,రామచేంద్రం, నవీన్, సతీష్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమలమ్మ మరణం
# తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

**పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి.బాధిత**
**కుటుంబానికి తక్షణ సహాయం అందించిన ఝాన్సీ రెడ్డి**
**ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే ద్వారా ఎక్స్గ్రేషియా**
**ఇప్పిస్తానని బాధిత కుటుంబానికి హామీ**



**తొర్రూర్ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలమ్మ వరి ధాన్యం కొనుగోలు సెంటర్లో వారు పండించిన వడ్లు ఎండపోసి, పనిచేస్తూ ఉండగా ఎండ దెబ్బ తాకి తాను అక్కడికక్కడే కుప్పకూలిపోయి మరణించడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ పరిస్థితి తెలుసుకొని తీవ్ర దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. అదేవిధంగా తక్షణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దీంతోపాటు వెంటనే సంబంధిత రెవెన్యూ మరియు పోలీస్ అధికారులతో మాట్లాడడంతో పాటు మహబూబాద్ డిఎంహెచ్ఓ తో కూడా మాట్లాడి పోస్టుమార్టం వెంటనే చేపించి పంపించవలసిందిగా ఆజ్ఞాపించారు.అనంతరం మీడియా ముందు మాట్లాడుతూ అకస్మాత్తుగా చనిపోయిన వ్యక్తి పట్ల సంఘీభావం తెలుపుతూ తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ద్వారా సంబంధిత మంత్రుల ద్వారా చర్చించి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ రామచంద్రయ్య,చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కందాడి అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సీతారామ ప్రాజెక్టులు జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

**సిపిఐ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి .సక్రు**
**గార్ల మండలం తహసిల్దార్ లేకపోవడంతో సీనియర్ సహాయకులు కి వినతి పత్రం**
**ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ**



:-గార్ల :గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు 2016 ప్రతిపాదిత నమూనా డిపిఆర్ ను మార్చి ఇల్లందు మహబూబాబాద్ .డోర్నకల్ .పాలేరు నియోజకవర్గాల ప్రజలకు త్రాగు సాగునీరు అందించవలసి ఉండగా సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనైన్మెంట్ మార్చి ఇక్కడ చుక్క నీరు ఇవ్వకుండా పాలేరు ఖమ్మం వైరా .కల్లూరు .సత్తుపల్లి ప్రాంతాల కు నీళ్లను తరలించడం తిరీకరించడం రెండు పంటలకు అక్కడికి నీళ్లను తరలించుకోకపోవడం స్థానిక ఈ నియోజకవర్గ ప్రజలకు కచ్చితంగా మోసం చేయడమే ఈ కుట్రపూరిత చర్య వెనుక ఉన్నటువంటి మంత్రులు ఎమ్మెల్యేలు ఈ దుశ్చర్యపై ఏమాత్రం మాట్లాడకుండా నీటిని తరలించే కుట్ర పూర్తి చర్యలు భాగస్వాములై ఏమాత్రం పెదవి విప్పకుండా ఉండడం విచారకర గతప్రభుత్వం 2016లో7926. పాయింట్ 147 కోట్ల రూపాయలు తో డిజైన్ చేయగా నేటి ప్రభుత్వం 13 వేల 243.3 . 50 కోట్ల రూపాయలకు పెంచి స్థానిక పినపాక ఇల్లందు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు బడ్జెట్ను పెంచి కాంట్రాక్టర్ తో కుమ్ముక్కైపనికిమాలిన చర్యలకు దరిద్రం కావున ఇట్టి విషయాల పైసమగ్ర విచారణ చేపట్టి సీతారామ ప్రాజెక్టులు అలైన్మెంట్జరిగిన సమగ్ర మార్పులపై మరియు ఇక్కడి స్థానిక ప్రజల ప్రజలకు రైతులకు జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ తో పాటు ఆయా గ్రామాల రైతులు జాస్తి సత్యనారాయణ జాస్తి సాగర్ బాబు ఎస్ కే సలీం యాకూబ్ ఏఐకేఎంఎస్ మండల నాయకులు ఎం మానియా పీవైఎల్ జిల్లా నాయకులు సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువవికాసం దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్రాజీవ్ యువవికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు**



**నిర్మల్:-**పట్టణంలో సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, బ్యాంకర్లతో ఆయన రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మండల స్థాయిలో దరఖాస్తులను ఎంపీడీవోలు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పరిశీలించాలన్నారు. మొదటి ప్రాధాన్యతగా మహిళలు, వికలాంగులను, లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని సూచించారు. లబ్ధిదారులకు రుణం మంజూరు చేసే ముందు ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాలు తెరిపించాలన్నారు. ఒకే గ్రామంలో ఎక్కువమంది ఒకే రకమైన యూనిట్లు పెట్టే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. ఇదివల్ల వ్యాపారంలో పోటీ పెరిగి నష్టాలు వస్తాయన్నారు. సరైన లబ్ధిదారుల ఎంపికకు పారదర్శకత పాటించాలన్నారు. ఎంపికైన యూనిట్లకు సంబంధించిన గ్రౌండింగ్ పూర్తయిందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఏవైనా సందేహాలుంటే వెంటనే పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఇంచార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, డిడిఎం నాబార్డ్ వీరభద్రుడు, సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్, బాబుసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**నారాయణపేట జిల్లా:** కేంద్రంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు శ్రీ బి.ఆర్.అంబెద్కర్ గారి జయంతి ఉత్సవాలలో భాగంగా కోలార్ మాజీ ఎంపీ శ్రీ మునిస్వామి గారు, మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శ్రీ కొప్పు భాషా గారు పాల్గొన్న కార్యక్ర మానికి అధ్యక్షత వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ సత్య యాదవ్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ,భారత రత్న, న్యాయకోవిదుడు, భారతావని ముద్దు బిడ్డ శ్రీ %ణతీ%.బి.ఆర్.అంబెద్కర్ గారి అడుగు జాడల్లో నడుస్తూ, వారి ఆశయాలని కొనసాగించాలని ఈ సందర్భముగా మాట్లాడారు.మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం శ్రీ అంబెద్కర్ గారి ఆశయాలకు ప్రాధాన్య మిస్తూ వారి జీవితానికి సంబందించిన ప్రదేశాలను కోట్లాది రూపాయలను వెచ్చించి 1..జన్మభూమి, 2,అంత్యక్రియలు జరిపిన భూమి,3.ఉన్నత విద్యను అభ్యసించిన ప్రదేశం 4.బౌద్ధ మతాన్ని స్వీకరించిన ప్రదేశం 5.అంబెద్కర్ గారు తుది శ్వాస విడిచిన ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి,వాటిని చారిత్రక మరియు సాంస్కృతిక కేంద్రాలుగా తీర్చిదిద్ది భారతీయ జనతా పార్టీ తన నిబద్ధతని చాటుకుందని కొనియాడారు.అదేవిదంగా మైనారిటీ వర్గాలకు చెందిన శ్రీ రాంనాథ్ కోవింద్ గారు,శ్రీమతి ద్రౌపది ముర్ము గారు,మరియు శ్రీ ఏపీజే అబ్దుల్ కలామ్ గార్లని భారత దేశ అత్యున్నత పదవి అయినటువంటి రాష్ట్రపతి పదవిలో కూర్చోబెట్టిన ఘనత బీజేపీదేనని బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడారు.

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మందికి 50,500/- వేల రూపాయల జరిమానా

**సిద్ధిపేట:**సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 22 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 22 మందికి ? 50,500/-వేల రూపాయల జరిమాన విధించారుఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కె. ప్రవీణ్ కుమార్ సిద్ధిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

# మహబూబాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాల హాస్టల్ వార్డెన్ అనితను సస్పెండ్ చేయాలి

**మరిపెడ గిరిజన గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి**
**గిరిజన సంక్షేమ శాఖలో ఉద్యోగాల డిప్యూటేషన్లను రద్దు చేయాలి**
**ఐటీడీఏ పీవో ను కోరిన బోడ రమేష్ నాయక్**
**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్**
**తేజావత్ వాసు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**మరిపెడ :**సోమవారం ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా ను కలిసి మహబూబాబాద్ లో గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహా లలో మరియు గురుకుల పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులపై జరుగుతున్న దాడులపై, అవినీతి అక్రమాలపై పి ఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీస్ వద్ద గల బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అమ్మాయిని కానిస్టేబుల్ పేరును వాడుకొని అమ్మాయిని హాస్టల్ నుండి బయటకు తీసుకెళ్లడంలో నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ అనిత ను సస్పెండ్ చేయాలని అదేవిధంగా గత మూడు రోజుల క్రితం మరిపెడ మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థి కార్తీక్ హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నందున ఆ పురుగుల అన్నం తినక బయట నుండి తెచ్చుకున్న అన్నాన్ని తినడంతో పాఠశాల ప్రిన్సిపల్ ఆ విద్యార్థి పై దాడి చేశారు. ఆ భయంతో ఆ విద్యార్థి పురుగుల మందు తీసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు ఈ విధంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతు, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో కూడా మహబూబాబాద్ బాలికల వసతి గృహంలో గుర్తుతెలియని వ్యక్తులు హాస్టల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఈ విషయాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ పిఓ ఏటూరునాగారం మరియు పిఓ భద్రాచలం దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని కూడా పి ఓ కి మరొక్కసారి గుర్తు చేశారు. గతంలో కూడా అదే వసతి గృహంలో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఒక కానిస్టేబుల్ అన్ని తానై వార్డెన్గా వ్యవహరించి వసతి గృహానికి కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ వంటి వస్తువులను తానే స్వయంగా హాస్టల్ కు అందించేవాడు. ఇకనైనా పి ఓ స్పందించి సదరు వార్డెన్ అనిత పై మరియు మరిపెడ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లను సస్పెండ్ చేయాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో మరియు వసతి గృహాలలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ విషయంలో పిఓ స్పందించి వెంటనే విచారణ చేపట్టి బాధ్యులైన సదరు ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్య బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యాసంస్థలకు అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలి

**విద్యార్థి సంఘం నేత కోట శివశంకర్ డిమాండ్ అధికారులకు వినతులు ఫిర్యాదులు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలి కోట శివశంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన హైదరాబాద్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించి హాస్టల్ ఏర్పాటు చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ
గత 15 సంవత్సరాల నుంచి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం గత ప్రస్తుత సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లుఎన్ శ్రీధర్, బలరాంకి వినతిపత్రం సమర్పించగానే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీకి జూనియర్ కాలేజీకి కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు తీసుకురావాలని కమిటీలు వేయడం జరిగిందన్నారు. గత ప్రిన్సిపాల్ ప్రస్తుత ప్రిన్సిపాల్ గత హాస్టల్ వార్డెన్లు అవినీతికి పాల్పడుతూ కాకతీయ యూనివర్సిటీకి వెళ్లకుండా హాస్టల్ అనుమతులు తీసుకురా కుండా కాలేజ్ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనర్ కి ప్రిన్సిపల్ సెక్రెటరీకి తప్పుడు రిపోర్టు పంపుతూ నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ పీజీ కాలేజీకి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులకు ఒక కమిటీని వేసి కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ మంజూరు చేస్తూ ఒక కమిటీని పంపాలని ఆ కమిటీ వెంటనే సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఉన్న సౌకర్యాలకు సెక్యూరిటీకి వెంటనే హాస్టల్ అనుమతులు మంజూరు చేస్తుందని దాని ఆధారంగా కాకతీయ యూనివర్సిటీ వాళ్ళు కూడా కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేస్తే షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపుల్ సెక్రటరీ ఎన్ శ్రీధర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి ఎన్ని డబ్బులు అయినా ఖర్చు పెడతాము ఎన్ని మెస్ చార్జీలు అయినా విడుదల చేస్తామని హామీ ఇస్తూ విపరీతంగా మునుపెన్నడూ లేని విధంగా మెస్ చార్జీలను పెంచడం జరిగిందని వివరించారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాండెంట్ ముఖ్యంగా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్గా బాధ్యతలు నిర్వహిస్తున్న డైరెక్టర్(పా) ప్రత్యేకమైన శ్రద్ధ వహించి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం వెంటనే సింగరేణి ఉమెన్స్ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ కాలేజీలకు పాలిటెక్నిక్ కాలేజీలకు మొత్తం సింగరేణి వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలన్నిటికీ కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు జూన్ 2 తారీకు కల్లా కాలేజీలు ఓపెన్ అయ్యే సరికి తీసుకురావాలని కోరారు. లేకపోతే పెద్ద ఎత్తున సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ కాలేజీలో పాలిటెక్నిక్ కాలేజీలో ఒక విద్యార్థి కూడా చేరొద్దని పెద్ద ఎత్తున నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ తల్లితండ్రులను మేల్కొల్పుతామని హెచ్చరించారు. పేద బిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం గురుకులాలు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఆరోగ్యకరమైన పౌష్టికి ఆహారాన్ని అందించడం జరుగుతుందని ఒక సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో జూనియర్ ఇంటర్ డిగ్రీ పీజీ చదివే విద్యార్థులకు హాస్టల్ విద్యార్థులకు సుమారు 50 వేల రూపాయలు ఒక్క సంవత్సరానికి ఖర్చు వస్తుందని నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల కోసం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం 15 సంవత్సరాల నుంచి చేస్తున్న పోరాటానికి ముగింపు పలికి నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థికంగా నష్టపరచకుండా కాలేజీ ఎటాచ్డ్ హాస్టల్ అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ హైదరాబాదు నాంపల్లిలో ఉన్న హైయర్ ఎడ్యుకేషన్ విద్యా భవన్ లో కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేనని, కాలేజీ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ యాదగిరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు ఫిర్యాదు అందించడం జరిగింది.

# 27 న మహబూబాబాద్ ఐఎంఏ బిల్డింగు లో జరగబోయే పూలే అంబేద్కర్ జన జాతర సభ ను జయప్రదం చేయాలి



**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సూర్ణపు సోమయ్య**

**మహబూబాబాద్ :**భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏప్రిల్ 27 న ఉదయం 10:30 గంటలకు ఐఎంఏ హాల్ నందు జరుగు పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహించటంతో పాటు కుల వివక్ష పై ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, సూర్ణపు సోమయ్య మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పిలుపునిచ్చారు.సోమవారం నాడు గుమ్మనూరు సెంటర్లో కేవీపీస్ జిల్లా కమిటీ అధ్యక్షులు చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొని పూలె అంబేద్కర్ జన జాతర సభ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతు కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు. నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద పాలకులు వారి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులోముంచుతుందనివారు విమర్శించారు. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు.
దేశంలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తు రాజ్యాంగాన్ని తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని అన్నారు. జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే- అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ప్రతిఘటించి పోరాడుదామని అన్నారు. ప్రజలు పౌర సమాజం కుల వివక్షను పారద్రోలాలని జిల్లాలో కులవివక్షపై ప్రత్యక్షంగా ప్రతిఘటన చేపడుతామని చెప్పారు. 27 న 10:30గంటలకు ఐఎంఏ బిల్లింగ్ నందు లో జరిగే జన జాతరలో ప్రధాన వక్త . ప్రొఫెసర్ గడ్డం కృష్ణ కాకతీయ యూనివర్సిటీ మరియు వక్తలు ధర్మారపు పీరోజీ గణేష్ లెక్చరర్ పొలిటికల్ సైన్స్ మహబూబాబాద్ సాధుల శ్రీనివాస్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు.ఏర్పుల వీరస్వామి రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి జె సి బయ్యారం సువర్ణపు సోమయ్య మాజీ వైస్ చైర్మన్ మున్సిపాలిటీ మహబూబాబాద్ దుడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లు హాజరవుతున్నారు పాట మాట కార్యక్రమాలు, వుంటాయని అన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ప్రముఖులు కవులు కళాకారులూ మేధావులు మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ పోస్టర్ కరపత్రల ఆవిష్కరణలో పాల్గొన్నవారు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, సూర్ణపు రాజు, బేతమల్ల విజయలక్ష్మి, నూనె శ్రీనివాస్, మట్టి నరేష్, పాక నాగార్జున, దుడ్డేల యుగేందర్, వర్రీ మల్లయ్య, రాంబాబు, కాగితపు ఐలయ్య, చాగంటి ముత్తయ్య, మాదాసు శ్రీను,బట్టు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా కార్యదర్శి గా మేరుగు మల్లేశం గౌడ్



**తొర్రూరు** :మహబూబాబాద్జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామాక పత్రం మల్లేశం గౌడ్ ఇచ్చినట్లు తెలిపారు. మల్లేశం గౌడ్ గత కొన్నేళ్లుగా గౌడ కులానికి చేస్తున్న సేవలను గుర్తించి కార్యదర్శిగా నియమించినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ నియామకం ప్రకారం రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నట్లు రమేష్ గౌడ్ వివరించారు. తనను కార్యదర్శి గా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కు, తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గౌరవ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్ కు,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ కు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి


**కేంద్ర బడ్జెట్ లో నిధులు పెంచాలి**
**పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ ల వేతనాలు వెంటనే చెల్లించాలి**
**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న**




**మరిపెడ** :జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరిచి ఉపాధి కూలీలను ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిల్లంచర్ల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, సంఘ సభ్యత్వం చేర్పించి, అనంతరం రాజన్న మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకుందాం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధికి నిధులు పెంచకుండా రెండున్నర లక్షలు ఉపాధి అవసరం ఉండగా బడ్జెట్లో 86000 కేటాయించి ఉపాధిని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుందని రాజయ్య అన్నారు పని ప్రదేశాలలో కూలీలకు నీడకు చెంటు కూలీలకు నీడకు టెంటు త్రాగడానికి మంచినీరు మెడికల్ కిట్టు చిన్నపిల్లల సంరక్షణకు ఆయాను ఉంచటం వంటి సౌకర్యాలు కల్పించాలి ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైపల్యం చెందాయని వారన్నారు ప్రభుత్వం పని చూపకపోతే చటపకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలి పనిచేసిన కూలీలకు వారం వారం డబ్బులు చెల్లించాలి మెట్ల వ్యవస్థను పునరుద్దించాలి కేరళ వాపక్ష ప్రభుత్వం మోడలుగా పట్టణ ప్రాంత ప్రజలకు ఉపాధి పని వర్తింపజేయాలని పని దినాలు 150 రోజులకు పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచి నెలవారీగా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చిన్నబోయిన వెంకన్న, పిట్టల ధనంజి, సురేష్ అలవాల, నరేష్,చెన్నబోయిన ముత్తయ్య,లక్ష్మయ్య,పులి ఎంకన్న, భద్రయ్య, బండి మల్లయ్య,గాడిదల మాధవి,కేతమ్మ, బంధు సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు

# శివ శంభో సినిమా పాటలకు పల్లెర్ల వాసి కొరియోగ్రఫీ



**మద్దూరు, (ఏప్రిల్ 21) :** ఈనెల 25 న విడుదల కాబోతున్న శివశంభో సినిమా పాటలకు మద్దూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కృష్ణవేణి వెంకట్ కొరియోగ్రఫీ అందించారు.సీనియర్ యాక్టర్ తనికెళ్ళ భరణి, హీరో సుమన్, యాక్టర్స్ టార్జాన్ మరియు విజయ్ రంగరాజన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా పాటలకు కొరియోగ్రఫీగా అవకాశం కల్పించినందుకు డైరెక్టర్ నర్సింగ్ కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వివరాల్లోకి వెళ్తేఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మద్దూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన దాసరి పద్మమ్మ మరియు చెన్నయ్య (ఆడిటర్) గార్ల కూతురు కృష్ణవేణి తన తండ్రి యొక్క ఆశయాన్ని నెరవేర్చేందుకు కుటుంబ సహకారంతో చిన్నప్పటి నుంచి కష్టపడి భరతనాట్యంలో ప్రావీణ్యత పొంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ మరియు ఒక ప్రైవేటు సంస్థ నుండి డాక్టరేట్ ని కూడా అందుకున్నారు. కాగా హైదరాబాద్ లో గత 10 సంవత్సరాలుగా తాండవ డ్యాన్స్ అకాడమీ ని నడిపిస్తూ ఎంతో మంది పిల్లలకి నృత్యం నేర్పిస్తూ శివశంభో సినిమాలోనీ పాటలకు కొరియోగ్రఫీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# విద్యుత్ ఎస్సీ వెంకటరమణ గారికి భారతీయ కిసాన్ సంఘం సభ్యులు సన్మానం కార్యక్రమం



**21/4/2025/ నారాయణపేట జిల్లా** :కొత్తగా వచ్చిన విద్యుత్తు బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణ గారికి మర్యాద పూర్వకంగా భారతీయ కిసాన్ సంఘం సభ్యులు కలిసి అభినందనలు తెలపడం జరిగిన సందర్భంగా శాలువాతో సన్మానించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా డి ఈ టీ శ్రీనివాస్ గారునరసింహారాజు గారు మరియు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు శాస మూల బాలప్ప. జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కెన్ జిల్లా కోశాధికారి రంగారెడ్డి పటేల్. నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప. నగర ఉపాధ్యక్షులు తంగు విశ్వనాథ్ రెడ్డి. నగర కార్యదర్శి ఆంజనేయులు. ఉపాధ్యక్షులు గొడుగు లక్ష్మీనారాయణ. పరిగి మారి మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పెరపల్ల కిష్టప్ప వల్లంపల్లి శివ హనుమంతు తదితరులు పాల్గొనడం జరిగినది

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలి జిల్లేడు చౌదరి కూడా

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్**

**నమస్తే భారత్,షాద్ నగర్ ఏప్రిల్21:**జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రం ఆర్య సమాజ్ ఆవరణలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లేడు చౌదరిగుడా మండల మహాసభ వి భీమయ్య అధ్యక్షతన జరిగింది ఈ మహాసభ ప్రారంభ ఉపన్యాసం చేసిన తెలంగాణ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిబుద్ధుల జంగయ్య మాట్లాడుతూ నెల 15 రోజులుగా ఉపాధి కూలీలు పనులు చేస్తున్నారు కానీ ఇంతవరకు వారికి పెసిప్పులు ఇవ్వలేదు కూలీ డబ్బులు రాలేదని వాళ్ళు ఏం తిని పనిచేస్తారో ప్రభుత్వం అధికారులు సమాధానం చెప్పాలని ఆయన అడిగారు
ఎర్ర ఎండలో పనులు చేస్తుంటే ప్రభుత్వానికి అధికారులకు కనికరం లేకుండా వ్యవహరించడం సరైనది కాదు అని ఆయన మండిపడ్డారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షలాది రూపాయలు వేతనాలు వస్తున్నాయి అట్టడుగు పేదలైనకూలీలు ఓట్లు వేసినందుకు మీరు ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలిగారు మీరు జీతాలు తీసుకున్న గలుగుతున్నారు కానీ ఓట్లేసిన కూలీలనే



మోసం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు దేశవ్యాప్తంగా 100 కోట్ల మంది ఉపాధి కూలీలకు రెండు లక్షల 86 వేల కోట్లు అవసరం ఉంటే ఉట్టి 86 వేల కోట్లు మాత్రం కేటాయించి చేతులు దులుపుకుంది నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అని విమర్శించారు పనుల దగ్గర కనీస వస్తులైన మంచి నీళ్లు నీడ కోసం టెంటు వైద్య కిట్టు పారా గడ్డపార గంపలు లాంటివి ఎలాంటివి ఏర్పాటు చేయకుండా ఉపాధి కూలీలతో వెట్టి చాకిరి చేయిస్తున్నారు అని తియ్యబట్టారు ఉపాధి కూలీలకు 200 వందల రోజులు పనులు కల్పించాలని కొలతలతో సంబంధం లేకుండా 700 వందల రూపాయలు కూలివ్వాలి రవాణా సౌకర్యం కల్పించాలని అలాగే 8 వారాలుగా పెండింగ్లో ఉన్న బిల్స్ అన్ని విడుదల చేసి వెంటనే వారి అకౌంట్లో వెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా నాయకులు జిల్లాల వెంకటేష్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుంచి జీతాలు రావడం లేదని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని వేతనాలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని
టిఏడిఏ ఇవ్వాలి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది గౌరవాధ్యక్షులుగా వి భీమయ్య అధ్యక్షులుగా కే లింగం ఉపాధ్యక్షులుగా కే రామచెంద్రి యాదమ్మ కార్యదర్శిగా ఎం కృష్ణ సహాయ కార్యదర్శిగా కృష్ణయ్య సురేష్ కోశాధికారిగా పి బాలు కమిటీ సభ్యులుగా మరో ఏడు మందిని ఎన్నుకున్నారు మహాసభ అనంతరం సమస్యలపై ఎంపీడీవో కి విన్నతి పత్రం ఇవ్వడం జరిగింది ఎంపీడీవో మాట్లాడుతూ మీరిచ్చిన డిమాండ్లన్నీ కూడా ఉపాధి హామీ పీడీకి రాసి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాల్ రాజ్ జంగయ్య నర్సమ్మ సునీత గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం పాపయ్య వివిధ గ్రామాల ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం: రాజ్ కుమార్ రెడ్డి

**భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'పేట'లో 3వ మెగా జాబ్ మేళా**



**నారాయణపేట :** జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న ఎస్.ఆర్.గార్డెన్స్ లో మే 3వ తేదీ శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను నారాయణపేటలో ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో చదువులు పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి లేక అనేక మంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తెలుసుకుని వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 25 ప్రముఖ ఎం.ఎన్.సీ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. నారాయణపేట జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, గోపాల్ గౌడ్, రుద్రారెడ్డి, హనుమంతు, వై.సంతోష్, శివరాజ్, ఎం.సంతోష్, నరేష్ గౌడ్, ప్రవీణ్, విజయ్, రాజు తదితరులు ఉన్నారు.

# ఆత్మ కమిటీ ద్వారా రైతాంగానికి మరిన్ని సేవలందించాలి

**ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్**
**ఆత్మ కమిటీ రైతులకు మరిన్ని సేవలందించే విధంగా చురుకైన పాత్ర పోషించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు**



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో మరిపెడ డివిజన్ వ్యవసాయ అధికారి విజయ్ చందర్ ఆధ్వర్యంలో ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మరియు 23 మంది డైరెక్టర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణ గల నాయకులకు మాత్రమే పదవులు వస్తాయని ఆ కోవలోనే రెండు దఫాలుగా నాకోసం నాతోపాటు కష్టించిన సిపిఐ నాయకునికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని పార్టీ నాయకత్వానికి కూడా కష్టపడ్డ వారికి తప్పనిసరిగా ఫలితం ఉంటుందని అన్నారు ఆత్మ కమిటీ సుధాకర్ రెడ్డి నాయకత్వంలో అన్ని మండలాలలో సమావేశాలు ఏర్పాటు చేసిన రైతులకు మరిన్ని సాంకేతిక విషయాలను చేరవేయాలని ఆ కమిటీకి సార్థకత ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, పెళ్లి రఘువీర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,తాజ్ పాషా ,అభినవరెడ్డి , అఫ్జల్ ,ఆల్వాల్ ఉపేందర్, కాలం రవీందర్ రెడ్డి, డీఏవో కార్యాలయ అధికారి మురళి, 9 మండలాల వ్యవసాయ అధికారులు, ఏ ఏ ఓ లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత




**భద్రాద్రి కొత్తగూ డెం బ్యూరో:** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి(ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీ పై సోమవారం కొత్తగూడెం కోర్టుకు వచ్చిన ఆమె బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధా న న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు

# కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ముస్లిం సోదరుల హక్కులను హరించే వక్స్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ

**సోమవారం మహబూబాద్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు నిర్వహిస్తున్న శాంతియుత ర్యాలీకి తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతును ప్రకటించింది**



**మహబూబాబాద్** :ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్నటువంటి గొప్ప పేరు పొందిన భారతదేశంలో మతతత్వం పేరిట హిందూ దేశంగా మార్చాలని కుట్రలో భాగంగానే ఈరోజు వర్ఫ్ బిల్లును ప్రవేశపె ట్టడం జరిగింది ఇటువంటి కుట్రలను యావత్ భారత దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి ముస్లిం సోదరుల భారీ ర్యాలీ లో తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయి భాయి గా ఉన్నటువంటి ఈ భారత దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టి భారతదేశాన్ని నాశనం చేసే దిశగా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తా ఉంది ఇటువంటి కుట్రలను తెలంగాణ గిరిజన సంఘం వ్యతిరేకిస్తా ఉంది.

# నవ లిమిటెడ్ సామాజిక సేవలు హర్షనీయం

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**పాల్వంచ నవ లిమిటెడ్ సహాకారంతో సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభోత్సవం**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**పా ల్వంచ నవ లిమిటెడ్ సంస్థ సామాజిక బాధ్యత కార్యక్రమాలలో భాగంగా పాలకొయ్య తండా నందు ఏర్పాటు చేసిన 27వ సురక్షిత మంచినీటి కేంద్రాన్ని సోమవారం కొత్తగూడెం శాసనస భ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. మంచినీటి సౌకర్యం కొరకు పాలకొయ్య తండా గ్రామస్థులు తీర్మానం చేసుకొని నవ లిమిటెడ్ యాజమాన్యాన్ని సంప్రదించడం జరిగింది. వెంటనే నవ లిమిటెడ్ యాజమాన్యం సురక్షిత మంచినీటి కేంద్రానికి నిర్మాణం చేపట్టి పాలకొయ్య పంచాయతీకి అప్పగించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. మంచినీటి కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కలుషిత మంచినీటి వలన వచ్చే రోగాలను ఆదిగమించడానికి ఈ సురక్షిత మంచినీటి కేంద్రం ఉపయోగపడుతుందని ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగిచుకోవాలని కోరారు. అలాగే నవ లిమిటెడ్ చేస్తున్న వివిధ సంఘ సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సి.యస్. ఆర్. ఎం. జి.ఎం. ప్రసాద్ చీఫ్ లైజన్ ఆఫీసర్ వి.ఖాదరేంద్ర బాబు, మున్సిపల్ కమిషనర్ సుజాత, తహసీల్దార్ వివేక్, డిజిఎం గిరిధర్, ఎన్ శ్రీనివాస్ సివిల్ ఇంజనీర్, సి హెచ్ శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ప్రభుత్వ అధికారులు, సి.యస్. ఆర్ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి నవ లిమిటెడ్ కృషి మరువలేనిది

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**అదనపు తరగతి గది వాష్ రూమ్స్ ప్రారంభోత్సవం**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** నవ లిమిటెడ్ పాల్వంచ సంస్థ తన సామాజిక కార్యకలా పాలలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేశవపురం నందు ఏర్పాటుచేసిన అదనపు తరగతి గదుల వాష్ రూమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. సమాజాభివృద్ధికి నవ లిమిటెడ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. నవ లిమిటెడ్ సంస్థ నిరుద్యోగ యువతకి శిక్షణ ఉపాధి సౌకర్యాలు కల్పించడం హర్షణీయమన్నారు. సామాజిక సేవలతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అతిరామ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మౌలిక సదుపాయములు కల్పించడంలో నవ లిమిటెడ్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. జనరల్ మేనేజర్ సి ఎస్ ఆర్ ఎంజి ఎం ప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యం విద్య జీవనోపాదుల కార్యక్రమాలను వివరించారు. గత నాలుగు దశాబ్దాలుగా పలు ప్రభుత్వ పాఠశాలలో చేస్తున్న విద్యా కార్యక్రమాలను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామమూర్తి, పాల్వంచ తహసిల్దార్ వివేక్,
డీసిఎం చైర్మన్ కే.శ్రీనివాసరావు, లైసెన్ ఆఫీసర్ ఖాదరేంద్రబాబు, ఎన్. శ్రీనివాస్ సివిల్ ఇంజనీర్, సిహెచ్ శ్రీనివాసరావు, ఏపిపి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నెలరోజులపాటు వేసవి శిక్షణ శిబిరం బ్రోచర్ ఆవిష్కరణ....



**భీమవరం :** ఈనెల 29 నుంచి మే 30వ తేదీ వరకు శ్రీసంతోషి మాత కోచింగ్ సెంటర్ వారు భీమ వరంలో నాలుగు ప్రాంతాల్లో బాల బాలికలకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి తెలిపారు. నరసయ్య అగ్రహారంలో శిక్షణ తరగతుల బ్రోచర్ ను ఆవిష్కరించారు. వేసవిలో పిల్లలు ఎండ లో తిరగకుండా సెల్ ఫోన్స్ లకు బానిసలు కాకుం డా ఇటువంటి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీసం తోషి మాత కోచింగ్ సెంటర్ నిర్వాహకులు నాచు శ్రీవల్లి మాట్లాడుతూ నెలరోజులపాటు మహిళలకు కుట్టు మిషన్, మిషన్ ఎంబ్రాయిడరీ, ప్యాబ్రిక్ పెయింటింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, సంగీతం, వేదిక్, అబాకస్, కరాటే తదితర వాటిపై ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నాచు వారి సెంటర్, బ్యాంక్ కాలనీ, నరసయ్య అగ్రహారం, హౌసింగ్ బోర్డు కాలనీలో శిక్షణ జరుగుతాయని తెలిపారు. మరెన్ని వివరాల కోసం 96769 72227 కు సంప్రదించాలని అన్నారు.అడబాల స్వర్ణ, నులి హారిక, సుంకర సుబ్బలక్ష్మి, వేముల ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కంతేటి వారి ఉపనయం...



**భీమవరం:** భీమవరం వెంకటేశ్వర స్వామి మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు, విజయ ప్రశాంతి దంప తుల కుమారుడు సాయి సుబ్బరామ వర్మ ఉపయనం కార్యక్రమా న్ని హౌసింగ్ బోర్డు కాలనీ లోని వేంకటేశ్వర కళ్యాణ మండపంలో ఘనం గా నిర్వహించారు. ఈ ఉపాయన కార్యక్ర మానికి కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రులు చెరుకువాడ రంగనాథ రాజు, ఇందుకూరి రామకృష్ణంరాజు, మాజీ ఎంపీలు కనుమూరి బాపిరాజు, తోట సీతారామలక్ష్మి, మాజీ ఎమ్మెల్సీ కంతేటి సత్యనారాయణ రాజు, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, ఆర్డీవో దాసిరాజు, కోళ్ల నాగేశ్వరరావు, ఎస్ శ్రీరామరాజు, ఉద్దరాజు కాశి విశ్వనాధారాజు, డా గోపాలరాజు, డా పి ఆర్ కే వర్మ, డా వేణుగోపాల రాజు, చెరుకువాడ రంగసాయి, మెంటే పార్థసారథి, జయరాజు కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని కాంతేటి వారిని ఆశీర్వ దించారు.

# కర్ణాటక మద్యం పట్టివేత



**రాయదుర్గం:** రాజశ్రీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఎక్సైజ్ అనంతపూర్ వారి ఆదేశాల మేరకు కర్ణాటక అక్రమ మద్యం పై దాడులు నిర్వహించగా రాయదుర్గం మండలం గ్రామదట్ల లో అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న తలారి శారదమ్మ అనే మహిళను అదుపులోకి తీసుకొని ఆమె నుంచి మొత్తం 32 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడమైనది. రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా కర్ణాటక మద్యం అమ్మిన రవాణా చేసిన కలిగి ఉన్న కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేయడమైనది. దాడులలో ఎస్సై పవన్ సిబ్బంది హరి సోము లాలు కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకర సమాజానికి ప్రకృతి వ్యవసాయమే ఆధారం



**ప్యాపిలి:** ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి బాటలు వేయాలని మండల తహశీల్దార్ భారతి పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణం లో ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ లు వెంకటప్ప మరియు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి పండించిన ఆకుకూరలు, కూరగాయల స్టాల్ ని వారు పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సాగు చేసి పండించిన ఆకుకూరలు, కూరగాయలు తినడం వల్ల మనుషుల ఆరోగ్యానికి ఎంతో మేలు ఉంటుందన్నారు. అనంతరం ముద్రించిన క్యూఆర్ కోడ్ ను స్టాల్ లో ఉంచి, స్టాల్ ద్వారా కొనుగోలు చేస్తున్న వినియోగదారుల నుంచి "కన్స్యూమర్ సర్వే లో భాగంగా ఫీడ్ బ్యాక్" ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గూగుల్ ఫార్మ్ నందు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జలదుర్గం, నేరెడుచెర్ల యూనిట్ ల ఐసీఆర్పీలు, సంతోష్, అభిషేక్ రాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ మత్తుపదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**ఆన్లైన్ బెట్టింగులు గంజాయి పై తల్లిదండ్రులు నిఘా వుంచాలి.**

**ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



**డి హీరేహాళ్** మండలంలోని యువత ఆన్లైన్ బెట్టింగ్ క్రికెట్ బెట్టింగ్ మట్కా గంజాయి పబ్జి గేమ్ ఇతర మత్తు పానీయాలలై యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డి హీరేహాళ్ మండలం ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా గురుప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే అశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగోట్టుకోంటున్నారు..అలాంటి పరిస్థితి మన డి హీరేహాళ్ మండలం లో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధుడై వుండాలన్నారు. గంజాయికు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధు లకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుం టున్నారు.అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహాకరించాలన్నారు.ముఖ్యంగా తల్లితంద్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా పబ్జి గేమ్స్ ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా వుంచి ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలిసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు.నిన్నటి రోజున హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికా భలై పోయాడాని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లలను కోల్పోవద్దని తెలిపారు.ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై వుంటే వారిని పోలిస్ స్టేషనుకు సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు.

# హెల్మెట్ ధరించటం పై అవగాహన సదస్సు నిర్వహించిన చింతలపూడి సిఐ రాజశేఖర్ ఎస్ఐ కుటుంబరావు

**చింతలపూడి:-** చింతలపూడి డిగ్రీ కాలేజ్ వద్ద విద్యార్థు లకు, ప్రజలకు హెల్మెట్ ధారణ వలన కలిగే ఉపయోగాలను గురించి ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్ గారు చింతలపూడి ఎస్సై కుటుంబరావు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి నారు చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాజశేఖర్ ఆధ్వర్యంలో, ఎస్ ఐ కుటుంబరావు మరియు వారి సిబ్బందితో కలిసి చింతలపూడి డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే ట్రాఫిక్ నియమాల పాటింపు పై అవగాహనను కల్పించినారు ఈ సందర్భంలో ఇన్‌స్పెక్టర్



రాజశేఖర్ మాట్లాడుతూ, "ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్ల మనం క్షేమంగా గమ్యస్థానానికి చేరవచ్చు. ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలి. పోలీసులు తనిఖీలు జరిపినపుడు సరైన పత్రాలు చూపించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు" అని తెలియ చేసినారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "మీరు వాహనం నడిపేటప్పుడు, మీపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను గుర్తు పెట్టుకోండి. హెల్మెట్ ధరించడం వల్ల ఏదైనా ప్రమాద సమయాలలో మీ ప్రాణాలను రక్షించబడే అవకాశం ఉంటుంది" అని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రతి ఒక్కరూ వాహనం నడిపే సమయాలలో తగిన పత్రాలను కలిగి ఉంటామని ప్రతిజ్ఞ చేసినారు

# ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అధికారులు కృషి చేయాలి

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి..**

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



**ఏలూరు:-** ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.సోమవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తోపాటు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్వో వి. విశ్వేశ్వరరావు, ఎస్ఈ కార్పోరేషన్ ఈడి యం. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె. భాస్కర్, శ్రీనివాసరావు, ఎడి సర్వే ఎండి. అన్సారి లతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన సమస్యలను సొంత సమస్యగా భావించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు.అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పిడిఆర్ఎస్ కార్యక్ర మాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార తీరుపై ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, ఈ విషయంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా పరిష్కారం ఉండాలన్నారు.జిల్లాలో ఆయా ప్రాం తాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించి నాణ్యతగల ఎండార్స్ మెంట్ అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబం ధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కార ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఆమె తెలిపారు.

**అందిన అర్జీలలో కొన్ని..**

జంగారెడ్డిగూడెం మండలం చిన్నవారిగూడెంకు చెందిన గెల్లానాగ వినతిపత్రం అందిస్తూ తాడువాయి పంచాయితీలో ఉన్న 1.38 సెంట్లు భూమిని ఇతరులు ఆక్రమించారని సదరు సమస్య పరిష్కరించి తమకు పట్టాఇప్పించాలని కోరారు. దెందులూరుకు చెందిన బూరుగుపల్లి నాగేశ్వరరావు అర్జీనిస్తూ తను నివసిస్తున్న ఇల్లు ఇవ్వమని తన కుమారుడు బెదిరిస్తున్నాడని వారి నుండి రక్షణ కల్పించాలని కోరారు. ముసునూరు మండలం గోపవరంకు చెందిన కొయ్యూరి తిరుపతమ్మ అర్జీనిస్తూ గోపవరంలోని అసైన్డ్ భూమికి సంబంధించి సర్వేచేయించి ఇప్పించాలని కోరారు. నిడమర్రుకు చెందిన బత్తుల చంద్రమౌళి వినతిపత్రం నిస్తూ తమకు చెందిన 34 సెంట్లు భూమి వేరొకరిపేరుపై మ్యుటేషన్ చేసియున్నారని, సదరు విషయం పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరారు. భీమడోలుకు చెందిన నందవరపు సత్యవతి అర్జీనిస్తూ పెన్షన్ పొందుతూ తన భర్త మరణించారని ఆస్థానంలో తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. లింగపాలెం మండలం భోగోలుకు చెందిన నిమ్మగడ్డ శ్రీనివాసరావు అర్జీనిస్తూ తమ భూమిని ఆన్ లైన్లో ఎంట్రీ చేసేందుకు ధరఖాస్తు పెట్టియున్నానని సదరు అంశంపై పరిశీలించి ఆన్ లైన్ చేయించవలసిందిగా కోరారు. జంగారెడ్డిగూడెం కు చెందిన వీరవల్లి శంకరరావు వినతిపత్రం ఇస్తూ శారీరక దివ్యాంగుడైన తనకు మూడు చక్రాల బ్యాటరీ వాహనం కు బదులు స్కూటీ ని మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలి



**కొయ్యూరు:** పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత.ఐటిడిఏ పాలకవర్గ సమావేశంలో అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగంసోమవారంరోజు ఏ.ఎస్.ఆర్ జిల్లా,పాడేరు నియోజకవర్గం,ఐటిడిఏ ప్రాంగణం నందు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఐటిడిఏ పాలకవర్గ సమావేశంలో అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ జీవో నెంబర్ 3 రద్దు వలన గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు.నాటి ప్రతిపక్ష నేత,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా అరకు విచ్చేసిన తరుణంలో రా కదలిరా సభలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చక జీవో నెంబర్ 3 మరల తెచ్చి,గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే వచ్చేలా చూసే బాధ్యత నాదని తెలిపారని,ఇచ్చిన హామీ ప్రకారం జీవో నెంబర్ 3 పునరుద్ధరించి,చట్టబద్ధత కల్పించాలని కోరారు.

ఈ డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుం దని,ప్రత్యేకించి ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ప్రకటించాలని పేర్కొన్నారు.ఉపాధ్యాయ నియామకాలు స్థానిక గిరిజనులకే నూరు శాతం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత తీవ్రంగా ఉందని,మందుల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆవేదన వ్యక్తపరిచారు.మందుల కొరత లేకుండా చూడాలని కోరారు.నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది క్షతగాత్రులవుతున్నారని,తీవ్ర రక్తస్రావమై సమయానికి రక్తం దొరక్క మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తపరుస్తూ,అరకు నియోజకవర్గంలో బ్లడ్ క్యాంపు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వ క్వార్టర్స్ అన్యక్రాంతం గురవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.హుకుంపేట మండలం హెడ్ కోటర్స్ లో గల 4 ప్రభుత్వ డాక్టర్ క్వార్టర్స్ అందుబాటులో లేవని వాపోయి,ఉపయోగంలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు లక్కే రాజారావు బంధువు పద్మ కేజీహెచ్ కు చేరితే కనీసం ఆపరేషన్ చేయడానికి కూడా కనీస సదుపాయాలు లేకపోవడంతో డాక్టర్ ప్రవేట్ జనరల్ స్టోర్ నుండి ఎక్విప్మెంట్ తీసుకుని వచ్చి ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు.బ్రతుకు తెరువు కోసం ఒడిస్సా రాష్ట్రం నుండి అరకు వచ్చి కొంతమంది నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లు సంపాదించి,అక్రమంగా ఇల్లు నిర్మించిన వారిపై త్వరితగతన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గజపతినగరం నియోజకవర్గంలో గిరిజనేతరులు భూములు రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా అనంతగిరి మండలంలో రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై కొన్ని పంచాయతీలు భింపోల్,ఎన్.ఆర్ పురం,లలో నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొని,గిరిజనులను మోసం చేస్తు,వారి భూములను అనుభవిస్తున్న భూములను తిరిగి గిరిజనులకు కేటాయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ శ్రీమతి గుమ్మ తనుజరాణి గారు,పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజుగారు,జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర సబ్ కలెక్టర్లు,ఐటిడిఏ పిఓ & అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 నుంచి చైతన్య భారతి జాతీయస్థాయి నాటక పోటీలు..

**4 రోజులపాటు 10 నాటికలు.. 4 గురికి రంగస్థల నటులకు చైతన్య పురస్కారాలు, ఇరువురు సినీనటులు, దర్శకులకు ఆత్మీయ సత్కారం....**



**,భీమవరం :** ఈనెల 24,25,26,27 తేదీల్లో భీమవరంలోని డిఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో "చైతన్య భారతి 18వ జాతీయ స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నట్లు చైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్, కార్యదర్శి మంతెన రామకుమార్ రాజు, పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు ( బిఎస్ఆర్)తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 24న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జాతీయస్థాయి నాటిక పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. 27న ముగింపు కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.ఈనెల 24న సినీ నటులు, రచయిత మిశ్రో కు చుక్కన సత్యనారాయణ రాజు రంగస్థల చైతన్య పురస్కారం, నటీమణి మణిబాల కు పెనుపోతుల శేషగిరిరావు రంగస్థల చైతన్య పురస్కారం, సినీనటులు రావు రమేష్ కు ఆత్మీయ చైతన్య పురస్కారం, 27న రంగస్థల నటులు బాలాజీ నాయక్ కు మైనంపాటి రంగనాయకులు రంగస్థల చైతన్య పురస్కారం, చవాకుల సత్యనారాయణ కు రాయప్రోలు రామచంద్ర మూర్తి రంగస్థల చైతన్య పురస్కారం, సినీ దర్శకులు వివేక్ ఆత్రేయ కు ఆత్మీయ సత్కారం జరుగు తాయని తెలిపారు. 4 రోజులు..10 నాటికలు 4 రోజులపాటు 10 నాటికలను నిర్వహిస్తున్నామని, ఈనెల 24న ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారిచే "కిడ్నాప్", మైత్రి కళానిలయం హైదరా బాద్ వారి "బ్రహ్మ స్వరూపం", 25న యువభేరీ థియేటర్ ఆర్గనైజేషన్ వారి "నా శత్రువు", అమరావతి ఆర్ట్స్ వారి " చిగురు మేఘం", మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ చిలకలూరిపేట వారి "మా ఇంట్లో మహాభారతం", 26న మహతి క్రియేషన్స్ వారి హైదరాబాద్ "ఉక్కు సంకెళ్ళు", చైతన్య కళా స్రవంతి విశాఖ వారి "(అ) సత్యం", మిత్రా క్రియేషన్ హైదరాబాద్ వారి లి ఇది రహదారి కాదు", 27న అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి "విడాకులు కావలి", సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి "జనరల్ బోగీలు" నాటికలను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ జాతీయస్థాయి నాటక పోటీలను అందరూ తిలకించి జయప్రదం చేయాలనీ కోరారు. సమావేశంలో వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, రాయప్రోలు శ్రీనివాస మూర్తి, బొండా రాంబాబు, పేరిచర్ల లక్ష్మణ వర్మ, చెఱకుపల్లి రవి, కట్రెడ్డి సత్యనారాయణ, నడింపల్లి మహేష్ వడుపు గోపి, పెన్నడ శ్రీను, కే.వి. రమణ మూర్తి, చిక్కాల బాబ్జి, బాబ్జి సభ్యులు పాల్గొన్నారు.

# దేవరపల్లి భాష్యం స్కూల్ నందు ఘనంగా కల్చరల్ డే

**దేవరపల్లి :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి భాష్యం స్కూల్ నందు సోమవారం కల్చరల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం జోనల్ ఇంచార్జ్ వి. ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా సహపాఠ్య కార్యక్రమాలైన క్విజ్, వక్తృత్వం, స్పెల్ బీ వంటి పోటీలు మరియు క్రీడలు, నృత్యం, యోగా వంటి పాఠ్యేతర కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యులను చేయడం లో గత పది సంవత్సరాలుగా సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు . వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేసారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి . పేరయ్య నాయుడు, చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా ఉపాధ్యాయులు, ఉపాద్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు






# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ఏలూరు:**-పాఠశాలలకు రూ: 2 కోట్లుతో ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్
విజ్ఞాన శాస్త్రానికి ప్రయోగశాల ఒక శక్తిమంతమైన అభ్యాసన వనరుగా గుర్తించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆ దిశగా దృష్టి సారించారు. విజ్ఞానశాస్త్ర విద్యలో అంతర్భామైన ప్రయోగశాల సైన్స్ కు చెందిన వివిధ భావనలు అర్థం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇది ఉపయోగపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ గుర్తించారు. ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల సందర్శన సందర్భంగా ల్యాబ్ పరికరాల కొరత ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుల ద్వారా తెలుసుకున్నారు. ప్రయోగాలు చేయడం ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవ విజ్ఞానాన్ని పొందగలుగుతారని, ప్రయోగశాలల ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులలో పరిశీలన, వర్గీకరణ, విశ్లేషణ మొదలైన నైపుణ్యాలు పెంపొందించగలరని భావించిన ఎంపీ మహేష్ కుమార్ ల్యాబ్ పరికరాలు సమకూర్చు తానని ఎంపీ మహేష్ కుమార్ అప్పట్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎంపీ నిధుల నుంచి రూ.2 కోట్లు కేటాయించారు. ఏలూరు పార్లమెంటు పరిధిలో మొదటి విడతగా 50 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు రూ.4 లక్ష




ల విలువైన ల్యాబ్ పరికరాలను ఇటీవల స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఇన్చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, డిఈఓ వెంకట లక్ష్మమ్మ, అధికారులతో కలిసి ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఒక్కో పాఠశాలకు ఇచ్చిన కిట్లలో 250 వరకు భౌతిక, రసాయన,గణిత, సామాజిక శాస్త్రాల ల్యాబ్ పరికరాలు ఉన్నాయి.వీటి ద్వారా విద్యార్థులు ప్రయోగాలు చేయడం వల్ల వివిధ విజ్ఞాన శాస్త్ర విషయాలపై ఆసక్తి పెంచుకుని, వాటి గురించి తెలుసుకుని భవిష్యత్తుకు విజ్ఞానపరంగా బాటలు వేసుకునేందుకు దోహదం చేయనుంది.మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు పంపిణీ శాస్త్రీయ దృక్పథాన్ని, పెంపొందించుకోవడమే కాకుండా వివిధ విషయాలను తెలుసుకోవడంలోనూ, సమస్య పరిష్కారం చేయడంలోనూ శాస్త్రీయ పద్ధతిని విద్యార్థులు వినియోగించు కోగలుగుతారు.అంతేకాక ప్రయోగశాలలో చేసే ప్రాక్టికల్స్ వల్ల విజ్ఞానాత్మక సామర్థ్యాలు, శాస్త్రీయ వైఖరులు, విజ్ఞానశాస్త్రం పట్ల అవగాహన పెంపొందించుకోవడానికి వీలు కలుగుతుంది. గతంలో ఏ ఎంపి చేయని విధంగా ఉన్నత పాఠశాలలకు ల్యాబ్ పరికరాలు సమకూర్చిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. మలి విడతల్లో మిగిలిన పాఠశాలలకు కూడా ల్యాబ్ పరికరాలు సమకూర్చుతామని ఎంపీ మహేష్‌కుమార్ చేసిన ప్రకటనను ప్రధానోపాధ్యాయులు స్వాగతిస్తున్నారు.ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలో ప్రయోగాల తరగతుల నిర్వహణకు ల్యాబ్ పరికరాల కొరత అవరోధంగా మారింది.ఇకపై ఎంపీ మహేష్ కుమార్ సమ కూర్చిన ల్యాబ్ పరికరాలతో ఫలవంతంగా నిర్వహించడానికి వీలు కలుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు

# మానవత్వం చాటుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్





**. ఏలూరు:**-ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా విజయవాడ నుంచి వస్తున్న రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మానవత్వం చాటుకున్నారు..ఏలూరు సమీపంలోని వట్లూరులో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన చూసిన మంత్రి, రెండు బైకులు ఢీకొన్న ఘటనలో గాయపడిన ఇద్దరు యువకులను చూసి వెంటనే తన వాహనాన్ని ఆపి గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించిన మంత్రి, అంబులెన్స్ ఏర్పాటు చేయించి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .అనంతరం సంబంధిత ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి ఫోన్ చేసి, గాయపడిన యువకులకు మెరుగైన వైద్యం అందించాలంటూ ఆదేశించారు..మంత్రి వెంట జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, దెందులూరు జనసేన సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి, గోపాలపురం ఇంచార్జ్ దుడ్డిగర్ల సువర్ణ రాజు, నూజివీడు జనసేన ఇంచార్జ్ బర్మా ఫణి బాబు, జనసేన నాయకులు నారా శేషు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ఆయుధం విద్య ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం .:**ప్రభుత్వ పాఠశాలలోచదవానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు అన్నారు. నియోజకవర్గంలోనే అత్యధిక రోల్ ఉన్న పాఠశాల ఇదని, ఎంతో గొప్ప చరిత్ర ఈ పాఠశాలకి ఉందని కొనియాడారు. ఇక్కడ చదివిన విద్యార్థులు అనేక రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించారని, దేశ విదేశాలలో ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని, పేద ధనిక అనే తేడా లేకుండా అందరూ బాగా చదవాలని ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలు విద్యార్థులు ఉపయోగించుకుని విద్యార్థుల బంగారు భవితకు ఉజ్వల బాట వేస్తారని అన్నారు. ఐదేళ్లు నిండిన పిల్లలను అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు కల్పిస్తున్నారని,మంచి పోషక విలువలు



కలిగిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం, యూనిఫార్మ్, బ్యాగ్స్, బుక్స్, బూట్లు తదితర కిట్లను ప్రతి విద్యార్థికి అందిస్తున్నారని, గుణాత్మక విద్యతో పాటు, స్మార్ట్ టీవీల ద్వారా బోధన, ఇంగ్లీష్ మీడియం కూడా బోధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుంటూ తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్చి వారి జీవితాలను సుఖమయం చేయాలని అన్నారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల వసతులు ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాస్టర్ శ్రీధర్, ఎడ్లమూడి రమేష్, గోరేటి వాసు, కోనకం ప్రసాద్, చోళ నాని, పాల్గొన్నారు

# ప్రభుత్వ బడి ఉండగా ప్రయివేటు బడి దండగ

**పెందుర్తి::** మన ఊరిలో ప్రభుత్వ బడి ఉండగా ప్రైవేట్ బడి దండగ అంటూ పెందుర్తి మండలం నరవ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా హెచ్ ఎం కప్పల ప్రసాద్,స్థానిక నాయకులు మాట్లాడుతూ పెందుర్తి నియోజకవర్గం నరవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులచే తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు, ఉపాధ్యాయులు స్థానికులు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు,అదే రీతిగా విద్యార్థులు కూడా ప్రైవేట్ స్కూలు చదివే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ స్కూల్లో మార్కులు,ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు,అందువల్ల ప్రతి తల్లిదండ్రులు కూడా ఆలోచించి మన ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలి ఎక్కడో దూరమున ఉన్న ప్రైవేట్ బడలకు పంపి లక్షల్లో ఖర్చుపెట్టి అప్పులు పాలవడం కన్నా ప్రభుత్వ పాఠశాలలో స్మార్ట్ క్లాసులో చేర్పించాలని కోరారు,ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గల్లా శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు గంతకోరు శివకుమార్,మాజీ ఎంపీటీసీ ఎల్లపు శ్రీనివాసరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ జెర్రిపోతుల నాగేంద్ర, బుదిరెడ్డి శివ, బాలు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పని పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున

**డి హిరేహాల్:**డి హీరేహాళ్ మండలంలోని అన్ని గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని కేంద్రాలలో సందర్శించి ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున మాట్లాడుతూ మండలం లోని అన్ని గ్రామాలలో గత పది నెలల నుండి ఉపాధి పనులు చేస్తున్నప్పటికీ ఇప్పటి వరకు ఉపాధి పని చేసేవారికి అకౌంట్లో డబ్బులు పడకపోవడం చాలా బాధాకరమైన అంశం వెంటనే సంబంధిత అధికారులు ఉపాధి హామీ డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నాం.



అదేవిధంగా డి హీరేహాళ్ మండలంలోని అన్ని గ్రామంలో పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చిన రైతులందరికీ త్రీఫేస్ కరెంట్ లైన్ మంజూరు చేయాలి.డి హీరేహాళ్ మండల ఎంపీడీవో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి ప్రతి ఒక్కరూ ఉపాధి హామీలో పాల్గొనాలి అని ప్రకటిస్తున్నారే తప్ప వారికి కూలీ డబ్బులు వారి అకౌంట్లో పడే యోచన చేయలేదు మీరు పనులు చేయండి అని చెప్తారే కానీ ఆ డబ్బులు ఎప్పుడు వస్తాయో ప్రభుత్వ అధికారులు కూడా స్పష్టత ఇవ్వాలేని స్థితిలో ఉన్నారు . గత ఎన్నో సంవత్సరాల నుంచి సిపిఎం పార్టీ ఉపాధి పని దినాలు 200 రోజులకు కల్పించి రోజుకు మనిషికి సగటు 600 రూపాయలను ఉపాధి హామీ కూలీలు వెచ్చించాలి అని నినాదం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి యోచన కూడా చేయలేని దుస్థితి లో ఉన్నారు.అలాగే ఉపాధి హామీ పనులకు వెళుతున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా మజ్జిగ ప్యాకెట్ లు షామీయేలు షెడ్లు వేయడం లేదు గత పది నెలల నుంచి ఉపాధి హామీ కూలీలకు అకౌంట్లో డబ్బులు పడకపోతే వారింట్లో ఎలా గడుస్తుంది అని ప్రశ్నిస్తూ గత రెండు సంవత్సరాల నుంచి వితంతు పింఛన్లు అప్లై చేసిన మహిళలకు వెంటనే పింఛన్ వచ్చే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నాం.

# ఈ నాచురల్ టిప్స్‌ను పాటిస్తే మీ ముఖంలో కాంతి పెరిగి అందంగా తయారవుతుంది.. స్త్రీ, పురుషులు ఇద్దరూ పాటించవచ్చు..



అందంగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు. నలుగురిలోకి వెళ్లినప్పుడు ముఖం అందంగా కనిపించాలని కేవలం స్త్రీలు మాత్రమే కాదు పురుషులు కూడా ఆరాట పడుతున్నారు. అందులో భాగంగానే ముఖ సౌందర్యాన్ని పెంచుకోవడం కోసం అనేక పద్ధతులను పాటిస్తున్నారు. ముఖ్యంగా బ్యూటీ పార్లర్లకు వెళ్లి ఖరీదైన చికిత్సలను తీసుకుంటున్నారు. అయితే ఇవి తాత్కాలికంగా ముఖ సౌందర్యాన్ని పెంచినా దీర్ఘకాలంలో ఈ రసాయనాల వల్ల ముఖం అందం మారిపోతుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కనుక ముఖ సౌందర్యాన్ని పెంచుకోవాలంటే అందుకు నాచురల్ టిప్స్‌ను పాటించాలని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా మన ఇంట్లో లభించే కొన్ని రకాల పదార్థాలను ఉపయోగించడం వల్ల సహజసిద్ధంగానే మన ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు, ముడతలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.విటమిన్ సి సీరం..విటమిన్ సి సీరంను ఉపయోగించడం వల్ల ముఖంలో కాంతి పెరుగుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని ఎలా తయారు చేయాలంటే.. కొద్దిగా నిమ్మరసం, కలబంద గుజ్జు, రోజ్ వాటర్ కలిపి మిశ్రమంలా తయారు చేయాలి. దీన్ని రోజుకు ఒకసారి ఉపయోగించాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసిన తరువాత 15 నిమిషాలు ఆగి కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే ముఖం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు పోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. స్త్రీలు, పురుషులు ఇద్దరికీ ఇది ఉపయోగపడుతుంది. అలాగే కలబంద గుజ్జును నేరుగా ముఖంపై కూడా అప్లై చేయవచ్చు. అయితే ఇది నాచురల్‌ది అయి ఉండాలి. చాలా మంది ఇండ్లలో కలబంద మొక్కలను పెంచుతుంటారు. కలబంద ఆకుల నుంచి అప్పటికప్పుడు తీసిన గుజ్జును వాడాలి. దీన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే చర్మంపై ఉండే వాపులు తగ్గుతాయి. ఎరుపుదనం పోతుంది. చర్మానికి తేమ లభించి మృదువుగా మారుతుంది.తేనె, దాల్చిన చెక్క మిశ్రమం..మొటిమలు, మచ్చలను తగ్గించడంలో తేనె, దాల్చిన చెక్క మిశ్రమం కూడా పనిచేస్తుంది. 2 టేబుల్ స్పూన్ల తేనె, 1 టీస్పూన్ దాల్చిన చెక్క పొడిని కలిపి పేస్ట్‌లా చేసి ముఖానికి రాయాలి. 15 నిమిషాలు అయ్యాక గోరు వెచ్చని నీటితో ముఖాన్ని కడిగేయాలి. ఈ చిట్కాను రోజూ పాటిస్తే ముఖంలో కాంతి పెరుగుతుంది. చర్మం మృదువుగా మారుతుంది. మొటిమలు, మచ్చలు పోయి ముఖ సౌందర్యం పెరుగుతుంది. ముఖ సౌందర్యాన్ని పెంచడంలో టీ ట్రీ ఆయిల్ కూడా పనిచేస్తుంది. కొద్దిగా కొబ్బరినూనె లేదా ఆలివ్ ఆయిల్‌ను తీసుకుని అందులో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖంలో కాంతి పెరుగుతుంది. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది.గ్రీన్ టీ..యాపిల్ సైడర్ వెనిగర్‌లో ఒక కాటన్ బాల్‌ను ముంచి దాంతో ముఖంపై సున్నితంగా మర్దనా చేయాలి. 10 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే ముఖంపై ఉండే మృత కణాలు పోతాయి. ముఖంలో కాంతి పెరుగుతుంది. అయితే యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. కనుక సున్నితమైన చర్మం ఉన్నవారు ముందుగా దీన్ని ప్యాచ్ టెస్ట్ చేయాలి. ఎలాంటి దురదలు రావట్లేదు అనుకుంటేనే దీన్ని ఉపయోగించాలి. అలాగే గ్రీన్ టీతో కూడా అందాన్ని పెంచుకోవచ్చు. గ్రీన్ టీని తయారు చేసి చల్లార్చాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాయాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా ముఖంలో కాంతి పెరుగుతుంది. అందంగా తయారవుతుంది. మొటిమలు, మచ్చలు పోతాయి. అలాగే పెరుగులో కాస్త పసుపు కలిపి ముఖానికి రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తున్నా కూడా ముఖంలో కాంతి పెరిగి అందంగా మారుతుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటిస్తే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా ముఖ సౌందర్యాన్ని చాలా సులభంగా పెంచుకోవచ్చు.

# వాడివేడిగా సాగిన అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు 74 వ పాలకవర్గ సమావేశం.....

### జిఓ నెంబర్ 3 కోసం గళం విప్పిన అనంతగిరి సిపిఎం జడ్పీటీసీ దీసరి గంగరాజు..

**అనంతగిరి:**నిన్న ప్రకటించిన మెగా డిఎస్సీ లో పాడేరు ఐటీడీఏ పరిధిలో 400 పోస్టులు ప్రకటించి గిరిజనులకు 24 పోస్టులు ప్రకటించి గిరిజనులకు తీరాని అన్యాయం చేశారు.ప్రభుత్వం జి.ఓ నెంబర్ 3 రద్దు చేసి గిరిజనులకు రావాల్సిన ఉద్యోగాలు గిరిజనేతరులకు కట్టబెడుతూ ఉన్నారు. పాలకవర్గంలో తీర్మానం చేయాలని తీర్మానం కాఫీ వేంటనే ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేయడం జరిగింది.జి .ఓ.నెంబర్ 3 నూటికి నూరు శాతం ఉద్యోగాలు.వచ్చేలా జి.ఓ. ను పునఃరుద్దరించి చట్టబద్ధత కల్పించాలని మంత్రికి డిమాండ్ చేయడం జరిగింది. ఆశ్రమ పాఠశాలల్లో గత సంవత్సరం 209 మంది సి ఆర్ టీ లను సర్వీస్ రెగ్యులరైజ్ చేసారు.ఇదే అల్లూరి జిల్లాలో అన్ని అర్హతలు కలిగి ఎలక్షన్ కోడ్ పుణ్యమాఅని,తదితర కోర్రిలా కారణంగా 288 మంది సి ఆర్ టీ లు మిగిలి ఉన్నారు.
ఈ దగా డిస్సీ ప్రకటన తో సి ఆర్ టి ల బ్రతుకులు రోడ్డునా పడింది.కావున వీరికి తక్షణ న్యాయం చేయాలనీ డిమాండ్ చేయడం జరిగింది.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు



ఐటీడీఏ పరిధిలో 732 మంది సి.హెచ్.డబ్ల్యూ లకు ఆశాలుగా మార్చాలని పి.హెచ్.సి ల్లో విధులు నిర్వహిస్తున్న అంబులెన్స్ డ్రైవర్లకు ఐటిడిఏ లో కలిపి జీతాలు పెంచాలని అధనపు డ్రైవర్లు నియమించాలని పి.హెచ్.సి ల్లో గర్భిణీ స్త్రీలకు స్కేనింగ్ సెంటర్ లు ఏర్పాటు చేయాలని సమదృష్టికి తీసుకు వెళ్ళడంతో పై డిమాండ్స్ పరిష్కారం కోసం కృషి చేస్తాననిగిరిజన సహకార సంస్థ జి.సి.సి లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన సబ్ కలెక్టర్ గారి ఆద్వర్యంలో జి.సి.సి లో కాంట్రాక్టు పద్ధతిలో సేల్స్ మెన్ లను భర్తీ చేశారు.వారిని కాంట్రాక్టు సేల్స్ మెన్లు కాకుండా డీలార్లుగా మార్చి జీతాలు లేకుండా కమీషన్ పద్ధతిలో చాకిరీ చేయిస్తున్నారు.కమీషన్ రూపంలో ఒక్కొక్క డీలార్ కి 1000 రూపాయలు వచ్చిన పరిస్థితి లేదు.రాష్ట్ర వ్యాప్తంగా 322 మంది విధులు నిర్వహిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత శాఖతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణాలకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు ఇవ్వాలని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ టి.ఎ ని అనంతగిరి మండలం నుండి బయటకు పంపించాలని రోడ్లు పనులు జరగకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.కోట్లు ఖర్చు అవుతున్న గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలు లేవు అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ సమావేశం లో అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్ర,జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఉన్నట్లుండి సడెన్‌గా గుండె కొట్టుకునే వేగం పెరిగిందా.. తరచూ ఇలా జరుగుతుంటే జాగ్రత్తగా ఉండాల్సిందే..!

కరోనా అనంతరం చాలా మందికి గుండె జబ్బులు వస్తున్న విషయం తెలిసిందే. కోవిడ్ టీకాల వల్లే ఇలా జరుగుతుందని చాలా మంది వాదిస్తున్నా ఇందులో ఇంకా స్పష్టత రాలేదు. అయితే కారణాలు ఏమున్నా ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్న వయస్సులో ఉన్నవారు కూడా గుండె పోటు బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు.ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి.చాలా మందికి గుండె పోటు వచ్చే ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తున్నా వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ప్రాణాలను కోల్పోతున్నారు. అయితే గుండె పోటు వచ్చే ముందు చాలా మందిలో కనిపించే లక్షణం.. గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం. దీన్ని చాలా మంది సరిగ్గా గమనించరు.అయితే ఇది వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి.జాగ్రత్త అవసరం..కొందరికి గుండె ఉన్నట్లుండి సడెన్‌గా వేగంగా కొట్టుకోవడం ప్రారంభమవు తుంది. అసాధారణ రీతిలో గుండె కొట్టుకునే వేగం పెరుగు తుంది. దీంతో శరీరం అంతటా చెమటలు పడుతుంటాయి. ఆందోళనగా ఉంటారు.తమ చుట్టూ ఏం జరుగుతుందో అర్థం కాదు. అయోమయానికి గురవుతారు.తల తిరగడం, వికారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కానీ కొంత సేపటికి అంతా సెట్ అవుతుంది. దీంతో తరువాత ఈ పరిస్థితి గురించి మరిచి పోతారు. ఇది దీర్ఘకాలంలో గుండె పోటుకు దారి తీస్తుంది. దీంతో ప్రాణాలను కోల్పోతారు. అయితే ఈ పరిస్థితి వచ్చినప్పుడే తగిన జాగ్రత్తలను పాటిస్తే గుండె పోటు రాకుండా చూసు కోవచ్చు. ప్రాణాలను నిలుపుకోవచ్చు.కారణాలు ఇవే..అయితే ఇలా గుండె కొట్టుకునే వేగం సడెన్‌గా పెరిగేందుకు పలు కారణా లు ఉంటాయి. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం,కాఫీ, టీ, ఎనర్జీ డ్రింక్స్‌ను మోతాదు మించి అధికంగా తాగడం,మద్యం ఎక్కువగా సేవించడం లేదా పొగ తాగడం, అతిగా వ్యాయామం చేయడం, శారీరక శ్రమ అధికంగా చేయడం, నిద్ర లేకపోవడం వంటి కారణాల వల్ల గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు మందులను వాడుతుంటే వారిలోనూ ఇలా జరుగుతుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గినా, రక్తహీనత ఉన్నా, జ్వరం వచ్చినా, గుండె సమస్య లు ఉన్నా, దగ్గు లేదా జలుబు మందులను వాడుతున్నా, ఆస్తమా ఉన్నవారి లో, పలు రకాల మందులను వాడే వారిలో ఇలా గుండె కొట్టుకునే వేగం అప్పు డప్పుడు పెరుగుతూ ఉంటుంది.డైట్ పాటించా లి..ఈ లక్షణం కనిపిస్తే ఏమాత్రం ఆలస్యం చేయ కుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. దీంతో మీకు గుండె సమస్య ఉన్నదీ లేనిదీ నిర్ధారిస్తారు.ఒక వేళ సమస్య ఉంటే చికిత్స తీసు కోవాలి. దీంతో ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడకుండా చూసుకో వచ్చు. అలాగే ఈ సమస్యఉన్నవారు మెగ్నిషియం,పొటాషియం అధికంగా ఉండే ఆహారాలను తినాలి ముఖ్యంగా అరటి పండ్లు, అవకాడోలు,ఆకుకూరలు,నట్స్‌ను అధికంగా తినాలిఇవి రక్తసర ఫరాను మెరుగుపరుస్తాయి.గుండెను ఆరోగ్యం గా ఉంచుతాయి. అలాగే రోజూ కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవాలి. మద్యం సేవించడం,పొగ తాగడం మానేయాలి రోజూ కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి.ఈ జాగ్రత్తలను పాటిస్తూ హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సన్నీ డియోల్ అసలు స్టామినా బయటకు..



సన్నీ డియోల్ ప్రస్తుతం జాట్ సినిమాతో బాక్సాఫీసు వద్ద స్ట్రగుల్ అవుతున్నాడు. ఆయన తెలుగు డైరెక్టర్ గోపీచంద్ మలినేనితో తీసిన జాట్ మూవీ థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. అయితే ఇది నెమ్మదిగా పుంజుకోవడం విశేషం.ఇప్పుడు ఏ సినిమా అయినా మొదటి వారానికే క్లోజ్ అవుతుంది. కానీ రెండో వారం కూడా నిలబడిందంటే అది హిట్ గ్యారంటీ. ఈ నేపథ్యంలో సక్సెస్ దిశగా వెళుతుందని చెప్పొచ్చు. ఇక తాజాగా కలెక్షన్లు బయటకు వచ్చాయి. చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. 11 రోజుల్లో ఈ చిత్రం వంద కోట్లు దాటినట్టుగా వెల్లడించింది. 102.13 కోట్లు వసూలు చేసినట్టుగా వెల్లడించింది.మాస్ కమర్షియల్ మూవీ సింగిల్ స్క్రీన్స్ లో విజయవంతంగా రన్ అవుతుందని, మాస్ ఆడియెన్స్ సెలబ్రేట్ చేస్తున్నట్టుగా వెల్లడించారు. అయితే ట్రేడ్ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్ ప్రకారం ఈ మూవీ సుమారు ఎనభై కోట్లు రాబట్టిందని అంటున్నారు. మాస్ యాక్షన్ కమర్షియల్ మూవీగా తెరకెక్కింది గోపీచంద్ తన మార్క్ భారీ యాక్షన్ సీన్లతో సినిమాని డిజైన్ చేశారు. సన్నీ డియోల్ ని మరో బాలకృష్ణలా చూపించారు.అయితే కథ పరంగా ఇది రెగ్యూలర్ కమర్షియల్ ఫార్మాట్‌లో ఉండటం గమనార్హం. ఇదే సినిమాకి మైనస్. కొత్త పాయింట్ ఉండి ఉంటే సినిమా వేరే లెవల్‌లో ఉండేది. మాస్, యాక్షన్ మూవీస్‌ని ఇష్టపడేవారు ఈ చిత్రాన్ని ఆదరిస్తున్నారు. ప్రారంభంలో కాస్త డల్‌గానే ప్రదర్శించబడింది. కానీ తర్వాత నెమ్మదిగా పుంజుకుంది. రెండో వారంలో మంచి కలెక్షన్లు రావడంతో ఇది వంద కోట్ల వరకు వెళ్లిందని చెప్పొచ్చు. అయితే ఇప్పుడు ఈ మూవీకి అక్షయ్ కుమార్ వల్ల దెబ్బ పడే ఛాన్స్ ఉంది. దానికి పాజిటివ్ టాక్ రావడంతో ఈ మూవీపై ప్రభావం పడుతుంది. మూడో వారంలో నిలబడేదాన్ని బట్టి ఈ మూవీ విజయం ఆధారపడి ఉంది. చిత్రంలో సన్నీ డియోల్ హీరోగా నటించగా, రెజీనా హీరోయిన్ గా చేసింది.

## నితిన్
## 'తమ్ముడు' రిలీజ్ డేట్, తెలివిగా ప్లాన్ చేశారుగా.. విశ్వంభర కంటే ముందుగానే..



యంగ్ హీరో నితిన్ కి ఇటీవల రాబిన్ హుడ్ చిత్రం తో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. నితిన్ ఆశలు పెట్టుకున్నంతగా ఈ చిత్రం ఆడలేదు. వాస్తవానికి రాబిన్ హుడ్ బ్యాడ్ మూవీ ఏమీ కాదు. కానీ వర్కౌట్ కాలేదు అంతే. ఇప్పుడు నితిన్ ఫోకస్ తన నెక్స్ట్ మూవీ తమ్ముడుపై మళ్లింది. వకీల్ సాబ్ తర్వాత వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఇదే. దీనితో నితిన్ తమ్ముడు చిత్రంపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. రాబిన్ హుడ్ ప్రచార కార్యక్రమాల సమయంలో తమ్ముడు చిత్రం గురించి నితిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ్ముడు మూవీ రేంజ్ వేరు అని నెక్స్ట్ లెవల్ లో ఉంటుంది అని తెలిపాడు. రాబిన్ హుడ్ చిత్రంతో నితిన్ మార్కెట్ కి చాలా డ్యామేజ్ జరిగింది. ఈ డ్యామేజ్ ని సరిచేసుకోవాలంటే అర్జెంట్ గా హిట్ కావాలి. అందుకే తమ్ముడు చిత్రాన్ని వీలైనంత త్వరగా దించాలని నితిన్ భావిస్తున్నాడు. మరోవైపు నిర్మాత దిల్ రాజు కూడా సరైన టైం కోసం ఎదురుచూస్తున్నారు.―జాగా తమ్ముడు చిత్రానికి రిలీజ్ డేట్ దొరికినట్లు వార్తలు వస్తున్నాయి. జూలై 4న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. అయితే చిత్ర యూనిట్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఇదే డేట్ కంఫర్మ్ అని త్వరలో అనౌన్స్ మెంట్ ఉంటుందని అంటున్నారు. జూలై 4 మంచి రిలీజ్ డేట్, తమ్ముడు చిత్ర యూనిట్ అంటున్నారు.

# కోడి పందేలు చూసి.. పొలాల్లో ఫస్ట్ నైట్ సీన్ పెట్టాం..
# డైరెక్టర్ సంపత్‌నంది షాకింగ్ కామెంట్స్



ఓదెల సినిమా కథ విషయానికి వస్తే.. ఓదెల అనే గ్రామంలో నర హత్యలు జరుగుతుంటాయి. ఈక్రమంలో తిరుపతి (వశిష్ట)ని రాధా (హెబ్బా పటేల్) చంపేస్తుంది. ఆ తర్వాత కొన్నాళ్లకు ప్రేతాత్మగా మారిన తిరుపతి గ్రామానికి వస్తాడు. కొత్తగా పెళ్లైన నవ వధువులను అతను టార్గెట్ చేస్తాడు. ఇలా ఇద్దరు ముగ్గురిని చంపిన తర్వాత గ్రామస్థులు రాధ దగ్గరికి వెళ్లగా ఆమె.. తన సోదరి, నాగసాధువు అయిన భైరవి (తమన్నా భాటియా) ఈ అతీత శక్తితో పోరాడగలదని చెప్తుంది. తిరుపతి ఆత్మను అంతం చేసే లక్ష్యంతో ఓదెల గ్రామంలో భైరవి అడుగుపెడుతుంది. ఇక తిరుపతి నుంచి ఊరి ప్రజల్ని భైరవి ఏవిధంగా రక్షించింది. ఎలా ఎదుర్కొంది అన్నదే సినిమా కథ. ఓదెల-2 చిత్రం ఇటీవల విడుదల కాగా.. సినిమాకు సంబంధించి సక్సెస్ మీట్‌ను రీసెంట్‌గా హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంపత్ నందికి ఓ వ్యక్తి నుంచి ఇంట్రెస్టింగ్ ప్రశ్న ఎదురైంది. ఓదెల గ్రామంలో పెళ్లైన నవ దంపతులకు మొదటి రాత్రిని పంట పొలాల్లో పెడుతుంటారు.. అది మీ రియల్ ఎక్స్‌పీరియన్స్ నుంచి వచ్చిన ఆలోచన అని అడిగారు.. ఈ ప్రశ్నతో అవాక్కైన సంపతి నంది.. అలాంటిది ఏమీ లేదని సమాధానమిచ్చాడు. తనకు అలాంటి అనుభవాలు ఏమీ లేవని నవ్వుతూ, సిగ్గుపడుతూ సమాధానం ఇచ్చారు. పండల సమయంలో ముఖ్యంగా సంక్రాంతి కోడి పందేలు పొలాల్లో నిర్వహిస్తారు కాదా.. అలానే ఒక్కోచోట ఒక్కో ఆచారం అన్నట్లు ఆ ఆలోచనలో అక్కడ పెట్టినట్లు సంపత్ చెప్పుకొచ్చాడు. వారికి మొక్కజొన్న పొలాల్లో మంచెలు ఉండేవని, అక్కడే పైకి ఎక్కి కూర్చోని తినడం, పడుకోవడం వంటికి చేసేవారని అలా డిఫరెంట్ థాట్‌తో చేసిన సీన్లు అవి అని సంపత్ నంది తెలిపారు. అయితే.. అసలు ఇలాంటి ప్రశ్న అడుగుతారని కూడా గెస్ చేయని సంపత్ నంది.. కాస్త షాక్‌కి గురయ్యాడు.

## రామ్
## చరణ్ తో సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్ ఏంటి ఇలా అయిపోయాడు



చాలా మంది కొత్త డైరెక్టర్స్ కు పెద్ద హీరోలతో ఒక్క సినిమా అయినా తీయాలని కలలు కంటూ ఉంటారు. ఇండస్ట్రీలోకి వచ్చినప్పటి నుంచి పాన్ ఇండియా స్టార్స్ తో ఒక్క అవకాశం వచ్చినా చాలు.. టాలెంట్ నిరూపించుకోవడానికి అని ఉవ్విళ్లూరుతుంటారు. చేతిలో సాలిడ్ స్క్రిప్ట్ ఉన్నా పెద్ద పెద్ద హీరోల దగ్గరికి వెళ్లాలంటే చాలా మందికి ఆ స్టోరీ వినిపించాల్సి ఉంటుంది. అందిరినీ సంతృప్తి పరిస్తేనే బడా హీరోల దగ్గరకు వెళ్తారు.అలా ఏకంగా మెగా పవర్ స్టార్.. ఇప్పటి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో సినిమా తీసి సూపర్ హిట్ కొట్టిన డైరెక్టర్.. ఇప్పుడెలా ఉంటారని మీరు అనుకుంటున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఉంటాడని మీరు అనుకుంటారు. కానీ ఇప్పుడు ఆ డైరెక్టర్ ఎలా అయిపోయాడో తెలుసా? అసలు చేతిలో సినిమాలు లేని పరిస్థితి.. నమ్మి సినిమా సినిమా చేతిలో పెట్టే నిర్మాత కరువై పోయాడు. మరి ఇంతకీ ఎవరా డైరెక్టర్?సంపత్ నంది.. ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా టాలెంట్ ను నమ్ముకుని ఇండస్ట్రీలోకి వచ్చిన కొద్ది మంది డైరెక్టర్స్ లో ఒకరు. ఆయన తొలి సినిమా ఏమైంది ఈవేళ. ఈ మూవీ 2010లో రిలీజై మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా

## త్రిషకు
## లిప్ లాక్ ఇవ్వనని తేల్చి చెప్పిన స్టార్ హీరో

హీరోయిన్ త్రిష్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 20 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో త్రిష నటించింది. ముఖ్యంగా తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. మహేష్ బాబు, ప్రభాస్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి టాప్ హీరోల సరసన నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. యంగ్ హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో త్రిష హవా తగ్గిపోంయింది.అయితే త్రిష ఇటీవలే మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది.



పొన్నియర్ సెల్వం రెండు పార్ట్‌ల్లో అలరించిన త్రిష, తమిళ స్టార్ హీరో విజయ్ , లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన లియో సినిమాలో హీరోయిన్‌గా నటించింది. లియో సినిమా సక్సెస్ తో త్రిష డిమాండ్ పెరిగిపోయింది. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీ బిజీ అయిపోయింది బ్యూటీ. సౌత్ స్టార్ హీరోలుగా వెలుగు వెలుగుతున్న చిరంజీవి, విజయ్, అజిత్, అయిపోయింది .

# నా గురించి తప్పుడు ప్రచారం చేస్తే
# చట్టపరమైన చర్యలు తీసుకుంటా..



ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్ సమీపంలో తన పేరున ఆలయం నిర్మించినట్లు ఆరోపిస్తూ నటి ఉర్వశి రౌతేలా వీడియో ఒకటి ఆన్‌లైన్‌లో వైరల్ అయిన తర్వాత, ఆమె సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది. ఈ వీడియో వైరల్ కావడంతో నెటిజన్లు, మత పెద్దలు కూడా నటిపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, మత విశ్వాసాలని దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ఉర్వశి టీమ్ నుండి వివరణ, ప్రకటన ఈ విషయంపై తన మౌనాన్ని భగ్నం చేస్తూ, ఉర్వశి శనివారం తన బృందం ద్వారా ఖండనను జారీ చేసింది. నటి తన పేరు మీద ఆలయం నిర్మించినట్లు ఎప్పుడూ చెప్పుకోలేదని అధికారిక ప్రకటన నొక్కి చెప్పింది. బదులుగా, ఆమె "ఉత్తరాఖండ్‌లో నా పేరుతో ఒక ఆలయం ఉంది" అని మాత్రమే చెప్పింది. "ఉర్వశి" అనే పేరు చారిత్రక, పౌరాణిక వ్యక్తికి సంబంధించినదే కానీ తనకు కాదని చెప్పింది."ఇది ఉర్వశి రౌతేలా ఆలయం కాదు, నా పేరుతో ఉన్న ఆలయం" అని ఆమె పేర్కొంది. ప్రజలు 'ఉర్వశి' అనే పేరు, 'ఆలయం' అనే పదాన్ని విని, నటి తనను పూజించడం గురించి మాట్లాడుతున్నట్లు భావించారు" అని ప్రకటన స్పష్టం చేసింది. నెటిజన్లు, మీడియా సంస్థలు తన వ్యాఖ్యలను పూర్తిగా అర్థం చేసుకోకుండా తొందరపాటుతో తీర్మానాలకు వచ్చాయని నటి విమర్శించింది.ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఉర్వశిని "దమ్దమి మాయి" అని పిలిచేవారని, ఈ ప్రస్తావన కూడా అనవసరమైన దృష్టిని, తప్పుడు అర్థాలను ఆకర్షించిందని ప్రకటనలో తెలిపారు. దీనిని ధృవీకరించే ప్రచురిత కథనం ఉందని ఆమె బృందం తెలిపింది. తప్పుదారి పట్టించే లేదా అవమానకరమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ఆలయ అధికారుల స్పందన ఈ వివాదం మధ్య, బద్రీనాథ్ ధామ్‌కు చెందిన ఒక పూజారి ఈ గందరగోళాన్ని తొలగించడానికి ముందుకు వచ్చారు. ఉర్వశి చెప్పిన ఆలయం బద్రీనాథ్ సమీపంలో ఉందని, కానీ అది దేవత సతికి అంకితం చేయబడిందని, 108 పవిత్ర శక్తిపీఠాలలో ఒకటిగా గుర్తించబడిందని ఆయన పేర్కొన్నారు. "ఉర్వశి" అనే ఆలయానికి పౌరాణిక ప్రాముఖ్యత ఉందని, నటితో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.చట్టపరమైన ఫిర్యాదు దాఖలుఉర్వశి రౌతేలాపై మత విశ్వాసాలని దెబ్బతీశారనే ఆరోపణలతో ఉత్తరాఖండ్‌లోని పూజారుల సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనికి ప్రతిగా, నటి తన గురించి "గందరగోళం, తప్పుదారి పట్టించే" వ్యాఖ్యలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని బెదిరించింది.గౌరవం, బాధ్యత కోసం పిలుపుపుకార్లు వ్యాప్తి చేయడానికి లేదా ఆరోపణలు చేయడానికి ముందు వాస్తవాలను ధృవీకరించుకోవడం యొక్క ప్రాముఖ్యత ముగిసింది.

## పవన్
## కల్యాణ్‌తో సినిమానా అయితే నటించను..షాకిచ్చిన హీరోయిన్



హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు తెలుగులో మంచి క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా యూత్‌లో అనుపమ ఫుల్ పాపులారిటీ సంపాదించుకుంది. తన అందం, నటన, క్యూట్ ఎక్స్ ప్రెషన్స్‌తో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది ఈ కేరళ కుట్టి. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అ..ఆ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయిన అనుపమ పరమేశ్వరన్.. ఆ తరువాత యూత్‌ఫుల్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.రామ్, నాగ చైతన్య, నిఖిల్, నాని వంటి యంగ్ స్టార్స్‌తో ఈ అమ్మడు నటించింది. ప్రస్తుతం నాలుగైదు సినిమాలకుపైగానే అనుపమ చేతిలో ఉన్నాయంటే ఆమె డిమాండ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా జోన్నలగడ్డ సిద్దుతో టిల్లు స్కైర్ సినిమాతో అనుపమ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. సిద్దు జోన్నలగడ్డతో రెచ్చిపోయి రొమాన్స్ చేయడంతో అనుపమ పరమేశ్వరన్ ఒక్కసారిగా ట్రెండింగ్‌లో వచ్చింది.గతంలో ఎన్నడు లేనంత హాట్ కనిపించి అభిమానులకు షాకిచ్చింది. టిల్లు స్క్వేర్‌లో ఓ రేంజ్‌లో అందాలు ఆరబోసింది. సిద్దు జోన్నలగడ్డతో లిప్ లాక్‌లతో అమ్మడు రెచ్చిపోయింది. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసిన కూడా అనుపమ రొమాన్స్ గురించే విపరీతమైన చర్చ సాగుతోంది. ప్రేమమ్ మూవీతో అడుగుపెట్టిన గుర్తింపు తెచ్చుకుంది.

# సమంత ప్రియుడు రాజ్ నిడిమోరు గురించి ఈ విషయాలు తెలుసా తిరుపతితో ఆయనకు లింకేంటంటే



సమంతా ప్రియుడు రాజ్ నిడిమోరు : నటి సమంతా తరచూ ప్రేమ వ్యవహారాలలో చిక్కుకుంటూ వార్తల్లో నిలుస్తున్నారు.

సినిమాల్లోకి వచ్చిన కొన్ని సంవత్సరాలకే నటుడు సిద్ధార్థ్‌తో ప్రేమలో పడ్డారు. ఇద్దరూ జంటగా చాలా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వీరి ప్రేమ పెళ్లి వరకు వెళ్లి చివరి నిమిషంలో ఆగిపోయిందని వార్తలు వచ్చాయి. సిద్ధార్థ్‌తో విడిపోయిన తర్వాత నటనపై దృష్టి పెట్టిన సమంతా, తెలుగు, తమిళంలో అగ్ర హీరోలతో నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు.విడాకుల్లో ముగిసిన సమంతా మొదటి పెళ్లి ఈలోగా నటుడు నాగ చైతన్యతో సమంతా ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాలు అంగీకరించడంతో 2017లో వీరి వివాహం ఘనంగా జరిగింది. నాలుగేళ్లకే వీరి వైవాహిక జీవితం ముగిసింది. 2021లో నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత నాగ చైతన్య నటి శోభితను రెండో పెళ్లి చేసుకున్నారు.నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్న తర్వాత, ఇప్పుడు సమంతా కూడా రెండో పెళ్లికి సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం రాజ్ నిడిమోరు. ఇటీవల సమంతా, రాజ్ కలిసి చాలా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.దీంతో వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. రాజ్‌తో కలిసి పికిల్ బాల్ పోటీ చూసిన సమంతా, ఇటీవల ఆయనతో కలిసి తిరుపతికి వెళ్లారు. దీంతో వీరి ప్రేమ వ్యవహారం చర్చనీయాంశమైంది.ఎవరీ రాజ్ నిడిమోరు? తిరుపతికి ఆయనకు సంబంధం ఏంటి?రాజ్ నిడిమోరు దర్శక ద్వయంలో ఒక దర్శకుడు. వీరిద్దరు కలిసే సినిమాలు రూపొందిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్‌లో విజయవంతమైన 'ది ఫ్యామిలీ వహించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861